సోమవారం
8- 7 - 2024
సంపుటి : 20 సంచిక : 298
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## 6 ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి... తక్కువ ఖర్చు.. రైతులకు మేలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్:** రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకు రావాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. ఇప్పటికే నిధులు ఖర్చు పెట్టినవి అసంపూర్తిగా ఉన్నవి.. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. 2

# ప్రవేటు కాలేజీల కిరికిరి

- స్కాలర్‌షిప్స్ విడుదల చేయని సర్కార్
- సర్టిఫికెట్లు ఇవ్వమంటున్న యాజమాన్యాలు
- కళాశాలల వద్ద విద్యార్థుల పడిగాపులు
- అయోమయంలో విద్యార్థుల కుటుంబాలు
- కలెక్టర్ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

*'ఫీజు బకాయిలతో ముడిపెట్టి విద్యాసంస్థలు విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపొద్దని, చదువుకున్న సంస్థ నుంచి సర్టిఫికెట్లు పొందడం వారి హక్కు అని సాక్షాత్తు హైకోర్టు ఓ కేసులో తీర్పు ఇచ్చింది తదనుగుణంగా ప్రభుత్వం ప్రేవేటు కళాశాలలకు ఆదేశాలు ఇచ్చింది. అయినా యాజమాన్యాల వైఖరి మారడం లేదు. ఫీజు బకాయిల వంకతోప్రైవేటు కశాశాలలు విద్యా ర్థులకు టీసీలు ఇవ్వడంలేదు. దీంతో ఉన్నత చదువులకు వెళ్ళలేక విద్యార్థులు మథనపడు తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కళాశాల పరిస్థితి ఇలాగే ఉన్నట్లు తెలుస్తోంది."*




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):

ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇస్తుందని, స్కాలర్‌షిప్ కూడా వస్తుంది కనుక అది తమకి జమచేసి మిగతాది కడితే సరిపోతుందని ముందుగా ఇళ్ళకివచ్చి తీయటిమాటలు చెప్పి విద్యార్థులను కాలేజీల్లో చేర్చుకునే ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు చదువు పూర్తిచేసి బయటకు వెళ్ళిపోయేటపుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా బకాయిలని చెప్పి ముప్పుతిప్పలు పెడుతున్నారు. దీంతో సకాలంలో చేతికి సర్టిఫికెట్లురాక చాలామంది విద్యార్థులు పైచదువులకు వెళ్ళలేక పోతున్నారు. ఫీజు బకాయి ఉందని కొందరికి, స్కాలర్‌షిప్ బాపతు డబ్బు జమకాలేదని మరికొందరికి చెప్పి సర్టిఫికెట్లు ఇవ్వకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు ప్రైవేటు ఇంటర్ కాలేజీలు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయి. ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితంలేదని పేరెంట్స్ వాపోతున్నారు. ఒకవైపు బిటెక్ అడ్మిషన్స్ కోసం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుండగా మరోవైపు కాలేజీలో పైసా బకాయి లేకుండా డబ్బులు కడితేనే టీసీ, స్టడీ, మార్కుల మెమోలు ఇస్తామని ఇంటర్ కాలేజీల యాజమాన్యాలు మెలిక పెడుతున్నాయి. వెరిఫికేషన్ సమయంలో సర్టిఫికెట్లు తమ చేతిలో లేకుంటే బిటెక్‌లో సీటురాదని విద్యార్థులు భయపడుతున్నారు. ఈ సమయంలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఫీజు బకాయి వంకతో సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఈ విధమైన మెలిక పెట్టడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాలేజీలో మొదట అడ్మిషన్ తీసుకునేటపుడు యాజమాన్య ప్రతినిథులు చెప్పిన మాటలకు ఇపుడు చేష్టలకు పొంతనలేదని పలువురు ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థుల పేరెంట్స్ వాపోతున్నారు. ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ శాంక్షన్ చేస్తుందని, అది తమకి జమచేయగా మిగిలింది కడితే సరిపోతుందని చెప్పి కాలేజీలో చేర్చుకొన్నారని, స్కాలర్‌షిప్స్ మినహా మిగిలిన అన్ని బకాయిలు ఫైనల్ పరీక్షలనాటికే కట్టి చదువు పూర్తిచేసి ఇపుడు సర్టిఫికెట్లు అడుగుతుంటే మీకు స్కాలర్‌షిప్ ఎమౌంట్ జమ కాలేదు కనుక ఆ డబ్బు కడితేనే ఇపుడు సర్టిఫికెట్లు ఇస్తామని ఖరాకండిగా చెబుతున్నారని పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చెబుతున్నారు.




## గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం

**హైదరాబాద్:** భాగ్యనగరంలో ఆషాఢ మాసం బోనాల పండగ ఆదివారంనాడు వైభవంగా ప్రారంభమైంది. శివ సత్తుల పూనకాలతో డప్పు చప్పుళ్ళు, పోతరాజుల విన్యాసాల హైదరాబాద్ నగరం మార్మోగుతోంది. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో బోనాల పండుగ ప్రారంభమైంది. ఆదివారం తెల్లవారు జూము నుంచే భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో గోల్కొండ కోటకు చేరుకున్నారు. 2



## బీజేపీలోకి రావాలంటే... రాజీనామా చేయాల్సిందే

ఈడీ కేసులుంటే పార్టీలోకి రారుః బండి సంజయ్



**కరీంనగర్:** బీజేపీలో చేరాలంటే పార్టీ నియమాలు పాటించాల్సిందేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తేల్చి చెప్పారు. ఇతర పార్టీల తరపున గెలిచిన ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పదవులకు రాజీనామా చేసి బీజేపీలో చేరాలన్నారు బండి సంజయ్. ఈడీ, సీబీఐ కేసులున్న నేతలను బీజేపీలోకి తీసుకునే ప్రసక్తే లేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్ ➤ 2వ పేజిలో..

## కాంగ్రెస్ సర్కార్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది

సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** తెలంగాణ ఏర్పాటయ్యాక సీఎంగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు తీసుకున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. అరకొర వసతులు, టీచర్ల కొరత, పాఠ్యపుస్తకాల కొరత, దుస్తుల కొరత, తాగునీటి కొరత, వేతనాల చెల్లింపు ఆలస్యం తదితర సమస్యలు తెలంగాణ విద్యావ్యవస్థను పట్టిపీడిస్తున్నాయని విమర్శించారు. విద్యాశాఖ నిర్వర్తిస్తున్న మీరు, రాజకీయ అంశాలకు మాత్రమే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు తప్పా.. ప్రజా సమస్యలను ➤ మిగతా 2వ పేజిలో..

# కలిసి పని చేస్తాం

## తెలుగు రాష్ట్రాలు నాకు రెండు కళ్లు



- తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం
- తెలుగు జాతి ఐకమత్యంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష
- ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీటీడీపీ క్యాడర్‌తో ఆత్మీయ సమ్మేళనంలో చంద్రబాబు

2

ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీ, తెలంగాణ రాజకీయాల గురించి ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. తెలంగాణ గడ్డపై టీడీపీకి పునర్వైభవం వస్తుందని, ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు అని అన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుందని, తెలుగు జాతి అనేక సంక్షోభాలు ఎదుర్కొందన్నారు. టీడీపీ కూడా రాజకీయంగా అనేక సంక్షోభాలు ఎదుర్కొందని, ప్రతి

## కుల్గామ్ ముష్కరుల ఏరివేత

రెండు ఎన్‌కౌంటర్లలో ఆరుగురు ఉగ్రవాదులు హతం.. అమరులైన ఇద్దరు సైనికులు..!



**కుల్గామ్:** దక్షిణ కశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలో రెండు ప్రాంతాల్లో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఆదివారం ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. ఇంతకు ముందు శనివారం నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. రెండు ఘటనల్లో రెండురోజుల్లో ఆరుగురు ➤ 2 లో..

## విశ్వాస పరీక్ష

క్యాబినెట్ విస్తరణకు సొరెన్ రెడీ

**రాంచీ:**జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ నాయకత్వంలోని కొత్త ప్రభుత్వం ఈనెల 8వ తేదీ



2

## అశ్వారావుపేట ఎస్సై ఘటన విషాదం

- చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి
- ఎస్సై మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి : పెద్ది సుదర్శన్ రెడ్డి



2

# నేత్రపర్వంగా పూరీ జగన్నాథుడి రథయాత్ర

## ఉత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి... ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్

**న్యూఢిల్లీ:**పూరీలో జగన్నాథుడి రథయాత్ర తొలిరోజు శోభాయమానంగా జరిగింది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన లక్షలాది మంది భక్తుల జయజయ ధ్వానాల మధ్య రథయాత్ర వైభవంగా ప్రారంభమైంది. గుండిచా దేవి ఆలయానికి సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి జగన్నాథుడు బయలుదేరాడు. ఈ సందర్భంగా జై జగన్నాథ్, హరిబోల్ నామస్మరణతో పూరీ వీధులన్నీ మార్మోగాయి. దాదాపు 53 సంవత్సరాల తర్వాత జగన్నాథుడి రథయాత్ర రెండురోజుల పాటు కొనసాగుతున్నది. ఆదివారం తెల్లవారుజామున రత్నసింహాసనంపై చతుర్థామూర్తులు కొలువుదీరారు. అనంతరం జగన్నాథుడిని అలంకరించారు. మంగళహారతి, మైలం, అబకాశ, తిలకధారణ, గోపాల వల్లభ సేవల తర్వాత 10 గంటలకు నేత్రోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటలకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ రథాలపై చెరాపహరా చేశారు. సాయంత్రం 4 గంటలకు సారథులు, అశ్వాలు అమర్చి తాళ్లు కట్టి 5 గంటలకు బలభద్రుని తాళధ్వజ రథం లాగారు. ఆ తర్వాత సుభద్రా దేవి దర్పదళన్ రథం, అనంతరం జగన్నాథుడి నందిఘోష్ రథం గుండిచా ఆలయానికి బయలుదేరింది. ➤ మిగతా 2వ పేజిలో..



# ఛత్తీస్‌గఢ్‌లో సంచలనం

## లొంగిపోయిన మావోయిస్టును హతమార్చిన మావోయిస్టులు - రహస్యాలు చెప్పినందుకే అని లేఖ



బర్సే మాసా (ఫైల్ ఫోటో)

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిథి (నినాదం):** వారం రోజుల క్రిందట లొంగిపోయిన మావోయిస్టు బర్సే మాసాను మావోయిస్టులు హత్య చేశారు. శనివారం రాత్రి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కిష్టారం పిఎస్ పరిధిలోని సున్నంపెంట గ్రామంలో జరిగిన ఈ హత్య ఆదివారం వెలుగులోకి వచ్చింది. దీనిని పోలీసులు అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. బర్సే మాసా ఇటీవల విశాఖపట్నంలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. జన జీవన స్రవంతిలో కలిసిన తర్వాత మాసా దంపతులు తమ స్వగ్రామం సున్నంపెంటలో ఉంటున్నారు. గత రాత్రి జోరుగా వర్షం పడుతున్న సమయంలో మాసా ఇంటికి వచ్చిన పిఎల్‌జిఏ సభ్యులు పదునైన కత్తులతో పొడిచి చంపారు. హత్య అనంతరం అక్కడ లేఖ వదిలివెళ్ళారు. మాసా లొంగిపోయి కీలకమైన పార్టీ సమాచారం పోలీసులకు ఇవ్వడం వలన పార్టీకి, ప్రజలకు నష్టం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. అతను ఇచ్చిన సమాచారంతోనే పార్టీకి సంబంధించిన పరికరాలు, ఆయుధాలు, మందుగుండు ➤ మిగతా 2వ పేజిలో..

నినాదం
సోమవారం | తెలంగాణ
8 . 7 . 2024
www.ninadam.co.in

## కాంగ్రెస్ సర్కార్ విద్యా వ్యవస్థను

# నిర్వీర్యం చేస్తుంది

పరిష్కరించడంపై ఏమాత్రం దృష్టి సారించడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడునెలల సమయంలో కొత్తగా చేసిందేమీ లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వం చేస్తున్నవి కొనసాగించడంలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ పాలన టీచర్లకు, విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలలకు శాపంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్ ప్రభు త్వం 'మన ఊరు–మన బడి' అనే మహోన్నత కార్యక్రమాన్ని ప్రారంభిస్తే, దాన్ని కొనసాగించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సన్నబియ్యానికి బదులు ముక్కిన బియ్యంతో భోజనం పెడుతున్నారని.. విద్యార్థుల పౌష్టికాహారం కోసం అందించే కోడి గుడ్ల బిల్లులు సైతం చెల్లించని పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. రెండు జతల స్కూల్ యూనిఫామ్ ఇవ్వకుండా ఒకే జత బట్టలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నది ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. ఒక్క విద్యార్థి కూడా ఆకలితో అలమటిం చవద్దనే మనవతా దృక్పథంతో గత ప్రభుత్వం 27వేల పాఠశాలల్లో ప్రారంభిం చిన 'సీఎం బ్రేక్ ఫాస్ట్' కార్యక్రమాన్ని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కిం చింది, మరోవైపు సకాలంలో వేతనాలు అందక సిబ్బంది ఇబ్బందులు పడుతు న్నారు. పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో పాఠశాలల్లో దోమలు, ఈగలు ముసురుతున్నాయి. ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయకపోవడంతో సిలబస్ ప్రకారం, పాఠ్యాంశాలు పూర్తి కావడం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కరెంట్ బిల్లులు చెల్లించకపోవడంతో అంధకారం అలుముకుంటున్నది. పాఠశాల విద్యావ్యవస్థను ఇన్ని సమస్యలను చుట్టుముట్టినా మీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేకపోవడం బాధాకరమన్నారు. భావిభారత పౌరులను తయారుచేసే పాఠశాలల నిర్వహణను గాలికి వదిలేయడం విద్యాభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి లేమికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా స్పందించి తక్షణమే పాఠశాల విద్యను గాడిన పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని, సమస్యలను పరిష్కరించాలని బహిరంగ లేఖలో డిమాండ్ చేశారు.

## భాగ్యనగరంలో బోనాల సందడి

గోల్కొండలోని జగదాంబిక అమ్మవారి తొలిపూజకు ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం బంజారా దర్వాజ వైపు నుంచి నజర్ బోనంతో అమ్మవారి ఊరేగిం గోల్కొండ కోటకు చేరుకుంది. ఆలయంలో అమ్మవారి ఘటాలను ఉంచిన తరువాత భక్తులు బోనాలు సమర్పించారు. భక్తితో మట్టి కుండలో పరమాన్నం వండి, బోనాలు సిద్ధం చేసి ఆలయానికి తరలివస్తున్నారు. డిల్లెం బల్లెం పాటల మోతలతో శివసత్తుల పూనకాలు, పోతరాజు ఆటల మధ్య బోనాలు ఆలయానికి తరలివస్తుంటే గొల్కొండ కోటలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. దశాబ్ది బోనాల పేరుతో పండగను అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులతో ఉత్సవాలు నిర్వహిస్తోంది. భక్తులకు అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. అందరిని చల్లగా చూడాలని జగరదాంబికను వేడుకుంటూ నగర వాసులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్త జనులతో నిండిపోయిన గోల్కొండ కోటలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కాగా, భాగ్యనగరంలో ఆషాఢం బోనాల జాతర ఆగస్టు 4వ తేదీ వరకు సాగనుంది. జులై నెల 21, 22 తేదీల్లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి, 21 బోనాలు ఉండగా 22న అమ్మవారి రంగ ప్రవేశం ఉంటుంది. 28 ,29 తేదీల్లో లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారి బోనాలు జరుగనున్నాయి. 28న బోనాలు, 29న రంగప్రవేశం నిర్వహిస్తారు.

# కలిసి పని చేస్తాం

సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుంటూ టీడీపీ ఎదిగిందన్నారు.

**భూస్థాపితం చేస్తాం...** ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీటీడీపీ క్యాడర్‌తో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న చంద్రబాబు ఏపీలో మూడు పార్టీల కూటమి ప్రభుత్వం గురించి వివరించారు. 2019 తర్వాత ఏపీలో విధ్వంస ప్రభుత్వం వచ్చిందన్న ఆయన విభజన వల్ల జరిగిన నష్టం కంటే ఏపీలో వైసీపీ పాలన వల్ల జరిగిన నష్టమే ఎక్కువ జరిగిందని ధ్వజమెత్తారు. కొంత మంది తనను తిరిగి పాత ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారని.. ఈ ఎన్నికలతో అడ్రస్ లేకుండా పోయిన ఆ పార్టీ..ఆ భూతంను రాజకీయంగా పూర్తిగా భూస్థాపితం చేస్తామని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

**నాటి చంద్రబాబును చూస్తారు...** దేశంలో అన్ని రాష్ట్రాలకంటే తెలంగాణ తలసరి ఆదాయం ఎక్కువని ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించే బాధ్యత తనదని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ఏపీ తలసరి ఆదాయం రూ. 2,19,518 అని చెప్పారు. తెలుగువారు గ్లోబల్ సిటిజన్స్‌గా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజులు లేరని, విర్రవీగితే ప్రజలు శిక్షిస్తారని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు ప్రజలకు సేవకులని పెత్తందారులు కాదని వ్యాఖ్యానించారు. 2024లో 1995 సీబీఎన్‌ను చూస్తారన్న చంద్రబాబు, అప్పుడు ఎలా పనిచేశానో ఇప్పుడు అలానే చేస్తానని పేర్కొన్నారు.

**కలిసి పని చేస్తాం...** తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయని పార్టీల సిద్ధాంతాలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగుజాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని తెలిపారు. తెలంగాణలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికామని..తన తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ అభివృద్ధిని కొనసాగించాయన్నారు. విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవటంతో..తన చొరవను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మరోసారి కృతజ్ఞతలు చెప్పారు. తెలుగురాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణను మరోస్థాయికి తీసుకెళ్లే అవకాశం ఇక్కడి పాలకులకు ఉందని చంద్రబాబు వివరించారు.

## బీజేపీలోకి రావాలంటే.. రాజీనామా చేయాల్సిందే..

కింద అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు. త్వరలోనే కరీంనగర్–హసన్‌పర్తి మధ్య రైల్వే లేన్ సాధ్యాసాధ్యాలపై సర్వే పనులు పూర్తి అయ్యాయన్నారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో మీడియా ఇష్టాగోష్ఠిలో బండి సంజయ్ ముచ్చటించారు. గత కేసీఆర్ సర్కార్ విభజన చట్టంలోని పలు అంశాలను గాలికి వదిలేసిందన్నారు. పరిష్కారం లభించే అవకాశాలు ఉన్నా రాజకీయ లబ్ది కోసం మరింత జఠిలం చేశారన్నారు. ప్రస్తుతం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సఖ్యతతో ఉన్నారు. చిత్తశుద్ధితో వ్యవహరిస్తే విభజన సమస్యలకు త్వరలోనే పరిష్కారం దొరికే అవకాశముంది. మరోవైపు ఈ భేటీని అడ్డం పెట్టుకుని మళ్లీ ప్రజలను ఎట్లా రెచ్చగొట్టాలా? అని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆ అవకాశం ఇవ్వొద్దని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండి సంజయ్ సూచించారు. ఈడీ, సీబీఐ సంస్థల విచారణలతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అవినీతి పరులను ఉపేక్షించే ప్రసక్తే లేదు. ఈడీ కేసులున్న వాళ్లు, ఈడీ, సీబీఐ విచారణ ఎదుర్కొంటున్న నేతలను బీజేపీలోకి చేర్చుకునే అవకాశం లేదన్నారు. ఇతర పార్టీల నుండి గెలిచిన ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తేనే బీజేపీలో చేర్చుకుంటామన్నారు. ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రజా ప్రతినిధులను అనర్హులుగా చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ 'పాంచ్ న్యాయ్ పత్ర్' పేరుతో ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఎంపీ కేశవరావుతో రాజీనామా చేయించిన కాంగ్రెస్ నేతలు%ౖ% ఆ పార్టీలో చేరిన ఇతర పార్టీల ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదన్నారు. పార్టీ ఫిరాయించే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజా తీర్పు కోరాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఒకవేళ ఉప ఎన్నికలు జరిగితే, కచ్చితంగా అన్ని స్థానాల్లో బీజేపీయే గెలుస్తుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.

## 6 ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి..

# తక్కువ ఖర్చు.. రైతులకు మేలు

వీటిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. అటు గోదావరి బేసిన్ తో పాటు ఇటు కృష్ణా బేసిన్ లో అర్థాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టుల వివరాలన్నీ ఇరిగేషన్ ఇంజనీర్ల నుంచి ఆరా తీశారు. రైతులకు సాగునీటిని అందించాలంటే ఆయకట్టు భూములకు నీళ్లను పారించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేండ్లలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్ హౌజులకే పరిమితమయ్యాయి. భారీగా అప్పులు తెచ్చి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించటం తప్ప మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టుకు నీటిని అందించే కాల్వలు నిర్మించకుండానే వదిలేసింది. అదే తరహాలో గత ప్రభుత్వం చేపట్టిన చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఇటీవల పలు దఫాలుగా ఈ ప్రాజెక్టులపై చర్చించిన ముఖ్యమంత్రి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు, వీలైనంత తొందరగా సాగునీటిని అందించేందుకు వీలున్న ప్రాజెక్టులను చేపడితే రైతులకు మేలు జరుగుతుందని, అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా గోదావరి బేసిన్ లో ఉన్న నీలం వాగు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని, దాదాపు 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని ఇరిగేషన్ విభాగం అంచనాలు రూపొందించింది. తక్కువ నిధులతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల పనులను వీలైనంత తొందరగా పూర్తి చేపట్టాలని, వచ్చే ఏడాది 2025 మార్చి నాటికి వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందుకు వీలుగా నిర్ణీత గడువు నిర్దేశించుకోవాలని, ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర



ప్రణాళిక తయారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నీలం వాగు ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నిర్మల్ జిల్లా, పాలెం వాగు తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, ఎస్సారెస్పీ స్టేజీ 2తో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగాం, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుంది.

# అశ్వారావుపేట ఎస్సై ఘటన విషాదం

**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అశ్వారావుపేటకు చెందిన ఎస్ఎస్ శ్రీరాముల శ్రీను ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన విషాదంగా మారింది. హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సీఐ జితేందర్‌రెడ్డితోపాటు నలుగురు కానిస్టేబుళ్లు పనిలో సహకరించలేదని, కులం పేరుతో వేధించారని ఆత్మహత్యాయత్నం అనంతరం ఎస్సై శ్రీను ఓ వీడియోలో తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే కొన్ని చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను జూన్ 30న మహబూబాబాద్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వారం రోజులుగా హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎస్సై శ్రీను మణుగూరు పోలీస్ స్టేషన్ నుంచి అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్వగ్రామం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేట. 2014లో ఎస్సైగా ఎంపికయ్యారు. అశ్వారావుపేట సీఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబుళ్లు శేఖర్, శివ నాగరాజు, సన్యాసినాయుడు, సుభాని పనికి సహకరించలేదని ఎస్సై శ్రీను వీడియోలో





తెలిపారు. తనను తీవ్రంగా వేధించినట్లు కూడా ఆ వీడియోలో పేర్కొన్నారు. తనను కులం పేరుతో దూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. తోటి సిబ్బందిపై వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. మరోవైపు నాలుగు నెలల్లోనే నాలుగు మెమోలు ఇచ్చారని సీఐ జితేందర్ రెడ్డి తెలిపారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, బదిలీల ప్రయత్నాలు ఆలస్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను మృతి పట్ల బీఆర్ఎస్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాపం తెలిపారు. ప్రభుత్వ తీవ్ర పని ఒత్తిడి, ఉన్నతాధికారుల వేధింపులు తట్టుకోలేకనే ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గాడితప్పిన పాలనకు నిదర్శనమే ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతి అని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలన్నారు. ఎస్సై కుటుంబానికి తక్షణమే కోటి రూపాయల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. ప్రతిపక్షాలను, రైతులను, నిరుద్యోగులను చివరకు ఉద్యోగులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బోనాలు వచ్చే... సంబురం తెచ్చే

- కురుమ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా బోనాలు
- మట్టి కుండలో బోనం అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం
- కనకాల కట్టమైసమ్మ అమ్మవారికి బోనాల సమర్పణ



**జవహర్ నగర్, నినాదం :** ఆషాడ మాస బోనాలు వచ్చే... నగరమంతా సంబురం తీసుకువచ్చేను... పోతురాజుల విన్యాసాలు... శివసత్తులు నృత్యాలు, ఒగ్గుడోలు వాయిద్యాలతో కట్టమైసమ్మ అమ్మవారి ప్రాంగణమంతా దద్దరిల్లింది. కుమ్మర్లు అమ్మవారికి మట్టికుండలో తొలి బోనం చేయడం ఆనవాయితీగా వస్తుందని కుమ్మర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జయంత్రారావు అన్నారు. ఆషాడ బోనాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తొలిబోనం సమర్పించారు. ఈ సందర్భంగా కుమ్మరి కులస్తులందరూ బోనాలతో బయలుదేరి అమ్మవారికి నైవేద్యం చెల్లించారు.

**ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవ కమిటీ కో-కన్వీనర్లు**

శ్రీ రేపాక రాంబాబు (ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు) శ్రీ గుండాల గోవర్ధన్, శ్రీ నేదునూరి శ్రీనివాస్, శ్రీ యాంజాల చంద్రయ్య, మరియాల అజయ్ కుమార్, శ్రీ నడికుడ శంకర్, సందుగారు శ్రీనివాస్, యర్నెల్లి శంకర్, రామన్నోల్ ప్ర కాసుల రవీందర్, నడికుడ వరామరావు, ఆడాల గణేష్, శిలాసాగరం నర్సింగ్ రావు, కుమ్మరి లింగమూ జిల్లెల శంకర్, నడికుడ అశోక్, బస్వాపురం నాగరాజు, మల్కాజిగిరి సుభాష్, కాసుల వెంకటేష్, నడికుడ శ్రీ శ్రీరాములు - కవాడిగూడ, ఎగిరిశెట్టి బాలయ్య, ఎగిరిశెట్టి బాల్ రాజ్, కొండాపురం శ్రావణ్, కుమ్మర మోహన్ ఉత్సవ కమిటీ మహిళ కో-కన్వీనర్లు ఆర్. శారద, శ్రీమతి యంజాల సుజాత, దర్గా స్వరూప, శ్రీమతి శివగంగ, శ్రీమతి జయమ్మ కందుకూరు, రాగం గారి జ్యోతి **సలహాదారులు :** శ్రీ నాగపురి నాగేష్, శ్రీ రామన్నోల్ వీరేశం, శ్రీ నిమ్మలూరి శ్రీనివాస్, ఆకారం మల్లేష్, నార్లపురం రవీందర్, (నిర్మల్)

**జిల్లా అధ్యక్షులు :**

సందుగారు శ్రీనివాస్- హైదరాబాద్, యం. దయానంద్-రంగారెడ్డి, యంజాల చంద్రయ్య- మేడ్చల్, కుమ్మరి లక్ష్మినారాయణ - సంగారెడ్డి, కుమ్మరి బుగ్గన్న- మహబూబ్ నగర్, దత్తు- నారాయణపేట్, మారుతి -వికారాబాద్, ఊరకొండ రఘుబాబు-నాగర్ కర్నూలు, ఎలిశాల అశోక్- జనగాం, ఆవునూరి రమణ- వరంగల్, కందికొండ సదానందం-హన్మకొండ, డా. కృష్ణ- జగిత్యాల, నాంపల్లి తిరుపతి-మంచిర్యాల, నిమ్మనగోటి కృష్ణయ్య-నల్లగొండ, పోతుగంటి గంగాధర్ - నిజామబాద్, ఊషన్న- అదిలాబాద్, ఆషాడపు లింగయ్య-పెద్దపల్లి, చత్రపతి శ్రీనివాస్-కరీంగనర్, దర్పల్లి శ్రీనివాస్-సిద్దిపేట, బాడిష శంకర్ రావు-భద్రాద్రి కొత్తగూడెం, రేణు బాబు- సూర్యాపేట్, సిల్వేరి జనార్ధన్ - ఖమ్మం, కోడూరి లింగయ్య-భూపాలపల్లి, మలేష్- కొమరం భీం, పరశురాం-వనపర్తి, అల్వాల శ్రీనివాస్-మహబూబాబాద్, ఎలగందుల వెంకన్న-రాజన్న సిరిసిల్ల, కుమ్మరి శ్రీనివాస్-గద్వాల్, రాజ్ కుమార్-ములుగు, కుమ్మరి రాములు-కామారెడ్డి, కొత్తపల్లి గంగాధర్-నిర్మల్, ఓరుగంటి గోపాల్-యాదాద్రి, సిద్ధి రాములు-మెదక్


## ఖరీదైన పురుగు.. దీని విలువ లగ్జరీ కారు ధరకు సమానం..!

సాధారణంగా పురుగును చాలా చిన్నచూపు చూస్తాం. ఎందుకంటే అవి బయట ఎక్కడెక్కడో వాలి, ఇంట్లోకి వస్తాయి. కొన్ని పురుగుల నుంచి ఒక రకమైన దుర్వాసన వస్తుంది. ఈ పురుగులు ఆహార పదార్థాల్లో ఎక్కడ పడుతాయోననే భయంతో వాటిని అసహ్యించుకుంటాం. ప్రతి వ్యక్తి పురుగును హీనంగా చూస్తారు. అందుకే ఎవరినైనా చిన్నచూపు చూస్తే తమను పురుగుకంటే హీనంగా చూశారని అంటుంటారు. అయితే ఇప్పుడు ఓ పురుగు గురించి తెలిస్తే మాత్రం పురుగులు హీనమనే అభిప్రాయం మారిపోతుంది. ఎందుకంటే అది చాలా ఖరీదైన పురుగు. దాని విలువ దాదాపు ఓ లగ్జరీ కారు ధరకు సమానం. అవును మీరు చదివేది నిజమే. ఆ పురుగు విలువ ఏకంగా రూ.75 లక్షలు ఉంటుందట. దాని పేరు 'స్టాగ్ బీటిల్'. ఈ పురుగు ఒక్క రోజులో మిమ్మల్ని లక్షాధికారిని చేస్తుంది. ఎందుకంటే అది అత్యంత అరుదైంది. దీనిని అదృష్టానికి చిహ్నంగా పరిగణిస్తారు. ఈ పరుగు చెక్కలపై ఆధారపడి జీవించే కీటక జాతికి చెందినది. అటవీ పర్యావరణంలో ఇది చాలా ముఖ్య పాత్ర పోషిస్తోంది. లండన్‌కు చెందిన 'నేచురల్ హిస్టరీ మ్యూజియం' ప్రకారం.. ఈ పురుగు బరువు 2-6 గ్రాముల మధ్యలో ఉంటుంది. ఇది దాదాపు 3-7 సంవత్సరాలు జీవిస్తుంది. మగ పురుగులు 35-70 మిల్లీమీటర్ల పొడవు, ఆడ పురుగులు 30- 50 మిల్లీమీటర్ల పొడవు ఉంటాయి. ఈ కీటకాలను చికిత్సల్లోనూ వాడతారు.

ఎక్కడ జీవిస్తాయి..? ఈ పురుగుల కొండీలు దుప్పిల కొమ్ములను పోలి ఉండటంతో వీటికి 'స్టాగ్ బీటిల్స్' అనే పేరొచ్చింది. ఇవి సంతానోత్పత్తి సమయంలో ఆడ పురుగులతో జత కట్టేందుకు ఈ కొండీలను పరస్పరం కొడుతూ విచిత్రమైన చప్పుడు చేస్తాయి. స్టాగ్ బీటిల్స్ ఉష్ణమండల ప్రాంతాల్లో ఎక్కువగా జీవిస్తాయి. వీటికి చలి పడదు. ఎక్కువగా అడవుల్లో ఉంటాయి. కొన్ని సందర్భాల్లో తోటలు, పార్కులు వంటి నగర నాగరిక పరిసరాల్లోనూ జీవిస్తాయి.

ఏం తింటాయి..? ముఖ్యంగా చనిపోయిన వృక్షాల కలపను నివాసంగా చేసుకొంటాయి. పెద్ద స్టాగ్ బీటిల్స్ చెట్ల నుంచి 'సాప్' అనే ద్రవాన్ని, కుళ్లిన పండ్ల నుంచి కారే తీపి స్రావాలను తిని జీవిస్తాయి. లార్వా దశలో ఇవి తీసుకొన్న ఆహారం నుంచి వచ్చే శక్తిపైనే అధికంగా ఆధారపడతాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో సంచలనం



సామాగ్రి ఇతర వస్తువులను పోలీసులు తమ స్థావరం నుంచి స్వాధీనం చేసుకున్నారని, ఈ విధంగా మావో పార్టీకి ద్రోహం చేసినందుకే పిఎల్‌జిఏ శిక్ష విధించినట్లు లేఖలో పేర్కొన్నారు అయితే లొంగిపోయిన మావోయిస్టు హత్య సంచలనంగా మారింది..

# ప్రైవేటు కాలేజీల కిరికిరి

**స్కాలర్‌షిప్స్ శాంక్షన్ చేయని సర్కార్...**

ప్రభుత్వ వైఫల్యం విద్యార్థులకు శాపంగా మారింది. స్కాలర్‌షిప్స్ మంజూరు చేయని కారణంగా పలువురు ఇంటర్ విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. స్కాలర్‌షిప్ విషయంలో ప్రభుత్వ తీరు గందరగోళంగా ఉందని ఇంటర్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు బీసీ విద్యార్థులకు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ స్కాలర్‌షిప్ మంజూరైందని, మరికొందరు ఎస్‌టి విద్యార్థులకు ఫస్ట్ ఇయర్ మాత్రమే మంజూరు కాగా, సెకండ్ ఇయర్ శాంక్షన్ కాలేదని, ఇక ఎస్‌సి విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల స్కాలర్‌షిప్ జాడలేదని చెబుతున్నారు. అయితే కొందరికి స్కాలర్‌షిప్ మంజూరు అయిందికానీ, డబ్బు అకౌంట్లలో పడలేదని చెప్పి విద్యార్థులు 11 వేల రూపాయలు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు కండీషన్ పెట్టడంతో పిల్లల చదువుల పట్ల పేరెంట్స్ ఆందోళన చెందుతున్నారు.

**కలెక్టర్ జోక్యం చేసుకోవాలి...**

ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ మంజూరు చేయలేదనే కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు టీసీ, స్టడీ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా నిరాకరిస్తున్న విషయమై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. స్కాలర్‌షిప్స్ శాంక్షన్ అయిందని చెబుతున్న మేనేజ్‌మెంట్స్ పిల్లలకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందిపెట్టడం భావ్యంకాదని పేరెంట్స్ వాపోతున్నారు. స్కాలర్‌షిప్స్ వస్తాయని చెప్పి కాలేజీలో చేర్చుకున్న మేనేజ్‌మెంట్లు ఇపుడు రాలేదని అడ్డం తిరిగి విద్యార్థుల భవిష్యత్తుకు బ్రేక్ వేయడం ఎంతమాత్రం సరికాదని పేరెంట్స్ తమ నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఇంటర్ విద్యార్థులకు కలెక్టర్ న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు...

## నేత్రపర్వంగా పూరీ జగన్నాథుడి రథయాత్ర

తొలిరోజు సూర్యాస్తమయం కావడంతో యాత్ర ముగిసింది. మళ్లీ సోమవారం ఉదయం 9 గంటలకు రథయాత్ర మొదలవుతుంది. ఇక రథయాత్రకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. రాష్ట్రపతి రథయాత్రకు హాజరవ్వడం ఇదే తొలిసారి. గతంలో ఎవరూ హాజరుకాలేదు. ఉత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి.. ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్‌తో కలిసి సుభద్రాదేవి రథం లాగారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝి, పలువురు కేంద్ర, రాష్ట్రమంత్రులు రథోత్సవంలో పాల్గొన్నారు. అయితే, స్వామివారి నవయవ్వన దర్శనం, నేత్రోత్సవం, రథయాత్ర ఒకే రోజురావడంతో రథయాత్రను మధ్యలోనే నిలిపివేశారు. సోమవారం మళ్లీ రథయాత్ర మొదలుకానున్నది. రథయాత్ర సోమవారం గుండిచా ఆలయానికి చేరుతుంది. కొన్ని కారణాలతో ఆలస్యమైతే రథం మంగళవారం ఆలయానికి చేరుకుంటుంది. జగన్నాథుడు, బలరాముడు, సుభద్రల రథాలు గుండిచా ఆలయంలోనే ఉంటాయి. అక్కడ అనేక రకాల వంటకాలు తయారు చేసి నివేదిస్తారు. శతాబ్దాలుగా ఈ సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నది.

# కుల్గామ్ ముష్కరుల ఏరివేత

ఉగ్రవాదులను బలగాలు ఏరివేశాయి. అయితే, ఈ ఆపరేషన్స్‌లో ఇద్దరు సైనికులు వీరమరణం పొందారు. ఘటనపై జమ్మూ కశ్మీర్ డీజీపీ ఆర్ఆర్ స్వైన్ మాట్లాడుతూ కుల్గామ్‌లో సైన్యం, పోలీసులు సంయుక్త బృందం భారీ విజయాన్ని సాధించిందన్నారు. రెండు ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఒక ప్రాంతంలో ఎన్‌కౌంటర్ ముగిసిందని.. మరోచోట కాల్పులు కొనసాగుతున్నాయన్నారు. మరో వైపు జమ్మూ డివిజన్‌లోని రాజోరి జిల్లాలో అనుమానాస్పద కాల్పుల్లో ఓ సైనికుడు గాయపడ్డాడని తెలిపారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సైనికుడి కాలుకు బుల్లెట్ గాయాలయ్యాయని సమాచారం. రాజోరి జిల్లా మంజాకోట్‌లో ఉన్న సైనిక శిబిరంలో అనుమానాస్పద కాల్పుల్లో సైనికుడు గాయపడ్డాడు. ఆ తర్వాత సంఘటనా స్థలంలో దాదాపు అరగంటపాటు కాల్పులు కొనసాగాయి. అనంతరం గాయపడ్డ సైనికుడిని గుర్తించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. సైనికుడు ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడ్డాడా? లేదంటే ప్రమాదవశాత్తు కాల్పులు జరిపాడా? అన్నది స్పష్టంగా తెలియరాలేదు. అయితే, కుల్గామ్‌లో ఫ్రిసల్ చిన్నిగాంలో నలుగురు ఉగ్రవాదులు హతమైనట్లుగా ఐజీ బీకే బిర్డి తెలిపారు. ఆదివారం మరో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఎన్‌కౌంటర్ స్థలంలో నలుగురు ఉగ్రవాదుల మృతదేహాలతో పాటు మూడు ఏకే47, ఓ పిస్టల్ స్వాధీనం చేసుకున్నారు. సమాచారం ఈ ఉగ్రవాదులు హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన టీఆర్ఎఫ్ వర్గానికి చెందినవారుగా తెలుస్తున్నది. ఖైమోహ్‌లోని బషీర్ అహ్మద్ దార్ తనయుడు యావర్ బషీర్, యారిపోరా నివాసి గంహౌద్ దార్ కుమారుడు జాహిద్ అహ్మద్ దార్, అబ్ సతార్ రాథర్‌కు చెందిన తౌహిద్ అహ్మద్ రాథర్ కుమారుడు, కుల్గామ్ నివాసి మహ్మద్ షరీఫ్ వానీ కుమారుడు షకీల్ అహ్మద్ వానీగా గుర్తించారు. మిగిలిన ఇద్దరు ఉగ్రవాదులు ఎవరనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఫ్రిసల్ చిన్నిగాం, ముదర్గాం ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిన ఎన్‌కౌంటర్‌లో పారా కమాండో లాన్స్ నాయక్ ప్రదీప్ నైన్, ఫ్రిసల్‌లో జాతీయ రైఫిల్స్ సైనికుడు ప్రవీణ్ ప్రభాకర్ గాయపడ్డారు. అనంతరం చికిత్స పొందుతూ మృతి చెందారు. అయితే వీరి పేర్లను సైన్యం అధికారికంగా ధ్రువీకరించలేదు. ఆదివారం వీరిద్దరికీ సైనిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు.

# విశ్వాస పరీక్ష



సోమవారంనాడు విశ్వాస పరీక్షను ఎదుర్కోనుంది. ఇందుకోసం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సభలో విశ్వాస పరీక్ష పూర్తయిన వెంటనే మంత్రివర్గాన్ని కూడా సోరెన్ విస్తరించనున్నారు. ఇటీవల వేగంగా చేటుచేసుకున్న పరిణామాల్లో భాగంగా హేమంత్ సోరెన్ జార్ఖండ్ 13వ ముఖ్య మంత్రిగా జూలై 4న ప్రమాణస్వీకారం చేశారు. భూ కుంభకోణానికి సంబధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న హేమంత్ సోరెన్ అరెస్టయ్యారు. దీంతో జేఎంఎం నేత చంపాయి సోరెన్ రాష్ట్ర 12వ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. హేమంత్ సోరెన్ ఐదు నెలల అనంతరం జారా?ండ్ హైకోర్టు ఆదేశాలతో జూన్ 28న బెయిలుపై విడుదలయ్యారు. ఆ వెంటనే చంపాయి సోరెన్ నివాసంలో జేఎంఎం శాసనసభాపక్ష నేతగా హేమంత్ సోరెన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం, చంపాయి సోరెన్ రాజీనామా చేయడంతో తిరిగి మూడోసారి సీఎంగా హేమంత్ సోరెన్ పగ్గాలు చేపట్టారు. కాగా, 81 మంది సభ్యుల అసెంబ్లీలో జేఎంఎంకు 27 సీట్లు, కాంగ్రెస్‌కు 17, ఆర్జేడీకి 1 ఎమ్మెల్యే ఉన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, ఆర్జేడీతో కలిసి జేఎంఎం సర్కార్ సునాయాసంగా విశ్వాస పరీక్షలో నెగ్గే అవకాశాలు ఉన్నాయి.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రులు పొన్నం, కొండ సురేఖ





**హైదరాబాద్,జూలై 7 (నినాదం న్యూస్):** ఆషాఢమాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని భాగ్యనగరంలో బోనాల సందడి నెలకొంది. గోల్కొండ శ్రీశ్రీ జగదాంబిక మహంకాళీ గోల్కొండ బోనాల ఉత్సవాల నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆదివారం లంగర్‌హౌజ్ చౌరస్తాలో ప్రారంభమ య్యాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , డెప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ , కలెక్టర్ అనుదీప్, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి బోనాలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలను అందజేశారు. అక్కడి నుంచి పట్టు వస్త్రాల ఊరేగింపు, తొట్టెల ఊరేగింపు



గోల్కొండ కోట వరకు కొనసాగాయి. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగలో అందరూ భాగస్వామ్యం కావాలని ,అమ్మవారి ఆశీస్సులతో మంచి వర్షాలు ,పాడి పంటలతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను .

నేటి నుండి ఆశాడ మాస బోనాలు ప్రారంభ దినోత్సవం సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలు అమ్మవారిని దర్శించుకొని, అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మ వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

# మంథనిలో 'గోరింటాకు' సంబరం



**మంథని టౌన్, జులై 07( నినాదం న్యూస్ ):** 'గోరింట పూసింది కొమ్మ లేకుండా.. మురిపాల అరచేత మొగ్గ తొడిగింది..' అన్నట్లుగా మహి ళల చేతుల్లో మైదాకు పండింది. మంథని తమ్మ చెరువు కట్ట జానకి రామ కళ్యాణ మండపంలో ఆదివారం మంత్ర పురి మహిళలు గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని సుమారు 100 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోరింటాకు దంచి పరస్పరం పెట్టుకున్నారు. అనంతరం నృత్యాలతో అలరించారు. వాతావరణ మార్పుల ప్రభావం శరీరంపై పడకుండా ఉంటుందని, చర్మ వ్యాధులు రాకుండా గోరింటాకు ఎంతగానో ఉపకరిస్తుందని మహిళలు తెలిపారు.



# వెనుకబడ్డ వర్షాలు.. రైతుల్లో మొదలైన ఆందోళనలు

- ఆశించిన స్థాయి పడని వర్షాలు
- దిగాలు చెందుతున్న రైతులు
- ప్రత్యామ్నాయ మార్గాల వైపు వెతుకులాట...

**కోదాడ,జూలై 7 (నినాదం న్యూస్):** రెండు కార్తెలు వెళ్లి పోయినప్పటికీ సరైన వర్షాలు పడకపోవడంతో వర్షం కోసం మళ్లీ ఎదురు చూసే రోజులు వచ్చాయి. వానాకాలం ప్రారం భమైన నైరుతి రుతుపవనాలు ముందుగానే వచ్చాయి. ఆకా శంలో మేఘాలు రోజు దట్టంగా కమ్ముకుంటున్న వర్షాలు జాడ మాత్రం లేదు. మృగశిర కార్తీ ముందు మూడు రోజుల పాటు మండలంలో చిరుజల్లులతో కురిసిన వర్షం ఆ తర్వాత మళ్లీ వర్షాలు పడలేదు. కానీ రెండు రోజులు వర్షాలు పడ్డాయి. దీంతో రైతులు బోరు బావుల వద్ద నారుమడులు పోసుకున్నారు. కానీ చెరువు,కుంటల కింద దున్న కాలు దున్నారు. నారు పోసుకునేందుకు విత్తనాలు తెచ్చి పెట్టుకున్నారు. వర్షాలు పడకపోవడంతో ఇక్కడ రైతులు అయోమయంలో పడిపోతున్నారు.

**జిల్లా వ్యాప్తంగా తక్కువ వర్షపాతం నమోదు...**

నెల రోజులుగా వర్షాలు మొహం చాటేయడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తక్కువ వర్షపాతం నమోదయింది. జూలై 1 నాటికి సూర్యాపేట జిల్లాలో 96 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలం వంటల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. ఎన్ని ఎకరాల్లో ఏ ఏ పంటలు సాగు చేయాలో ప్రకటించారు. వివిధ పంటలకు సంబంధించిన విత్తనాల ధరలను కూడా నిర్ణయించారు. నకిలీ విత్తనాలు అరికట్టడంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. విత్తనాలు అమ్మే దుకాణాలను పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా జూలై 1 నాటికి సూర్యాపేట జిల్లాలో అన్ని రకాల పంటలు 65,000 వేల ఎకరాల విస్తీర్ణంలో



సాగు చేశారు. . మృగశిర కార్తె ప్రవేశించినప్పటి నుంచి పెద్దగా వర్షాలు కురవకపోవడం రైతులు ప్రత్యామ్నాయమా ర్గాలపై దృష్టి సారించారు. వేలరూపాయలు వెచ్చించి వ్యవసాయ బావులు, బోర్ల నిర్మాణం చేపట్టారు. పెట్టుబడి పెరుగుతుందని రైతులు భయపడకుండా వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. చెరువుల్లో కూడా ఆశించిన నీరు లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజికి చేరింది. ప్రస్తుతము ప్రాజెక్టులో 504 అడుగుల నీరు మాత్రమే ఉంది. ఎడమ కాల్వ కింద వానాకాలంలో వరినట్లు అదునులో వేసే పరిస్థితి కనిపించడం లేదు. ప్రాజెక్టుకు పూర్తిస్థాయి నీటిమట్టం చేరితే తప్ప రైతులు నిర్దేశించిన ఎకరాల సాగు చేసే అవకాశం ఉంటుంది.

**వేల రూపాయలు వెచ్చించి బోర్లు వేస్తున్న రైతులు...**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వరి, పత్తి, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, కంది, పెసర తదితర పంటలు ఎక్కువగా సాగు చేస్తారు. ఈసారి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ పంటల సాగు విస్తీర్ణము పెరిగింది. అందుకు అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచారు. ధరలను నిర్ణయించి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము ధాన్యం మద్దతు ధరను పెంచిన సంగతి తెలిసిందే. వర్షాలను నమ్ముకుంటే ప్రయోజనం లేదని వేల రూపాయలు హెచ్చించి బోర్లు, బావులు నిర్మిస్తున్నారు. వరి నాట్లు వేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సాగర్ ఎడుమ కాలువ కింద మాత్రం నీటి విడుదలకుఎదురుచూస్తున్నారు. వరుణ దేవుడు కరుణించాలని పూజలు చేస్తున్నారు. జూన్ మాసంలో కురిసిన ఒకటి రెండు భారీ వర్షాలకు రైతులు దుక్కులు దున్నారు.. నారుమల్లు పోశారు. అదునులో నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. వర్షాలు లేకపోవడంతో వెనక పట్టు పట్టారు. మృగశిర కార్తె ప్రవేశించిన నెల రోజుల కాలంలో పరిస్థితులను గమనిస్తుంటే ఈ వానాకాలం వరితో పాటు ఇతర పంటల సాగు మరింత ఆలస్యం జరిగే అవకాశం కనిపిస్తుంది. శ్రీ వరి సాగు పద్ధతికి అలవాటు పడిన రైతులు కూడా వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.

**రైతు భరోసా సాయం కోసం ఎదురుచూపులు...**

ఇది ఇలా ఉండగా రైతు భరోసా సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం సహకార సంఘాలలో రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. రైతులు తమకు తోచిన విధంగా సూచనలు, సలహాలు ఇస్తున్నారు. కొంతమంది రైతులు 5 ఎకరాల్లోపు వారికి, మరి కొంతమంది రైతులు 10 ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా ఆర్థిక సాయం అందజేయాలని సూచించారు.ఇంతవరకు వానాకాలంకు సంబంధించి రైతు భరోసా ఆర్థిక సాయం రైతులకు అందలేదు. సొంతంగా పెట్టుబడులు పెట్టి రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్నారు. రైతుల అభిప్రాయ సేకరణ ముగిసి రైతు భరోసా సహాయం రైతుల ఖాతాల్లో జమ అయ్యేసరికి మరింత సమయం పట్టే అవకాశం ఉంది. ప్రభుత్వము వెంటనే రైతుబంధు పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయాలని పలు రైతులు కోరుతున్నారు.

# సంక్షేమానికి నాంది పలికిన మహానేత ఎన్టీఆర్

## ఏపీ సీఎం బాబును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన భాస్కర్ రావు



**మిర్యాలగూడ, జులై 7(నినాదం న్యూస్):** ప్రజా సంక్షేమానికి నాంది పలికిన దివంగత మహానేత నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్)అని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కితాబిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగో సారి గెలిచి బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడు తొలిసారిగా హైదారాబాద్ కు వచ్చారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడును ఆయన నివాసం వద్ద నల్లమోతు భాస్కర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడారు. మహానేత ఎన్టీఆర్ అనేక పరిపాలన సంస్కరణలు తీసుకొచ్చారని చెప్పారు. ఆయన బాటలోనే ఆయన స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందించగలరని నల్లమోతు భాస్కర్ రావు ఆకాంక్షించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఐకమత్యంతో విభజన సమస్యలను పరిష్కరించుకొని అభివృద్ధిపథంలో ముందుకెళ్ళాలని కోరారు. తెలుగు భాష, జాతి ప్రయోజనాలను పరిరక్షించుకుందామని భాస్కర్ రావు తెలిపారు.

# అధికారులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి



**పెద్దపల్లి ప్రతినిధి, జులై 7( నినాదం న్యూస్):** జిల్లాలో ఇటీవల సస్పెన్షన్ గురైన అధికారులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో సంఘం సభ్యులు జిల్లా కలెక్టర్ ను కలిసి సస్పెన్షన్ ఎత్తి వేయాలని విన్నవించారు. విషయంలో కలెక్టర్ సానుకూలంగా స్పందించారని రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు కరుణాకర్,విజయపాల్ రెడ్డి,రమేష్,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్‌ను కలిసిన ఆరవ నెంబర్ క్యాంపు నివాసులు..

## కాలనీ లోని పలు సమస్యలు సమస్యలు పరిష్కరించాలని వినతి




**హైదరాబాద్,జూలై 7 (నినాదం న్యూస్):**ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఆరవ నెంబర్ క్యాంపు వాసులు ఆదివారం తార్నాక డివిజన్ లో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, INTUC రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తమ ప్రాంతంలోని విద్యుత్, పారిశు ద్ధ, డ్రైనేజీ సమస్యల్ని పరిష్కరించాలని కోరగా, వీలైనంత త్వరలో వారి ప్రాంతాన్ని జీహెచ్ఎంసి మరియు సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.

# పోచమ్మ తల్లి ఆరో వార్షికోత్సవ ఉత్సవాలు



**అల్వాల్, జూలై 7 (నినాదం న్యూస్):** సాయి రెడ్డి నగర్ కాలనీలో పోచమ్మ తల్లి దేవాలయం ఆరో వార్షికోత్సవ ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సాదరంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మ ఆశీస్సులు ఉండాలని కాలనీ కమిటీ మెంబర్లు అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి నగర్ కాలనీ ప్రెసిడెంట్ దిలీప్ వైస్ ప్రెసిడెంట్ శ్రీలత రెడ్డి ,జనరల్ సెక్రెటరీ విజయకుమార్, సహదేవుడు ప్రతాపరెడ్డి, దివ్యవాణి, సంతోష రెడ్డి, లక్ష్మారెడ్డి సాగర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆలయ పంతులు నాగేశ్వర సాయి శర్మ భక్తులు పాల్గొన్నారు

# "ఇన్ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్" అంతర్జాతీయ కాన్ఫరెన్స్ లైవ్‌వర్క్‌షాప్ విజయవంతం






**హైదరాబాద్, 7జులై (నినాదం న్యూస్)** యశోద హాస్పిటల్స్ హైటెక్-సిటీలో IBD (ఇన్ఫ్లమేటరీ బోవేల్ డిసీజ్)' చికిత్సలో అందుబాటులోకి వచ్చిన పురోగతులపై "అంతర్జాతీయ కాన్ఫ రెన్స్,లైవ్‌వర్క్ షాప్"ను ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ అంతర్జాతీయ కాన్ఫరెన్స్,లైవ్ వర్క్‌షాప్‌లో "ఇన్ఫ్లమేటరీ బో్వె టల్ డిసీజ్" చికిత్సలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య విదానాలను జాతీయ అంతర్జాతీయ వైద్య నిపుణులతో ప్రత్యక్ష వర్క్ షాప్, ఇంటరాక్టివ్ శిక్షణా సెషన్స్ నిర్వహిం చారు. కార్యక్రమంలో ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన 300 మందికి పైగా జాతీయ, అంతర్జాతీయ గ్యాస్ట్రోఎంటరాల జిస్టులు పాల్గొన్నారు.యశోద గ్రూప్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జియస్.రావు మాట్లాడుతూ... నాణ్యమైన వైద్యం అందించేందుకు యశోద హాస్పిటల్స్ ఇలాంటి అంతర్జాతీయ సదస్సును నిర్వహిం చడం గర్వించదగ్గ విషయ మన్నారు. IBD (ఇన్ఫ్లమేటరీ బోవేల్ డిసీజ్)ప్రపంచవ్యా ప్తం గా, దేశంలోని దక్షిణాన వేగంగా పెరుగుతున్న ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి.దేశంలోగత దశాబ్దకాలంలో ఐబిడి కేసులు గణనీ యంగా పెరిగాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా చుస్తే ప్రస్తుతం దేశంలోనే అత్యధిక సంఖ్యలో ఐబిడి కేసులు నమోదవుతున్న యన్నారు. రెగ్యులర్ లైఫ్‌స్టైల్‌తోపాటు ఒత్తిడి స్థాయిలను తగ్గించుకోవడం వల్ల ఐబిడి పేషెంట్లు వారి కొన్ని ఇబ్బందికర లక్షణాలను అధిగమించడానికి సహాయపడుతుం దని యశోద గ్రూప్ హాస్పి టల్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి.యస్. రావు తెలిపారు. యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ సీనియర్ గ్యాస్ట్రోఎంటరా లజిస్ట్, ఐబిడి స్పెషలిస్ట్ డాక్టర్ కిరణ్ పెద్ది మాట్లాడుతూ.గత రెండు సంవత్సరాల్లో IBD చికిత్సలో అత్యా ధునిక చికిత్స విదానాలు అందుబాటులోకి వచ్చాయని, కొత్త మందులు బయోలాజికల్ ఏజెంట్ల లభ్యతతో, ముందు గానే గుర్తించి చికిత్స చేస్తే, 90 శాతం కంటే ఎక్కువ మంది రోగు లలో మంచి స్పందన సాధించవ చ్చని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులను ఒకచోట చేర్చి అంతర్జాతీయ ఇన్ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్ కాన్క్లేవ్ అద్భుతమైన విజయంతో నిర్వహించబడింది. అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో పరిశోధన, రోగ నిర్ధారణ, చికిత్స అంతర్జాతీ య కాన్క్లేవ్ 1.0లో మేము చూసిన అద్భుతమైన స్పందన అని సీనియర్ గ్యాస్ట్రోఎంట రాలజిస్ట్, IBD స్పెషలిస్ట్ , సింపో జియం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కిరణ్ పెద్ది, అన్నారు.ఈ సింపోజియంలో 300 మందికి పైగా జాతీయ, అంతర్జాతీయ గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు సర్జన్లు ఈ సదస్సుకు హాజరుకావ డంతో కార్యక్రమం విజయవంతమైంది.హాజరైనవారిలో ప్రము ఖ అంతర్జాతీయ అధ్యాపకులు ఆస్ట్రేలియాకు చెందిన డాక్టర్ జాకోబ్ బెగన్ మరియు డాక్టర్ యాన్-క్యో ఆన్, సింగపూ ర్‌లోని APAGE ప్రెసిడెంట్ డాక్టర్ C.J ఓయూ, UK నుండి డాక్టర్ చార్లీ లీస్ డాక్టర్ షాజీ సెబాస్టియన్ యునైటెడ్ స్టేట్స్ నుండి డాక్టర్ దీపక్ పరక్కల్ ఉన్నారు.

# మానవత్వం సమాజహితమే ఎమ్మార్పీస్ ఉద్యమ గమ్యం




**చేవెళ్ల జులై 07( నినాదం న్యూస్):** లిఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేవెళ్ళ మండల అధ్యక్షుడు ఊరేణుక ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగారి నాయకత్వంలో స్థిరంగా నిలబడి భారతదేశంలో స్థిరంగా నడుస్తున్న ఏకైక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఇన్ని ఏండ్ల పోరాటంలో మాదిగ జాతికి ఆత్మగౌరవం స్థిరత్వం నాయకత్వం అస్తిత్వం గుర్తింపు తో పాటు మొదటి దశలో 25 వేల ఉద్యోగాలు లభించడంతోపాటు చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు వృద్ధులు వితంతులు వికలాం గులకు పింఛన్లు తెలంగాణా ఉద్యమం కోసం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడింది అన్నారు.ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల అధ్యక్షులుకొండిగారి మహేందర్ మాదిగ, షాబాద్ మండల ఇంఛార్జి చేవెళ్ల మల్లికార్జున్ మాదిగ, మొయినాబాద్ గ్రామ అధ్యక్షులు తోట సంజయ్ మాదిగ,చేగురి వెంకటయ్య చేవెళ్ల మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చాణక్య నీతికి ప్రతిరూపం వై. యస్



యెడుగూరి సందింటి రాజశేఖరరెడ్డి (జూలై 8, 1949 – సెప్టెంబర్ 2, 2009) ఆంధ్ర ప్రదేశ్ 16వ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ పార్టీ నాయకునిగా, ప్రత్యేక గుర్తింపు పొందిన జన హృదయ నేత. తల పండిన నేతలను తల దన్నిన వ్యూహ రచనా దురంధరుడు ఆయన. మునిగి పోతున్న కాంగ్రెస్ నావను ఒంటి చేత్తో దరికి చేర్చిన రథ సారథి ఆయన. రాజకీయాలకు సరి కొత్త అర్థం చెప్పిన చాణక్యుడు వై.యస్...రాజశేఖర్ రెడ్డి 1949 జూలై 8న జమ్మల మడుగులోని సి.ఎస్.ఐ. కాంప్‌బెల్ మిషన్ ఆసుపత్రిలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు జయమ్మ, రాజారెడ్డి. ఆయన తండ్రి బళ్ళారిలో కాంట్రాక్టరుగా పనిచేస్తుండటం వల్ల ఆయన పాఠశాల చదువంతా బళ్ళారిలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో సాగింది. ఆ తర్వాత విజయవాడ లయోలా కళాశాలలో చేరాడు. 1972లో గుల్బర్గా విశ్వ విద్యాలయం నుంచి వైద్య విద్యలో పట్టా పుచ్చు కున్నారు. గుల్బర్గాలోని మహాదేవప్ప రాంపూరే వైద్య కళాశాలలో వైద్యవృత్తిని అభ్యసిస్తుండగానే కళాశాల విద్యార్థి సంఘానికి అధ్యక్షుడిగా వ్యవహరించారు. శ్రీ వెంకటేశ్వర వైద్యకళాశాల (యెస్.వి.ఆర్.ఆర్), తిరుపతి నుంచి హౌస్‌సర్జన్ పట్టా పొందారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల వైపు ఆకర్షితుడైన రాజశేఖరరెడ్డి యెస్.వి.ఆర్.ఆర్ కళాశాలలో పని చేస్తుండగానే అక్కడ హౌస్‌సర్జన్ సంఘం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. తరువాత కొద్ది రోజులపాటు జమ్మల మడుగులోని సి.ఎస్.ఐ. కాంప్‌బెల్ ఆసుపత్రిలో వైద్య అధికారిగా పనిచేశారు. ఆ తరువాత 1973లో పులివెందులలో తండ్రి వై.ఎస్.రాజారెడ్డి పేరుతో కట్టించిన 70 పడకల ఆసుపత్రిలో వైద్యుడిగా పనిచేశారు. ఆ ఆసుపత్రి ఇప్పటికీ పనిచేస్తూనే ఉంది. వాళ్ళ కుటుంబం పులివెందులలో ఒక పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాలను కూడా నెలకొల్పారు. తరువాత వాటిని లయోలా సంస్థలకు అప్పగించారు. పులివెందుల దగ్గరిలో ఉన్న సింహాద్రి పురంలో ఉన్న కళాశాలను మాత్రం ఇప్పటికీ వీరి కుటుంబమే నిర్వహిస్తోంది. కళాశాల దశ నుంచే రాజకీయాలపై ఆసక్తి చూపిన రాజశేఖరరెడ్డి 1980–83 కాలంలో రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవిని నిర్వహించారు. కడప లోక్‌సభ నియోజకవర్గం నుంచి 4 సార్లు ఎన్నికయ్యారు. పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 6 సార్లు విజయం సాధించారు. రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నేతగా, రెండు సార్లు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగానూ పనిచేశారు. 1980 నుంచి 1983 దాకా గ్రామీణాభివృద్ధి, వైద్యశాఖ, విద్యాశాఖ మొదలైన కీలకమైన మంత్రి పదవులను నిర్వహించారు. తెలుగు దేశం నేత నారా చంద్రబాబు నాయుడు మొదటగా కాంగ్రెస్ లో ఉన్నపుడు ఇరువురూ మంచి మిత్రులు. 1985 నుంచి 1998 వరకు పార్టీలో వై.ఎస్. నిత్య అసమ్మతి వాదిగా పేరు పడ్డారు. కాంగ్రెస్ ముఖ్య మంత్రులు అందరితో ఆయన పోరాటం చేయాల్సి వచ్చింది. 1989–94 మధ్య కాలంలో ముఖ్యమంత్రి కావాలని ప్రయత్నించినా సాధ్య పడలేదు. మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి నేతలతో ఆయన రాజకీయ యుద్ధమే చేశారు. వారికి వ్యతిరేకంగా క్యాంపులు నడిపారు. మర్రి చెన్నారెడ్డిని, నేదురుమిల్లి జనార్ధన్‌రెడ్డిని పదవి నుండి తొలగించడానికి ప్రధాన కారణమైన హైదరాబాదు నగరంలో జరిగిన అల్లర్లలో రాజశేఖర్ రెడ్డి వర్గపు పాత్ర ఉందన్న ఆరోపణలు వచ్చాయి. అదే తాను ముఖ్యమంత్రి అయ్యేనాటికి అలాంటి శిబిరాలు లేని పరిస్థితిని సృష్టించు కోగలిగారు. రాజకీయాల్లో ముక్కు సూటి తనానికి, నిర్మొహమాట ధోరణికి రాజశేఖరరెడ్డి నిలువెత్తు నిదర్శనం. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వై.ఎస్.రాజశేఖరరెడ్డి రెండు సార్లు పనిచేశారు. తొలిసారి 1983 నుంచి 1985 వరకు, రెండో పర్యాయం 1998 నుంచి 2000 వరకు ఆ పదవిలో ఉన్నారు. 1999 నుంచి 2004 వరకు 11 వ శాసనసభలో ప్రతిపక్ష నేత గానూ వ్యవహరించారు. 2003 వేసవి కాలంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో పాద యాత్ర చేపట్టి 1,467 కిలోమీటర్లు పర్యటించారు. పాదయాత్ర వలన వ్యక్తిగతంగా వైఎస్.కు మంచి జనాదరణ లభించడమే కాకుండా ఆ తదుపరి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహద పడింది. 2004 మేలో జరిగిన 12వ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికస్థానాలు సాధించడంతో అదివరకే పార్టీలో పేరు సంపాదించిన వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించాడు. పాదయాత్ర వలన జనాదరణ పొందడమే కాకుండా ఎన్నికల ప్రచారంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, పెండింగులో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తిచేయటం, జలయజ్ఞంలకు ప్రాధాన్యం ఇవ్వడంతో ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన పిదప తొలి సంతకం ఉచిత విద్యుత్తు ఫైలు పైనే చేశారు. 2009 ఏప్రిల్లో జరిగిన 13వ శాసనసభ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలలో విజయం సాధించడానికి కృషిచేసి వరుసగా రెండో పర్యాయం ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. 2009 ఏప్రిల్‌లో జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముందుండి నడిపించడమే కాకుండా శాసనసభలో 156 స్థానాలతో పూర్తి మెజారిటీని సంపాదించిపెట్టాడు. అదే సమయంలో లోక్‌సభ ఎన్నికలలో 33 స్థానాలలో విజయం సాధించడానికి కృషి చేశారు. వై.యస్. రాజశేఖరరెడ్డి చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సి.ఎస్.ఐ) అనే చర్చికి చెందిన ప్రొటెస్టెంటు క్రైస్తవుడు. ఆయన తొలిసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత 2004లోనూ, మరలా 2009లోనూ కుటుంబ సమేతంగా బెత్లహేము యాత్రకు వెళ్ళి వచ్చాడు. క్రైస్తవులైనా పారంపరికంగా వచ్చిన హిందూ సంప్రదాయాలని వీడలేదు. రాజశేఖరరెడ్డి తిరుమలను అనేకమార్లు సందర్శించి వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకొని పూజలు చేశారు. ఆయన అల్లుడు అనిల్ కుమార్ మత ప్రచారకులు. బ్రాహ్మణుడైన అనిల్ కుమార్ రాజశేఖర్ రెడ్డి కూతురు షర్మిలాను పెళ్ళి చేసుకున్న తర్వాత క్రైస్తవం స్వీకరించి మత ప్రచారకుడయ్యారు. సెప్టెంబర్ 2, 2009 న చిత్తూరు జిల్లా పర్యటనకు బయలు దేరగా ఉదయం గం.9.35 నిమిషాలకు హెలికాప్టరుతో సంబంధాలు తెగి పోయాయి. ముఖ్యమంత్రి ఆచూకీ కోసం గాలించగా 25 గంటల తరువాత ప్రమాదానికి గురైన హెలికాప్టర్ ఆనవాళ్ళు లభించాయి. వై.ఎస్.తో సహా మొత్తం ఐదుగురు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. తమ అభిమాన నాయకుని మరణాన్ని జీర్ణించుకో లేక రాష్ట్ర మంతా దాదాపు 67 మంది మరణించారు. వీరిలో చాలా మంది గుండె ఆగి మరణించగా కొద్ది మంది ఆత్మహత్య చేసుకున్నారు.

రాజ శేఖర్ రెడ్డి ఎన్నో
పదవులు అనుభవించారు.

1975లో యవజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియామకంబీ
1980లో తొలిసారిగా రాష్ట్ర మంత్రివర్గంలో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా నియామకంబీ
1982లో రాష్ట్ర మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖా మంత్రి పదవిబీ
1982లో రాష్ట్ర మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా నియామకంబీ
1983లో పిసిసి అధ్యక్షులుగా నియమించబడ్డారు (1985 వరకు).
1998లో రెండోసారి పిసిసి అధ్యక్షులుగా నియామకం (2000 వరకు)బీ 1999లో శాసనసభ ప్రతిపక్ష నేతగాబీ 2004లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు.
2009లో రెండో పర్యాయం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు.
ఇక 1978లో పులివెందుల నుంచి తొలిసారి శాసనసభ్యులుగాబీ
1983లో: పులివెందుల నుంచి రెండోసారి శాసన సభ్యులుగాబీ
1985లో పులివెందుల నుంచి వరుసగా మూడవసారి శాసన సభ్యులుగా హాట్రిక్ విజయం సాధించారు.
1989లో కడప నియోజకవర్గం నుంచి తొలిసారి లొకసభ సభ్యులుగాబీ
1991లో కడప నియోజకవర్గం నుంచి రెండోసారిబీ
1996లో కడప నుంచి వరుసగా మూడవసారి గెలుపొంది హాట్రిక్ సాధించారు.
1998లో కడప నుంచి వరుసగా నాలుగవసారి ఎన్నికలలో విజయం సాధించారు.
1999లో: పులివెందుల నుంచి నాలుగవసారి శాసన సభ్యులుగాబీ
2004లో పులివెందుల నుంచి ఐదవసారి శాసన సభ్యులుగా విజయం సాధించారు.
2009లో పులివెందుల నుంచి రెండోసారి హాట్రిక్ విజయం, శాసన సభ్యులుగా ఆరవసారి గెలుపొందారు.


రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక



గ్రామదేవతల పూజలకు ఉద్దేశిత మైనది, తెలుగు జానపదుల సంస్కృతిక వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలుస్తున్నది బోనాల పండుగ. ఇది తెలంగాణ సాంప్రదాయాల ప్రత్యేకతను, విశిష్టతను చాటిచెప్పే పండగ. జూలై లేదా ఆగస్టు మాసంలో వచ్చే ఆషాడం వచ్చిందంటే, తెలంగాణ లోని అన్ని ప్రాంతాలలో జాతర సందడి నెలకొంటుంది. ఎక్కడ చూసినా భక్తిశ్రద్ధలతో మహిళలు సమర్పించే బోనాలే దర్శన మిస్తాయి. ప్రాచీన కాలంలో ఋతువులు మారి, ఆషాడంలో వర్షాలు కురిసి, వాతావరణ మార్పులతో, కలరా ప్లేగు లాంటి మహమ్మారి వ్యాధులు సంక్రమించే క్రమంలో, వైద్య సౌకర్యాలు లేని స్థితిలో, దేవతలను కొలవడం జరిగేది. 1813 లో భాగ్యనగరంలో వేలాది మంది గురైన సందర్భంలో, మహంకాళిని కొలవడం వల్ల వ్యాధి తగ్గుముఖం పట్టిందని, అప్పటి నుండి రాష్ట్ర రాజధాని లోనూ, బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు వాడుక. గోల్కొండ కోటలో జగదాంబికా ఆలయంలో, అబుల్ హసన్ తానీషా పాలనా సమయంలో, ప్రధాని సైనికాధికారులుగా ఉన్న అక్కన్న, మాదన్నల కాలంలో, బోనాల ఉత్సవాలు ప్రారంభమైనట్లు కథనాలు. 1908లో మూసీకి వరదలు వచ్చినప్పుడు, నిజాం మీర్ మెహబూబ్ అలీ ఖాన్, మంత్రి కిషన్ ప్రసాద్ ను, ఏమి చేయాలని సలహా కోరగా, ఇది అమ్మవారి ఆగ్రహం ఫలితమేనని, ఆమెను శాంతింప చేయడానికి, పూజలు నిర్వహించాలని మంత్రి, ప్రభువుకు వివరించిన సందర్భంలో, నిజాం ప్రభువు లాల్ దర్వాజా సింహ వాహిని మహంకాళి అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, ముత్యాలు, పట్టు వస్త్రాలు, సమర్పించి పూజలు నిర్వహించిన ఫలితంగా, వరదలు తగ్గుముఖం పట్టాయని చెబుతారు. తర్వాత కాలంలో, స్థానికులు సదరు ఆలయాన్ని పునరుద్ధరించి, 1968లో కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురువులచే, విగ్రహ ప్రతిష్ట చేయించడం జరిగింది. 7వ నిజాం కాలం నుండి, సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి ఆలయం లో, బోనాల ఉత్సవాలు జరుగు తున్నాయి. హైదరాబాద్ లో ప్రస్తుతం వందలాది చిన్న, పెద్ద ఆలయాలలో ఉత్సవాలు కొనసాగు తున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావ అనంతరం, తెలంగాణ సాంస్కృతిక వారసత్వ అనుసరణీయమైన పండగైన బోనాలను, "రాష్ట్ర పండుగ"గా నిర్వహిస్తున్నారు. "భోజనం" ప్రకృతి కాగా "బోనం" వికృతి. జానపదులు తమకు ఇష్టమైన గ్రామ దేవతలకు సమర్పించే "నివేదనలే బోనాలు". పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, అంకాలమ్మ, డొక్కలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ, నాయకమ్మ, మొదలైన పేర్లతో పిలిచే దేవతల గుళ్ళను, ఈ సందర్భంగా దేదీప్య మానంగా అలంకరిస్తారు. బోనాన్ని కొత్త కుండలో వండి, దానితోపాటు పాలు, పెరుగు, బెల్లం, కొన్ని చోట్ల ఉల్లిపాయలతో కలిపిన బోనాన్ని, మట్టి లేక రాగి కుండలో నుంచి తమ తలపై ఉంచుకొని, ఆటగాళ్ళతో, డప్పుల తదితర వాద్యాలతో, గుడికి చేరుకుంటారు. ఈ బోనాల కుండలను, చిన్న చిన్న వేప రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక తడి తెల్ల ముగ్గుతో, అలంకారం చేసి, దానిపై దీపాన్ని ఉంచుతారు. ఆషాడ మాసంలో అమ్మవారు తన పుట్టింటికి వెళుతుందని గ్రామీణుల విశ్వాసం. అందుకే తమ కూతురు తమ సొంత ఇంటికి లేదా ఆమె పుట్టింటికి వచ్చిన భావనతో ప్రేమానురాగాలు, పుట్టి పడగా, భక్తిశ్రద్ధలను మేళవించి, బోనాలను నివేదిస్తారు. గత కొంత కాలంలో వేరు వేరు ప్రాంతాలలో దీనిని "పెద్ద పండగ", "ఊర పండగ" లాంటి పేర్లతో పిలిచేవారు. తర్వాతి కాలాన బోనాలుగా పిలుస్తున్నారు. పూర్వకాలంలో దుష్టశక్తులను పారద్రోలేందుకు, ఆలయ ప్రాంగణం బలి ఇవ్వడం జరిగేది. నేడు యాటల పేరున మేకలను లేదా కోడిపుంజులను బలి ఇవ్వడం ఆచారమైంది. పండుగ సందర్భంగా, స్త్రీలు కొత్త బట్టలు, పట్టు చీరలు, నగలు ధరించి, బోనాలు మోస్తూ వెళుతుండగా, మోసుకెళ్తున్న కొందరికి పూనకం (అమ్మవారు ఆ వహిస్తారని నమ్మకం) రాగా, వారిని శాంతింప చేసేందుకు, ఆలయ సమీపాన వారి పాదాలపై నీళ్ళు కుమ్మరిస్తారు. అమ్మవారి ఇ సోదరుడైన పోతరాజును ప్రతిబింబించే ఒక బలిష్టకాయుడు, ఒంటిపై పసుపు, నుదుటిపై కుంకుమ, కాళ్ళకు గజ్జలు కలిగి, చిన్న ధోవతి ధరించి, వాద్య ధ్వనులకు అనుగుణంగా నర్తిస్తాడు. పూజారంభకునిగా, భక్త జన రక్షకునిగా భావించబడతాడు. కొరడాలతో కొట్టుకుంటూ, వేపాకులను చుట్టుకుని, పూనకం వచ్చిన భక్తులను, అమ్మవారి సన్నిధికి తీసుకెళ్తాడు. అమ్మవారికి నివేదన అనంతరం విందు భోజనాలు ఆరగిస్తారు. ఈ కార్యక్రమంలో జాతర అనంతరం, పోతరాజుకు పూనకం రాగా, వికృతమైన ఆగ్రహాన్ని శాంత పరచుటకు, కొమ్ములున్న మేకపోతును అందించగా, పోతరాజు తన దంతాలతో, మేక తల మొండెం వేరు చేసి, పైకి ఎగరవేస్తారు. పండుగ మొదటి రోజు నుండి, చివరి నిమజ్జనం దాకా, అత్యంత భక్తి తత్పరతతో వాతావరణం ఉంటుంది. బోనాల సమర్పణ వల్ల, ప్రధానంగా దేవతలు శాంతించి, అంటురోగాల బారిన పడకుండా కాపాడుతానని భక్తుల విశ్వాసం. బోనాల ఉత్సవాలు గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో ఈ నెల 7వ తేదీన గోల్కొండ బోనాలతో పండుగ ప్రారంభం కాగా, జూలై 29న అంబారీ ఊరేగింపుతో ఉత్సవం ముగుస్తుంది. జూలై 21న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు, 22న ఉదయం 9:30 గంటలకు రంగం కార్యక్రమాలు ఉంటాయి. ఇక జులై 29న అక్కన్న, మాదన్న ఆలయం దగ్గర అంబారీ ఊరేగింపు ఉంటుంది రాష్ట్రంలోని 28 ఆలయాల్లో ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తామని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు



20వ శతాబ్దపు ఆంగ్లంలో వ్రాసిన అత్యంత ముఖ్యమైన భారతీయ నవలా రచయితలలో రాజారావు ఒకరు. భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు (1908 %–% 2006) ఇంగ్లీషులో నవలలు, కథలు వ్రాసి, ప్రపంచ గుర్తింపు పొందారు. రాజారావు 1908, నవంబరు 8వ తేదీన మైసూరు రాజ్యం (ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం) లోని హసన్ పట్టణంలో ఒక స్మార్త బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన వారి తల్లి దండ్రులకు జన్మించిన 9 మంది సంతానంలో పెద్దవారు. ఆయనకు ఏడుగురు చెల్లెల్లు, ఒక తమ్ముడు యోగేశ్వరానంద ఉన్నారు. ఇతని తండ్రి హెచ్.వి.కృష్ణస్వామి హైదరాబాదు లోని నిజాం కళాశాలలో కన్నడ భాషను బోధించేవారు. ఇతని తల్లి గౌరమ్మ ఒక గృహిణి. ఇతడు 4 యేళ్ల వయసులో ఉన్నప్పుడు ఆమె మరణించింది. ఇతడు నైజాం పరిపాలనలో ఉన్న ఆనాటి హైదరాబాదులోని మదరసా – ఎ – ఆలియాలో మెట్రిక్యులేషన్ వరకూ చదివారు. తరువాత తండ్రి పనిచేస్తున్న నిజాం కళాశాలలో డిగ్రీ చదివారు. తరువాత ఇతడు అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఫ్రెంచి అధ్యయనం చేశారు. ఆ తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు, చరిత్రలలో పట్టా పుచ్చుకున్నారు. హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంచేత 1929లో ఏషియాటిక్ స్కాలర్‌షిప్ పొంది ఫ్రాన్స్‌లోని మొపెయి విశ్వ విద్యాలయం (%ఖఅఅజవతీంఓఎ శీట వీశీఅజూవశ్రీశ్రీఱవతీ%)లో ఐరిష్ సాహిత్యంపై భారతీయ ప్రభావం అనే అంశంపై అధ్యయనం చేశాడు. 1931లో ఇతడు కేమిల్ మౌలీ అనే ఫ్రెంచి అధ్యాపకురాలిని వివాహం చేసుకున్నారు. 1939 వరకు వీరు కలిసి ఉన్నారు. తరువాత వీరి సంబంధం భగ్నమైంది. ఈ వైవాహిక జీవితం గురించి రాజారావు తన నవల "ది సెర్పెంట్ అండ్ ది రోప్"లో వర్ణించారు. 1939లో ఇతడు భారతదేశం తిరిగి వచ్చారు. 1942లో ఇతడు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1943–1944లో ఇతడు బొంబాయి నుండి వెలువడిన "టుమారో" అనే పత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించారు. "శ్రీ విద్యా సమితి" అనే సాంస్కృతిక సంస్థ ప్రారంభానికి ఆయన ముఖ్య కారకులు. ఇతడు "చేతన" అనే మరో సాంస్కృతిక సంస్థతో కూడా అనుబంధాన్ని కలిగి ఉన్నారు. ఇతడు 1966 నుండి 1986 వరకు ఆస్టిన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో తత్త్వశాస్త్రాన్ని బోధించారు. అక్కడ ఇతడు బోధించిన వాటిలో మార్క్సిజం నుండి గాంధీయిజం దాకా, మహాయాన బౌద్ధము, భారతీయ తత్త్వము, ఉపనిషత్తులు మొదలైనవి ఉన్నాయి. 1965లో ఇతడు అమెరికన్ రంగస్థల నటి కేథరిన్ జోన్స్‌ను వివాహం చేసుకున్నారు. వారికి క్రిస్టఫర్ రామారావు అనే ఒక కుమారుడు కలిగారు. 1986లో ఆమెకు విడాకులు ఇచ్చి సూసన్ వాట్‌ను మూడవ వివాహం చేసుకున్నారు. సూసన్ 1970లో టెక్సాస్ యూనివర్సిటీలో ఇతని శిష్యురాలు. అయన తన రచనా వ్యాసంగంపు తొలిదశలో ఫ్రాన్సు దేశంలో ఫ్రెంచి, ఇంగ్లీషు, కన్నడ భాషలలో కథలు వ్రాశాడు. 1939లో ఛేంజింగ్ ఇండియా అనే సంకలనానికి సంపాదకునిగా, విదర్ ఇండియా అనే పుస్తకాన్ని ఇక్బాల్ సింగ్‌తో కలిసి సహ సంపాదకునిగా ప్రచురించారు. జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన సోవియట్ రష్యా సమ్ రాండమ్ స్కెచెస్ అండ్ ఇంప్రెషన్స్ అనే పుస్తకానికి సంపాదకుడిగా ఉన్నారు. ఇతడు జాతీయోద్యమంలో పాల్గొన్న అనుభవాలు ఇతని తొలి నవల "కాంతాపుర"లోను కథా సంకలనం "ది కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్"లోను ప్రతిఫలించాయి. ఫ్రాన్స్ నుండి తిరిగి వచ్చిన చాలా కాలం తర్వాత 1960లో ఇతడు "ద సర్పెంట్ అండ్ ద రోప్" రచించారు. దీనిలో భారతీయ పాశ్చాత్య సంస్కృతుల మధ్య సంబంధాలను నాటకీయ ఫక్కీలో వర్ణించబడింది. ఈ నవల పేరులోని సర్పం (%పావతీజూవత్%), భ్రాంతికి, త్రాడు (%=శీజూవ%), వాస్తవానికి ప్రతీకలు. కాంతాపుర (1938), ద సర్పెంట్ అండ్ ద రోప్ (1960), ద క్యాట్ అండ్ షేక్స్‌పియర్: ఎ టేల్ ఆఫ్ ఇండియా (1965), కామ్రేడ్ కిరిలోవ్ (1976), ద చెస్ మాస్టర్ అండ్ హిజ్ మూవ్స్ (1988), ఆన్ ది గంగా ఘాట్ (1989), ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్ (1947), ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్ (1978), ద ట్రూ స్టోరీ ఆఫ్ కనకపాల, ఇన్ ఖందేష్, కంపేనియన్స్, ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్‌అక్కయ్య, ద లిటిల్ గ్రామ్ షాప్, జవని, నిమ్కు ఇండియా ఎ ఫేబుల్, ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్‌బీ ఛేంజింగ్ ఇండియా: ఏన్ ఆంథాలజీ (1939)బీ టుమారో (1943%–%44)బీ విదర్ ఇండియా? (1948) ద మీనింగ్ ఆఫ్ ఇండియాబీ వ్యాసాలు (1996)బీ ద గ్రేట్ ఇండియన్ వే: ఎ లైఫ్ ఆఫ్ మహాత్మాగాంధీ, జీవిత చరిత్ర (1998), ద బెస్ట్ ఆఫ్ రాజారావ్ (1998), 5 ఇండియన్ మాస్టర్స్ (రాజారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రేమ్‌చంద్, డా. ముల్క్ రాజ్ ఆనంద్, కుష్వంత్ సింగ్) (2003) తదితర రచనలు చేశారు. రాజారావు భారతదేశపు అత్యున్నత గౌరవాలు పొందారు. 1964: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుబీ 1969: పద్మభూషణ్ పురస్కారంబీ 1988: న్యూస్టాడ్ట్ అంతర్జాతీయ సాహిత్య బహుమతిబీ 2007 లో మరణానంతరం పద్మ విభూషణ్ పురస్కారం లభించాయి. ఇతడు 2006, జూలై 8వ తేదీన టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్ నగరంలోని తన గృహంలో 97వ యేట గుండెపోటుతో మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# సస్పెన్షన్లు సరే.. శిక్షలు పడతాయా!?

రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత ఏసీబీ దాడులు పెరిగిపోయాయి. ఆరు నెలల్లో 70 మందికి పైగా లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారు. మరికొందరిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదు చేశారు. ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు చేస్తున్నారు. సాక్ష్యాధారాల కోసం వీడియోలు రికార్డు చేస్తున్నారు. అరెస్టులతో సరిపెట్టకుండా వారి ఆస్తులు, బినామీల వివరాలు ఆరా తీస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బులు, బంగారం, భూములు, స్థిర చరాస్తులను లెక్కగడుతున్నారు. ఏసీబీ కేసు నమోదు కాగానే సంబంధిత శాఖలు వారిని సస్పెండ్ చేస్తున్నాయి. అయితే ఏసీబీ కేసుల చరిత్రను పరిశీలిస్తే... అవినీతి నిరోధక శాఖకు పట్టుబడిన వారిలో కొందరికి మాత్రమే శిక్షలు పడుతుండగా.. మరికొందరు ఎలాంటి చర్యలు లేకుండా మళ్లీ ఉద్యోగంలో చేరుతున్నట్లు తెలుస్తున్నది. మరికొందరిపై విచారణకు అసలు ప్రభుత్వం అనుమతి కూడా ఇవ్వడం లేదు. దీంతో లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డ వారిపై కచ్చితంగా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం, ఏసీబీ వ్యవహరించాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

**రెండు రకాల కేసులు...** సాధారణంగా ఏసీబీ అధికారులు రెండు రకాల కేసులు నమోదు చేస్తారు. ఇందులో మొదటిది.. లంచం అడుగుతున్నారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే.. సంబంధిత ఉద్యోగులను లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం. దీన్ని ట్రాప్ కేసు అని పిలుస్తారు. రెండోది ఆదాయానికి మించిన ఆస్తుల కేసు. అవినీతి చేసి ఆస్తులు సంపాదించినట్టు కంప్లయింట్ వస్తే మొదట వివరాలు సేకరించి.. ఆ తర్వాత వారి ఇండ్లు, బంధువులు, బినామీల ఇండ్లపై ఒకేసారి దాడులు చేశారు. డబ్బు, పత్రాలు, బంగారం అన్నీ స్వాధీనం చేసుకుంటారు. ఆ తర్వాత వారి జీతం, ఇతర అధికారిక ఆదాయాలూ అన్నీ లెక్కవేసి, అంతకంటే ఎక్కువ ఉంటే అది ఎలా వచ్చిందో విచారణ జరుపుతారు. సరైన కారణాలు చెప్పకుంటే ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని కేసు పెడతారు.

**కొంతకాలంగా తగ్గిన ఏసీబీ ట్రాప్స్...** రెండేండ్ల క్రితం వరకు ఏసీబీ ట్రాప్ కేసుల సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు తెలుస్తున్నది. 2016లో ఏసీబీ 89 ట్రాప్ కేసులు నమోదు చేస్తే.. 2017లో 65 ట్రాప్ లు నమోదు చేసింది. 2018లో 152, ఇంకా 2019లో 168 ట్రాప్ కేసులు పెట్టింది. ఆ తర్వాత ట్రాప్ కేసుల సంఖ్య బాగా తగ్గింది. 2020లో 65, ఇంకా 2021లో 68 ట్రాప్ కేసులు మాత్రమే నమోదయ్యాయి. మరోవైపు పూర్తిస్థాయి వివరాలు అందించడానికి ఏసీబీ అధికారులు నిరాకరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

**శిక్షలు పడుతున్నది కొందరికేనా!...** లంచం తీసుకుంటూ లేదా ఆదాయానికి మించి ఆస్తుల వ్యవహారంలో ఏసీబీకి పట్టుబడుతున్న వారిలో చాలా మందికి శిక్షలు పడడం లేదనే చర్చ జరుగుతున్నది. సగం మందిపైనే నేర నిరూపణ జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా స్పష్టమవుతున్నది. అప్పటికప్పుడు శాఖాపరంగా సస్పెన్షన్ కు గురైనా.. ఆ తర్వాత ఏడాదికో, రెండేళ్లకో ఎలాగోలా విధుల్లో చేరుతున్నట్లు తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ లో ప్రతి వంద మందిలో 52 మందిపై కేసులు రుజువు అవుతుండగా.. తెలంగాణలో వందలో 63 మంది కేసులు రుజువు అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే ట్రాప్ కేసుల్లో 65 శాతం శిక్షలు పడుతుంటే.. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో 12 శాతం కూడా శిక్షలు పడనట్లు తెలుస్తున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి సుమారు రెండు వేలకు పైగా ఏసీబీ కేసులు పెండింగ్ లో ఇంకా పెండింగులోనే ఉండడం గమనార్హం. ఏసీబీ కేసుల్లో చిన్నస్థాయి ఉద్యోగులకే శిక్షలు పడుతున్నాయని, వారిపైనే చర్యలు తీసుకుంటున్నారనే అభిప్రాయాలున్నాయి. ప్రభుత్వ అధికారులపై ప్రాసిక్యూషన్ జరపాలంటే సర్కారు అనుమతి కావాలన్న నిబంధన కొందరికి వరంగా మారుతున్నదని, ఏసీబీకి పట్టుబడినవారు తమ పలుకుబడిని ఉపయోగించి, రాజకీయ నేతల ద్వారా ఒత్తిళ్లు చేయించి ఉన్నతాధికారులు ప్రాసిక్యూషన్కు అనుమతివ్వకుండా చూసుకుంటున్నారనే చర్చ సైతం ఉన్నది. దీనివల్ల కేసులు ఏండ్ల తరబడి పెండింగ్లో పడిపోతున్నాయి. కొన్ని కేసులైతే కోర్టు విచారణకు వెళ్లకుండానే మూసివేస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాల్లో ఒక్క రెవెన్యూ శాఖలోనే 50కి పైగా ఏసీబీ కేసులను మూసివేశారనే చర్చ ఉన్నది.

**విచారణ ఆలస్యమవుతుండడంతో...** నిబంధనల ప్రకారం ఏసీబీ నివేదికపై ట్రాప్ కేసులో పట్టుబడ్డ వారిపై మూడు నెలల్లో, ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఆరు నెలల్లో ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ చాలా సందర్భాల్లో నెలల తరబడి విచారణ సాగుతుండడంతో చాలా మంది తప్పించుకుంటున్నారనే చర్చ ఉన్నది. ఏడాదికి పైగా విచారణ కొనసాగితే కేసు వీగిపోయే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. సాక్ష్యాలు తారుమారు కావడం, సాక్షులు ఎటో వెళ్లిపోవడం, బాధితులు, నిందితుల మధ్య ఒప్పందాలు కుదరడం, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి విచారణను ప్రభావితం చేయగలగడం.. ఇలా అనేక కారణాలతో కేసులు నీరుగారిపోతాయని పేర్కొంటున్నారు. మరోవైపు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడి ఏసీబీ కేసులున్నా.. అవి తేలకుండానే కొందరు మళ్లీ విధుల్లో చేరుతున్నట్లు తెలుస్తున్నది. కోర్టుల్లో కేసులు నడుస్తున్నా.. సర్వీసు నిబంధనల వంకతో ఏసీబీ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరిపోతుండడం విమర్శలకు తావిస్తున్నది.

**ఈ శాఖల్లోనే ఎక్కువ...** ఏసీబీ దాడులను పరిశీలిస్తే.. కొన్ని శాఖల్లో అవినీతి పేరుకుపోయినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. అవినీతి కేసుల్లో ఎక్కువగా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పట్టుబడుతుండగా మున్సిపల్ శాఖ రెండో స్థానంలో ఉంది. పోలీస్, పంచాయతీరాజ్ ఉద్యోగులూ ఏసీబీకి చిక్కుతున్నారు. అంతేకాకుండా దేవాదాయ, కమర్షియల్ ట్యాక్స్, వ్యవసాయ శాఖ అధికారులు కూడా అధిక సంఖ్యలోనే ఏసీబీకి పట్టుబడుతున్నారు. 2017లో ఏసీబీ 65 కేసులు పెట్టగా అందులో 17 రెవెన్యూ శాఖకు చెందినవే. 2018లో 147 ఏసీబీ కేసులు నమోదైతే 34 కేసుల్లో పట్టుబడ్డవారు రెవెన్యూ ఉద్యోగులే కావడం గమనార్హం. ప్రతి ఏటా రెవెన్యూ ఉద్యోగుల సంఖ్యనే ఎక్కువగా ఉంటుండడం విశేషం. 2019లో 173 కేసులు నమోదైతే ఇందులో 54 మంది రెవెన్యూ శాఖకు చెందిన వారు ఉండగా, 25 మంది మున్సిపల్, 18 మంది పోలీస్ డిపార్ట్ మెంట్ కు చెందిన ఉద్యోగులు ఉన్నారు.

**ఇలా చేస్తేనే ప్రయోజనం...** తెలంగాణ అవినీతి నిరోధక శాఖ హెల్ప్ లైన్ నంబర్ 1064 సేవలు ప్రస్తుతం 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయి. లంచం కోసం అధికారులు వేధిస్తే.. ఈ నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. అదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఏటేటా తమ ఆస్తిపాస్తులను రిటర్న్ రూపంలో చూపించాల్సి ఉండగా.. అది జరగడం లేదు. దీన్ని కచ్చితంగా పాటించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అవినీతికి పాల్పడే అధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తీసివేసే చట్టం తీసుకురావాలనే డిమాండ్ సైతం ఉన్నది.

–ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464



## నేరాల అదుపుకు ప్రజల భాగస్వామ్యం అవసరం

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జూలై 7 (నినాదం న్యూస్)**
సమాజంలో జరుగుతున్న నేరాల అదుపుకు పోలీసులతోపాటు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు. ఆదివారం నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చింతల్ డివిజన్ రంగానగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, ఎస్ఐలు సతీష్ రెడ్డి నాయుడులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణే కాకుండా నేరాల దర్యాప్తును వేగవంతం చేయడంలో పోలీసులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండే ప్రాంతాలలో దోపిడీలు దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలు జరిపించుటకు భయపడతారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మక్సూద్ అలీ, కర్నెకంటి మల్లేష్, దేగా కృష్ణమూర్తి, శ్రీశైలం, బండారు వరప్రసాద్ (ప్రెసిడెంట్) జన్ను లక్ష్మణరావు (జనరల్ సెక్రటరీ), కాట సతీష్, రాంప్రసాద్, సత్యనారాయణ, సురేందర్, రామకృష్ణ, ఎల్లప్ప, ఆనంద్, సరోజ, అముల సతీష్, పద్మ, లక్ష్మి నర్సయ్య, కుమార్, మహేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పరికి చెరువు, స్మశాన వాటికలను పరిశీలించిన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, జూలై 7 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్‌లో బాలకృష్ణ అనే భూకబ్జా దారుడు పరికి చెరువు ఎఫ్‌టిఎల్ ప్రాంతాన్ని, స్మశాన వాటికలను ఆక్రమించి ప్లాట్లుగా చేసి అమాయక ప్రజలకు సొమ్ము చేసుకుంటున్న విషయాన్ని స్థానికులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న పూర్ణ శ్రీశైలంలో ఆదివారం స్థానికులతో కలిసి పరికి చెరువును సందర్శించి, ఆక్రమణలను పరిశీలించారు. సుమారు రూ.500 కోట్ల విలువ గల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, స్మశాన వాటికలో ప్రైవేటుగా రోడ్లు వేసి, ప్లాట్లుగా చేసి లక్షల రూపాయలకు అమాయక ప్రజలకు అమ్ముతున్నట్లు గమనించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూముల రక్షణకు కృషి చేయాలని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి చేస్తానని, చెరువులను కాపాడతానని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ ఆర్ఐ రజనీకాంత్, సీనియర్ నాయకులు రషీద్, మోతె శ్రీనివాస్ యాదవ్, గణేష్, ఓరుగంటి నరేష్ గౌడ్, గుమస్తా మధుసూదన్, నరేందర్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, జులై 7 (నినాదం న్యూస్)**



నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ రావి నారాయణ రెడ్డి నగర్‌కు చెందిన రాజు మేనకోడలు ఆఫ్ సారీ ఫంక్షన్ (శుభకార్యంలో) బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్‌లు ఆదివారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బంగారం మల్లేష్, మురళీకృష్ణ, నవీన్, మధు, రాజు, మహేష్, నాగరాజు, తిమ్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి సమస్యలపై ఎస్ఎఫ్ఐ అలుపెరుగని పోరాటం

టౌన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 7 నినాదం న్యూస్:**




వికారాబాద్ జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వై సతీష్ ఆధ్వర్యంలో వికారాబాద్ టౌన్ నూతన కమిటీని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు సతీష్ మాట్లాడుతూ విద్య రంగ సమస్యలపై పోరాడుతూ ఉద్యమమే ఊపిరిగా సమసభాజ స్థాపనకు పోరాడుతున్న విప్లవ విద్యార్థి సంఘం అనునిత్యం విద్యార్థి సమస్యలపై పోరాడుతుందని, విద్యార్థులందరూ విద్యతోపాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని అన్నారు. నూతన టౌన్ కమిటీ అధ్యక్షుడిగా తేజా, కార్యదర్శి కార్తీక్, ఉపాధ్యక్షుడిగా రోహన్, జనరల్ సెక్రెటరీ రహిమాన్ 30 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థి సమస్యలపై పోరాడాలని సూచిస్తూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు

**కోడంగల్ జులై 7 నినాదం న్యూస్ :**



ఎంఆర్‌పియస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదిన సంబరాలు కోడంగల్ పట్టణ కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చౌరస్తాలో ఎం ఆర్ పిఎస్ జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ కుమార్ మాదిగ మాట్లాడుతూ,మందకృష్ణ తన జీవితాన్ని సమాజానికి త్యాగం చేశారని, ఆయన చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ప్రజల పక్షాన నిస్వార్థంగా అనునిత్యం కొట్లాడుతున్న ఏకైక నాయకుడు మందకృష్ణ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ నాయకులు సుభాష్, నాగప్ప, మల్కప్ప, రజక సంఘం నాయకులు అశోక్, కళాకారుడు రేగడి మైలారం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతం

- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, జూలై 7 (నినాదం న్యూస్)**




సుభాష్ నగర్ డివిజన్ రామ్ లీలా మైదానంలో లైఫ్ స్పాన్ హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని విజయవంతం అయ్యిందని మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం రామ్ లీలా మైదానంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను పారంభించుటకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరం ద్వారా సూరారం కాలనీ వాసులందరు ఉపయోగించుకోవాలని సురేష్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ స్పాన్ హాస్పిటల్ వైద్యులు, బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మంగ, విజయ్, రాజు గౌడ్, జహంగీర్,శంకర్, సీనియర్ నాయకులు, బస్తీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ వీస్ హొటల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**మల్కాజిగిరి, జులై 10(నినాదం న్యూస్)**
నేరేడ్ మెట్ డివిజన్ డిఫెన్స్ కాలనీ లో ఏర్పాటు చేసిన నూతన స్టార్ట్ వీస్ హొటల్ ను ఆదివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, హొటల్ నిర్వహికులు ఎం సాయి కిషోర్, ఎం వెంకటరమణ, పాండురంగాచారీ, వీరయ్య, శశికాంత్, దీపక్,
కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్, ఎస్ఆర్ ప్రసాద్, జి ఎన్ వి సతీష్ కుమార్, చంద్రశేఖర్ యాప్రాల్, గుండా నిరంజన్, చంద్రశేఖర్, కె చెన్నారెడ్డి, కపిల్, టిక్కం, ఇందిరా ప్రియదర్శిని, మోతే సాయి కుమార్,గోకుల్ కుమార్, జై రామ్, మోహన్, శ్రీనివాస్, రాంరెడ్డి, యాదయ్య, రాఘవన్, మహేష్, రాజు, ఎన్ కృష్ణ, సాయిబాబా, బబ్లు, రామకృష్ణ, మల్లిక, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలు

**మల్కాజిగిరి, జులై 7(నినాదం న్యూస్)**
ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తా లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్ మాట్లాడుతూ మాదిగలు సమాజంలో గుర్తింపు ఉండాలని, మాదిగల బిడ్డల భావితరాల కోసం మాదిగలు అంటే అనగదొకే జాతి కాదు దేనికైనా ఎదురు నిలబడి ముందుండే జాతి మాదిగ జాతి అని, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి గత 30 సం"ల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన ఘనత మంద కృష్ణ మాదిగ దక్కుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తూనే వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, పెన్షన్ కోసం గుండె జబ్బు, పిల్లల కోసం మనిషికి 6 కిలోల బియ్యం కోసం పోరాటాలు చేసి విజయం సాధించిన ఘనత మంద కృష్ణమాదిగ కు దక్కుతుందన్నారు. అనంతరం మంద కృష్ణమాదిగ 60వ జన్మదిన వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. కళామండలి అధ్యక్షులు బచ్చలికూర స్వామి, గాయకుడు రాంచందర్ లు



ఉద్యమ పాటలు పాడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి కేశపాగ రాంచందర్ మాట్లాడుతూ ఎక్కడ సమస్యలు ఉంటాయో, అక్కడ ఎం ఆ ర్ పి ఎస్ ఉంటుందన్నారు. పెంచన్ పెంపులో మంద కృష్ణ ఉద్యమ పలితంగానే పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ నాయకులు ఆర్ మల్లేష్, బి ఉమాకాంత్, పి రాములు, వై రాము, ఎం ఆర్ పిఎస్ నాయకులు ఐలయ్య, రాజేష్, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

సాయినాథ్ నగర్ సమస్యలు పరిష్కరించాలని

## మేయర్ దంపతులకు వినతి

**కుత్బుల్లాపూర్, జులై 7 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీ సాయినాథ్ నగర్ కాలనీవాసులు ఆదివారం మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయినాథ్ నగర్ కాలనీ సభ్యులు చీఫ్ అడ్వైసర్ నరసింహ రెడ్డి,ప్రెసిడెంట్ వెంకటరెడ్డి,లక్ష్మి నారాయణ,శ్రీనివాసరావు, పురుషోత్తం,ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ఆర్ జయంతి వేడుకలకు మేయర్ దంపతులకు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్, జూలై 7(నినాదం న్యూస్)**
జులై 8వ తేదీన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలకు హాజరుకావాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కొలను నీలా గోపాల్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కూకట్ పల్లి నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి,కెపిహెచ్ బి ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి మేయర్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. వైఎస్ఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే జయంతి వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగరాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## జగన్నాథ్ స్వామి దేవాలయ ఉత్సవాల్లో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి


**కుత్బుల్లాపూర్, జూలై 7 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్‌లో జగన్నాథ్ స్వామి దేవాలయంలో జరుగుతున్నా ఉత్సవాలలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ సీనియర్ నాయకులు శేషులతో కలిసి ముఖ్య అతిథులుగా ఆదివారం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణ భక్తులకు, విష్ణు భక్తులకు ఈ దేవాలయం ఎంతో ప్రియమైనది అన్నారు. ఆలయ విగ్రహాలన్ని చెక్కతో తయారు చేసి ఉండటం ఈ దేవాలయం ప్రత్యేకత అన్నారు. ఉత్సవాలలో మూడు ప్రధాన విగ్రహాలను ఎంతో గొప్పగా, అందంగా అలంకరించిన రథాలపై ప్రతిష్టించి సుభాష్ నగర్ లో విధులలో ఊరేగిస్తారనీ ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో జగన్నాథ్ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ సీనియర్ నాయకులు శేషు, దేవాలయ అధ్యక్షులు అనంత్ కుమార్ పాండ్య, ప్రశాంత్ కుమార్, నరేంద్ర కుమార్ దాస్, ప్రదేశ్వర్, సమీర్ చంద్ర మహంతి, శివ శంకర్ శెట్టి, హేమంత్ కుమార్ సాహు,సర్వేశ్వర్ పాల్గొన్నారు.




## ఘనంగా కొలన్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు

- శుభాకాంక్షలు తెలిపిన కొలను హనుమంత రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, జూలై 7 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు పార్టీ ముఖ్య నేతల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలకు కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి లు హాజరై కొలను రాజశేఖర్ రెడ్డి కి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమానులు పాల్గొని కొలను రాజశేఖర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొలను రాజశేఖర్ రెడ్డి తన జన్మదిన వేడుకలు సందర్భంగా హాజరైన కొలను హను హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలను శాల్వాలతో ఘనంగా సత్కరించారు.






## కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

- న్యూ అంబేద్కర్ నగర్ అధ్యక్షుడు అబ్బగోని మహేష్ గౌడ్

**కాప్రా/ జవహర్ నగర్ జూలై 7:నినాదం న్యూస్,**
కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని న్యూ అంబేద్కర్ నగర్ కాలనీలో నూతనంగా నియామకమైన అబ్బ గోని మహేష్ గౌడ్ అన్నారు. ఆదివారం నాడు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ అంబేద్కర్ నగర్ లో కాలనీ వాసులందరి సమక్షంలో నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అబ్బగొని మహేష్, ప్రధాన కార్యదర్శి గుండ్ల పృథ్వీరాజ్, కోశాధికారి బూడిద నరేందర్, ఉపాధ్యక్షులు సోమయ్య, మల్లేష్, శ్రావణ్, చంద్రమౌళి, సలహాదారులు ఉప్పునూతల శ్రీనివాస్, బూడిద బాలరాజు, చిరంజీవి, శ్రీరాములు, అబ్దుల్లా, కార్యవర్గ సభ్యులుగా మధుకర్, దామోదర్ చారీ, బంగారయ్య, కృష్ణ, రాకేశ్, గోపి, ప్రశాంత్, హరీష్, సంతోష్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 30 మంది బాల కార్మికులకు విముక్తి

- జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 7 నినాదం న్యూస్:**



జులై 1 నుండి మొదలైన ఆపరేషన్ ముస్కాన్ -10 కార్యక్రమం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 30 మంది బాలకార్మికులను రెస్క్యూ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన వివరాలు వెల్లడించారు. తప్పిపోయిన పిల్లలతో పాటుగా బాలకర్మికులుగా పనిచేస్తున్న చిన్నారులు మరియు అక్రమ రవాణా కు గురి అవుతున్న చిన్నారులను గుర్తించి వారిని రక్షించి పునరావాసం కల్పించడమే ఆపరేషన్ ముస్కాన్-10 ముఖ్య లక్ష్యమని జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ జులై 1 రోజు మొదలయి 31 జులై వరకు కొనసాగుతుందని జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ వారీగా లేబర్, ఉమెన్, చైల్డ్ వెల్ఫేర్, పోలీస్ అధికారులతో కలపి 3 టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన చిన్నారుల బాల్యన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాడా నికి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు కలసి పని చేయాలనీ, జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే 100కి గాని, పోలీస్ కంట్రోల్ రూమ్ 8712 670056 నెంబర్‌కు గాని సమాచారం అందిచాలని ఎస్పీ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి

- గంగా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బీరు బాల మల్లయ్య



**మల్కాజిగిరి, జులై 7(నినాదం న్యూస్)**
సాటివారికి అవసరమైన సహాయాన్ని అందించినప్పుడే మానవ జీవితానికి సార్థకత ఏర్పడుతుందని, సమాజంలో ప్రతి ఒక్కరు సేవా గుణం కలిగి ఉండాలని గంగా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బీరు బాల మల్లయ్య అన్నారు. ఆదివారం నేరేడ్ మెట్ చౌరస్తాలో గంగా చారిట్రబుల్ ట్రస్ట్ ఫౌండర్ బీరు బాల మల్లయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాప్రా కార్పొరేటర్ స్వర్ణ రాజ్ పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గొప్ప మనసుతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ, పేదవారి ఆకలి తీరుస్తున్న బీరు మల్లయ్య ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎల్ నారాయణరెడ్డి, వాసం సత్యం, సేర్ల అనిల్, సాయి, మహేష్, సంతోష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట : ఎమ్మెల్యే కేపి



**కుత్బుల్లాపూర్, జులై 7 (నినాదం న్యూస్)**
కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తానని ఎమ్మెల్యే కేపి వివేకానంద అన్నారు. ఆదివారం నాడు కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 129 - సూరారం డివిజన్ కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్ వాసులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో నెలకొని ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్లో మౌలిక వసతులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులకు వ్యయ ప్రణాళికలను అధికారులు రూపొందించారని త్వరలోనే పనులకు శ్రీకారం చుడతామన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్ వాసులు నేటి ఈనాడు ఎడిటర్ కళ్యాణ్ రాజు,అనిల్ కుమార్, వెంకట్ రెడ్డి, పవన్, మూర్తి, తిరుపతి, గోపాల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, భాస్కర్, యోగేందర్, రవి తేజ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు కాలానుగుణంగా శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించాలి

కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, జులై 7 (నినాదం న్యూస్)**
క్రీడాకారులు కాలానుగుణంగా తమకిష్టమైన క్రీడలలో శిక్షణ పొందుతూ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా గుర్తింపు సాధించాలని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి క్రీడాకారులకు సూచించారు. ఆదివారం నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లోని తత్వ ఇంటర్నేషనల్ స్కూల్లో అత్తిలిటిన్ బ్యాడ్మింటన్ స్పాన్సర్స్ డి ఎల్ ఎన్ లక్ష్మీనారాయణ, కోటయ్య ఆర్గనైజర్ సతీష్, "కోచ్" సురేష్ సతీష్ ఆధ్వర్యంలో అథ్లెటిన్ బ్యాడ్మింటన్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు కార్పొరేటర్ రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై షీల్డ్ అందజేశారు. విజేతలలో విన్నర్స్ శరత్, పృధ్వి, లు ఉండగా రన్నర్స్- అప్ అశోక్ ,నవీన్ లు లి మూడో స్థానంలో నిలిచిన విక్కీ, కోటయ్య లకు వారి చేతుల మీదుగా షిల్డులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, నవీన్, టీం సభ్యులు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.





# పూర్వ విద్యార్థుల అ'పూర్వ' కలయిక

**- 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పదవ తరగతి విద్యార్థులు**
**- ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన విద్యార్థులు**

**జమ్మికుంట, జులై 7 (నినాదం న్యూస్)**
సాంకేతిక పరిజ్ఞానం పెరిగి ఒకరినొకరు వాట్సాప్ ఫేస్బుక్ లో పలకరింపులు తప్ప ఫేస్ టు ఫేస్ కలుసుకోలేని ఈ బిజీ లైఫ్‌లో జమ్మికుంట గౌతమి పాఠశాలకు చెందిన 2008 –09 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వినాయక గార్డెన్స్‌లో 15 సంవత్సరాల తర్వాత విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పుడు వారికి విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారితో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఘనంగా శాలువా శీలుడులతో సన్మానించడం జరిగింది. జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదిగిన విద్య నేర్పిన ఉపాధ్యాయులది కీలకపాత్ర అని పాఠశాల స్థాయిలోనే విద్యార్థి క్రమశిక్షణ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతాడని ఎక్కడికి వెళ్ళినా పాఠశాల స్నేహితులు కట్టే కాలే అంతవరకు తోడుగా ఉంటారని ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు గెట్ టుగెదర్ ప్రోగ్రామ్స్ నిర్వహించుకోవాలని తెలిపారు. విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులు రమణారెడ్డి, మహమ్మద్ అంకూస్. గుండ్ల రమేష్, కృష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి, బాపురెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కోమల్ రెడ్డి, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగదుతో పారిపోయిన డ్రైవర్ అరెస్ట్

**- టౌన్ సిఐ వేణుగోపాల్**



**జగిత్యాల,జూలై 07(నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలో గత నెల 28న యజమాని నగదుతో పారిపోయిన కారు డ్రైవర్ దయ రాం ను అరెస్ట్ చేసి నగదు స్వాధీనం చేసుకున్నట్లు జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం రాజస్థాన్ కు చెందిన చైల్ సింగ్ ప్రభు డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఫైబ్రోస్ కంపెనీ ఎలక్ట్రిక్ వస్తువులను తెలంగాణలో సరఫరా చేసి మళ్ళీ షాప్ ల నుండి డబ్బులు కలెక్షన్ చేస్తుంటాడు. ఈ క్రమంలో 24 న నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ఆదిలాబాద్, ఖానాపూర్, మెట్టుపల్లి, కోరుట్ల లలో షాపులల్లో దాదాపు 18 లక్షలు కలెక్షన్ చేసుకొని 27 జగిత్యాల వచ్చి కారును పార్క్ ముందు నిలుపి డ్రైవర్ దయ రాం కు 15 లక్షల 6 వేల రూపాయల బ్యాగ్ ఇచ్చి కలెక్షన్ కు వెళ్లి తిరిగి వచ్చే వరకు నేరస్తుడు 15 లక్షల 6 వేల రూపాయల బ్యాగ్ తో పారిపోయాడు. గత నెల 28 న బాధితుడు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా, దయ రాం జగిత్యాలకి వస్తున్నాడని తెలిసి సమాచారం మేరకు ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకి నేరస్తుడు జగిత్యాల బస్సు స్టాండ్ కు రాగ చాకచక్యంగా పట్టుకొని అతని వద్ద ఉన్న బ్యాగ్ ని చెక్ చేయగా రూ. 12 లక్షల 10 వేల రూపాయలు, రెండు బిల్ బుక్కులు లభించగా వాటిని అతని నుండి స్వాధీనపర్చుకొని నేరస్తుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ వేణుగోపాల్ వెల్లడించారు.

## అనాధ వృద్ధునికి ఆశ్రమం చేర్పించిన వాకర్ అసోసియేషన్



**కరీంనగర్, జులై 7(నినాదం న్యూస్ )**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం వాకర్స్ ఆధ్వర్యంలో అనాధ వృద్ధున్ని వీరబ్రహ్మేంద్ర అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకుడు వీరమాధవ్‌కి ఆదివారం అప్పగించారు. గత మూడు,నాలుగు రోజుల నుండి స్టేడియం ముందర ఒక వృద్ధుడు ఆకలి నీరు లేక అతని ఆరోగ్యం బాగాలేక లేక ఉండడం చూసిన వాకర్స్ అతని గురించి వివరాలు తెలుసుకొని అతని ఆరోగ్యం బాగాలేక అతని భార్య అతనిని 20 సంవత్సరాల కింద విడిచిపెట్టి వెళ్లిపోయిందని అతనికి పిల్లలు ఎవరు లేరు. ఇట్టి అనాధ వృద్ధున్ని కరీంనగర్ కేంద్రంలో వీరబ్రహ్మేంద్ర అనాధ వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న మానవసేవే మాధవ సేవగా భావించి ఎంతోమంది అనాధ వృద్ధుల్ని తన ఆశ్రమంలో ఉంచి వారికి సేవలు చేస్తున్న వేణు మాధవ్ కి తెలియజేయగానే మానవతా హృదయంతో వెంటనే స్పందించి వృద్ధున్ని ఆశ్రమంలో చేర్పించుకున్న వీరమాధవ్ కి అంబేద్కర్ స్టేడియం వాకర్స్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ గుడిపాటి రమణారెడ్డి, జోనల్ చైర్మన్ పెంచాల కిషన్ రావు, జాయింట్ సెక్రెటరీ చాడ రవీందర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ బండవరం సుమన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ దాసరి అశోక్, మునిగంటి గంగరాజు, ప్రతాప్ రెడ్డి , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**భారత్ జోడో అభియాన్ జాతీయ సదస్సుకు**

## స్వదేశ్ పరికిపండ్లకు పిలుపు

**జగిత్యాల,జూలై07(నినాదం న్యూస్):**



మహారాష్ట్రలో చారిత్రాత్మక ప్రదేశం వార్ధా లోని సేవాగ్రామ్ (బాపూ కుటి) ఆశ్రమంలో జరగనున్న భారత్ జోడో అభియాన్ జాతీయ సదస్సుకు స్వదేశ్ పరికిపండ్లకు పిలుపు వచ్చింది. ఈ నెల జూలై 8 ,9 న,2024 రెండు రోజులు జరిగే జాతీయ కీలక సమావేశానికి ఆహ్వానము అందింది. దేశ వ్యాప్తంగా ఉన్న పలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు,సామజిక కార్యకర్తలు మేధావులు హాజరవుతున్న ఈ సదస్సుకు జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ యోగింద్ర యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోపన్యాసం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా గత పార్లమెంట్ ఎన్నికల్లో భారత్ జోడొ అభియాన్ ప్రజలు ఎదుర్కొంటున్న ఆనేక సమస్యలనూ రాజకీయా నాయకుల దృష్టికి అనేకం తీసుకువచ్చారు. ఇది ఒక రాజకీయ తటస్థ వేదికగా ఉంటూ అవలంబించిన విధానాలైన ప్రజలందరూ ఓటింగ్‌లో పాల్గొనడం, దేశ వ్యాప్తంగా ఎంచుకున్న పార్లమెంట్ స్థానాల్లో ఎంపిక చేసిన పోలింగ్ ఏజెంట్లకు శిక్షణా ఇవ్వడం జరిగింది. ఎన్నికల ఫలితాల విశ్లేషణా, జాతీయ స్థాయి ప్రతినిధుల వారీగా అనుభావాలు, భవిష్యత్ కార్యాచరణ రెండూ రోజుల సమావేశంలో ప్రకటించనున్నారు.సామజిక కార్యకర్త కవిత కురుగంటి, తెలంగాణ కన్వీనర్ విస్సా కిరణ్, రైతూ స్వరాజ్య వేదిక అధ్యక్షులు కన్నెగంటి రవి పాల్గొంటున్నారు.2022లో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో స్టేట్ యాత్రిక్‌గా మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ అనే ప్రదేశంలో కర్ణాటక నుండి యాత్ర తెలంగాణలో ప్రారంభం కాగా 6 రోజుల పాటు రాష్ట్రంలో స్వదేశ్, గల్ఫ్ జెఏసి, గల్ఫ్ కాంగ్రెస్ కన్వీనర్ సింగిరెడ్డి నరేశ్ రెడ్డి ఇతరులు కలిసి రాష్ట గల్ఫ్ కార్మికులు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యలను రాహుల్ దృష్టికి స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధుల ద్వారా తేవడమే కాకుండా ఆయనతో కలిసి ఇద్దరు బాధిత గల్ఫ్ వీడోస్ నడిచారు.

# రైతు ఆత్మహత్య బాధాకరం

- బాధ్యులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకుంటాం
- కుటుంబానికి న్యాయం చేస్తాం, అన్ని విధాల ఆదుకుంటాం
- మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం జులై 07,(నినాదం న్యూస్):**
రైతు ఆత్మహత్య బాధాకరం అని బాధ్యులు ఎవ్వరైనా కఠిన చర్యలు తీసుకుంటామని, బాధిత కుంటుంబానికి అన్ని విధాల ఆదుకుంటాం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన రైతు ప్రభాకర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించిన అనంతరం స్థానికంగా మీడియాతో మాట్లాడారు. ఎంత పెద్ద సమస్య ఉన్న ఎక్కడో ఒకచోట పరిష్కారం మార్గం వెతుకొని బతకడానికి ప్రయత్నం చేయాలి తప్ప ఎవరు ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. రైతును ఆత్మహత్యకు పురిగొల్పి.. దానికి దారి తీసిన పరిస్థితులు కల్పించిన వ్యక్తులు ఎవరైనా సరే, ఎంత పెద్ద వారైనా సరే.. నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులైన వారి పైన చట్టపరంగా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించానని తెలిపారు. ఇక్కడ అందరూ మా వాళ్లే.. అందరూ నా వాళ్లే.. జరిగిన పొరపాటుకు ఎవరూ కారణమైన సరే.. ఎవరిని ఉపేక్షించేది లేదు, ఎవరిని వదిలిపెట్టేది లేదు అన్నారు. బాధిత కుటుంబానికి తప్పనిసరిగా న్యాయం జరిగేటట్టుగా .. ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా... రైతు ప్రభాకర్ భూమికి సంబంధించిన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం అన్నారు. చేపల సొసైటీ, ఇరిగేషన్, రెవెన్యూ వారితో మాట్లాడి సమస్య ఏంటో తెలుసుకొని శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్‌ను ఆదేశించాను అన్నారు. పిల్లలు చదువుకోవడానికి అవసరమైన సహాయ సహకారాలు పూర్తిగా ఏర్పాటు చేస్తానని, పిల్లలు బాగా చదువుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వారు చదువుకున్నంత కాలం చదివిస్తాను ఇందులో ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఇతరత్రా సమస్యలకు సంబంధించి కుటుంబ సభ్యులు రాసి ఇచ్చారు. వాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాం ఎలాంటి ఇబ్బంది లేదు అన్నారు. ఇక్కడ అందరూ మావాళ్లే.. ఇటువంటి కేసుల్లో అసలు పార్టీలకు సంబంధమే లేదు స్థానం లేదు ఇది మానవత్వంతో అందరూ చూడాల్సిన సంఘటన అన్నారు. ఈ సంఘటనలో ఎవరిని ఉపేక్షించేది లేదని తెలిపారు.



# సీజనల్ వ్యాధుల నివారణలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం**



**ఖమ్మం జులై 08, (నినాదం న్యూస్):**
జిల్లాలో రాబోయే రోజుల్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా ప్రణాళిక రచించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం అన్నారు. ఆదివారం స్థానిక ఐడి ఓ సీ సమావేశ మందిరంలో జిల్లాలో పని చేయుచున్న వైద్యధికారులకు సీజనల్ వ్యాధులు నివారణ కార్యక్రమాల పై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రాబోయే రోజులలో మలేరియా, డెంగీ, చికెన్ గున్య, అతిసార, టైఫాయిడ్ లాంటి వ్యాదులు రాకుండా చేపట్టవలసిన చర్యలు, నివారణ కార్యక్రమాలు గురించి వైద్యధికారులను అడిగి తెలుసుకొని, జిల్లాలో డ్రై డే,ఫ్రైడే కార్యక్రమం, దోమ పుట్టకుండా కుట్టకుండా ఉండేందుకు చేపట్టవలసిన చెర్యల గురించి గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు, ప్రతి పాజిటివ్ కేసు ను, హై రిస్క్ గ్రామాలు, అన్ని శాఖల సిబ్బంది తో వైద్యధికారులు సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటి ఇంటి సర్వే నిర్వహించడం, గ్రామాల్లో ఆరోగ్య శిబిరన్ని ఏర్పాటు చేసి తగిన పరీక్షలు, చికిత్స లు చేయాలని చెప్పారు, జిల్లాలో వ్యాధులను అరికట్టుటకు తగిన ప్రణాళిక సిద్ధం చేసి అమలు పరచాలని అన్నారు. డాక్టర్ సైదులు ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా జిల్లాలో చేపడుతున్న నివారణ కార్యక్రమాలను వివరించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ నివారణ కార్యక్రమాలు పగడబందిగా నిర్వహిస్తే రోగాలు బారిన పడకుండా చూడవచ్చునని చెప్పారు. డిటిసిఒ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమాలు పరీక్షలు, చికిత్స ప్రజల లో అవగాహన పెంచి తగిన నివారణ కార్యక్రమాలను అమలు చేసి టీ బి నియంత్రణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమాంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ సీతారాం, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ప్రమీల వైద్యధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సై మృతికి నిరసనగా దళిత సంఘాల భారీ నిరసన



**మణుగూరు జులై 7( నినాదం న్యూస్) :**
అశ్వరావు పేట ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ మృతికి నిరసిస్తూ మణుగూరులో దళిత సంఘాలన్నీ అంబేద్కర్ సెంటర్లో ఆదివారం భారీ నిరసన వ్యక్తం చేశారు. ఎస్సై శ్రీనివాస్ మణుగూరులో విధులు నిర్వహించినప్పుడు నీతికి నిజాయితీగా పని చేశారని ఒక దళిత బిడ్డగా ఎంతో గౌరవం సంపాదించుకున్నాడని దళిత సంఘాలు నాయకులు అన్నారు. మణుగూరు నుంచి బదిలీపై అశ్వరావుపేట వెళ్లిన కొద్ది కాలంలోనే కుల అహంకారానికి బలైపోయిన శ్రీనివాసులు కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని వాళ్ళు పిలుపునిచ్చారు. మణుగూరులో విధులు నిర్వహించిన సమయంలో నీతిగా నిజాయితీగా పనిచేసే అందరికీ న్యాయం చేకూర్చే దిశగా వ్యవహరించారని ఆయన బదిలీని ఇక్కడ దళిత సంఘాలు నిరసన వ్యక్తం చేసినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీ పేరుతో బలైపోయిన శ్రీనివాస్ కుటుంబానికి ప్రతి ఒక్కరు సానుభూతి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఈ విషయానికి అన్ని రాజకీయ పార్టీలు ప్రతి పౌరులు కూడా ఎస్సై మరణానికి సంతాపం వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందని దళిత సంఘాలు విజ్ఞప్తి చేశాయి. అశ్వరావుపేట పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ కులాహంకారానికి వివక్ష చూపిన సీఐ జితేందర్ రెడ్డిని మిగతా కానిస్టేబుల్ లను వాళ్లకు సహకరించిన ప్రెస్ వాళ్లను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. శ్రీరాముల శ్రీనివాస్ కు చిన్న వయసులోనే ఎస్ఐగా నియామకమై వివాహం చేసుకొని ఇద్దరు పిల్లలకు తండ్రిగా ఉన్న ఎస్సై శ్రీనివాస్ కు ఉన్నత అధికారులు వేధింపులకు పురుగుల మందు తాగి చనిపోవడం దళిత సంఘానికి తలవంపులుగా మిగిలిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జరుగుతున్న విషయాన్ని ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్ళిన ఎవరూ స్పందించకపోవడంతో మనసు పై విరక్తిసింది పురుగుల మందు సేవించడం జరిగిందని ఇది సర్వసభ్య సమాజానికి హేయమైన పనిగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సై మృతికి కారుకులైన వారిని సర్వీసు నుంచి తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. మృతి చెందిన ఎస్ఐ కుటుంబానికి ప్రభుత్వం నుంచి భారీ ఎక్స్రేస్ ఇస్తూ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

## మంత్రి పొంగులేటి, ఉప ముఖ్యమంత్రిలను కలిసిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్





**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 7 (నినాదం న్యూస్)**
ఖమ్మం ఆస్పత్రుల పర్యవేక్షక అధికారి(డీసీహెచ్ఎస్)గా నియమితులైన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆదివారం కలిశారు. డీసీహెచ్ఎస్‌గా నియమితులైన తర్వాత హైదరాబాద్ లోని సెక్రటేరియట్‌లో పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

# బలహీనుల హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

**సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 7 ( నినాదం న్యూస్)**
బలహీనుల హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులే అని కన్నీళ్లున్నంత కాలం ఎర్రజెండా ఎక్కడికీ పోదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో సింగిల్ పార్టీగా బీజేపీకి 370 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేదని తెలిపారు. కాంగ్రెస్‌తో సహా లౌకిక, ప్రజాస్వామ్యశక్తులతో ఏర్పడిన ఇండియా కూటమి బీజేపీని నిలువరించి రాజ్యాంగాన్ని రక్షించుకోగలిగిందన్నారు. ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని ఎర్రబోయిన లింగయ్య స్మారక కొత్తగూడెం గ్రామశాఖ సీపీఐ(ఎం) కార్యాలయ భవన ప్రారంభోత్సవ సభలో తమ్మినేని ప్రసంగించారు. అంతకుముందు గ్రామంలోని 13, 14 డివిజన్‌లలోనిర్వహించిన ర్యాలీలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. స్థానికంగా మూడు చోట్ల ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) జెండాలను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం నాయకులు ఎర్రబోయిన గోవింద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో తమ్మినేని ప్రసంగించారు. మతోన్మాద విధానాలను తిప్పికొట్టేందుకు కమ్యూనిస్టు ఉద్యమం ప్రజల్లోకి ఎంత చొచ్చుకుపోతే అంతమంచిదని తమ్మినేని అన్నారు. ఓట్లు, సీట్ల సంఖ్య ఎలా ఉన్నా కమ్యూనిస్టులు లేకుండా దేశం బతికి బట్టకట్టలేదన్నారు. రైతాంగ ఉద్యమం ఎక్కడ బలంగా ఉందో అక్కడ బీజేపీ ఓటమి చెందిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బీజేపీ పీడ వదలకపోతే దేశానికి భవిష్యత్తు లేదన్నారు. లింగయ్య స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఇదో పార్టీ కార్యాలయంలాగా కాకుండా ఊరంతా పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఎర్రజెండాను కప్పుకుని పోయినవాళ్లే నిజమైన కమ్యూనిస్టులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్, ఎస్‌కే మీరాసాహెబ్, తుమ్మా విష్ణు, తుషాకుల లింగయ్య, ఎస్.నవీన్‌రెడ్డి, బత్తిని ఉపేందర్, బోడపట్ల సుదర్శన్, కొమ్ము శ్రీను, భూక్యా శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు పగడాల మల్లేశ్, కార్పొరేటర్లు చామకూరి వెంకన్న, కూరాకుల వలరాజు, వీవీ పాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు, రైతుసంఘం నాయకులు ఉమ్మినేని కోటయ్య, కాంగ్రెస్ నాయకులు చేతుల నాగేశ్వరరావు, బమ్మిశెట్టి సత్యం, బీఆర్ఎస్ నాయకులు ఎం.కోటయ్య, పార్టీ గ్రామశాఖ కార్యదర్శి మొద్దినబోయిన మంగయ్య, మొర్రిమేకల అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.



## కరాటేతో ఆత్మవిశ్వాసం

**చేవేళ్ళ నియోజకవర్గ ఇన్చార్జి పామెన భీమ్ భరత్**



**చేవెళ్ల జులై 07( నినాదం న్యూస్):**
కరాటేతో ఆత్మస్థైర్యం ఆత్మవిశ్వాసం పొందించుకోవచ్చని అని భీమ్ భరత్ అన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండల కేంద్రంలో 5వ స్టేట్ లెవెల్ సక్సెస్ షోటోకన్ కరాటే చాంపియన్ షిప్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణ తోపాటు శారీరక, మానసిక ఎదుగుదలకు, సంపూర్ణ ఆరోగ్యంకు ఎంతగానో దోహదపడుతుం దన్నారు. విద్యార్థులకు కరాటే ఛాంపియన షిప్ పోటీలు నిర్వహించడం శుభ పరిణామని ఆయన కొనియాడారు.విద్యార్థుల ప్రదర్శనను మండల నాయకులు ,విద్యార్థుల తల్లిదండ్రులలో కలిసి కాసేపు వీక్షించారు. విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్ ,సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య , బి.బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డివర్కింగ్ ప్రెసడెంట్ సామ సంజీవ రెడ్డి ,బీసీ సెల్ అధ్యక్షులు శ్రీధర్,మాజీ ఏ ఎం సి ఉపాఅధ్యక్షులు కరణం రఘు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణపురం ప్రసాద్, నరసింహ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ తలారి శేఖర్ ,ఎజస్ ,అనిల్, రాములు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

**- కావలి వెంకటేష్ బాబు సేవలు అభినందనీయం**

**చేవెళ్ల జులై 07 (నినాదం న్యూస్):-**
చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో ఆదివారం నగరంలోని వనస్థలిపురం సత్యసాయి సేవా సమితి వారి సహకారంతో ఓం సాయి గ్రామసేవ ఉచిత వైద్య శిబిరం అంతారం కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రజలకు అన్ని రకాల రోగాలకు సంబంధించి వైద్య సేవలను అందించారు. కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు మందులను రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మధుసూదన్ గుప్తా, గ్రామ నాయకులు, నరేందర్, లక్ష్మీనారాయణ, సంజీవకుమార్, ఆంజనేయులు,పాషా రవి, కిషోర్,దయాకర్, నాగేష్,తరుణ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ పేదలకు గ్రామాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలు ఇలాంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ గ్రామంలో పేద ప్రజల కోసం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన సత్యసాయి సేవా సమితి వనస్థలిపురం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి వైదేశిపురాలను అన్ని గ్రామాలలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం గ్రామస్తులు తదితరులు ఉన్నారు..



## ఫలహార దీక్షకు సంపూర్ణ మద్దతు


**-ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ యాదవ్**



**ఆళ్లపల్లి జూలై 7 నినాదం న్యూస్ :**
ఓల్డ్ పెన్షన్ స్కీం కు నోచుకోని ఉపాధ్యాయుల తో పాటు,ఎస్జిటిలకు ఎమ్మెల్సీ ఎలక్షన్స్లో ఓటు హక్కు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ మండల పరిధిలోని నడిమిగూడెం పంచాయతీ, మర్కోడు కాంప్లెక్స్ పరిధిలోని జాకారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం, ప్రకృతి ప్రేమికులు, విజినరీ , ఫ్రూటేరియన్ షేక్ .మహమూద్ పాషా 108 రోజులపాటు ఫలహార దీక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం దీక్ష ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ,తెలంగాణ యాదవ జర్నలిస్టు యూనియన్ టివైజెయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు , ఎన్ 45 న్యూస్ సాక్షి శ్రీ దినపత్రికల తెలంగాణ ,ఏపీ రాష్ట్రాల డైరెక్టర్ రవీందర్ యాదవ్ మహమూద్ పాషాను సన్మానించి ఆయన చేపట్టిన ఉపాధ్యాయులకు సంబంధించిన న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన ఎనిమిది రోజుల ఫలహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భం గా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ దీక్ష ఉద్దేశాన్ని నెరవేర్చే దాకా తమ యూని యన్ జర్నలిస్టులు సంపూర్ణ మద్దతు ఇస్తున్న ట్లుగా వారు ప్రకటించారు. రాష్ట్రంలోని ఉపాధ్యా యుల సమస్యల కోసం హెచ్‌ఎం మహమూద్ పాషా చేస్తున్న ఈ దీక్షకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించాలని వారు కోరారు.

## ట్రిబుల్ ఐటీ సాధించిన వైష్ణవిని సన్మానించిన ఎమ్మెల్యే గండ్ర

**జయశంకర్ భూపాలపల్లి జూలై 7 (నినాదం న్యూస్):** గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్‌లో పదవతరగతి ఫలితాలలో పది జీపీఏ సాధించి ట్రిబుల్ ఐటీ బాసరలో సీట్ సాధించిన విద్యార్థిని దుగ్యాల వైష్ణవి ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వాల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.పాఠశాలలో మంచి విద్యను అందిస్తూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుస్తున్న పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే శుభా కాంక్షలు తెలిపి డైరెక్టర్ ల్యాదల యాదగిరికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి అత్యున్నత ఫలితాలు సాధించేందుకు ఫ్రోబెల్ పాఠశాల ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని తెలిపారు. పది ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థి వైష్ణవి తల్లిదండ్రులు దుగ్యాల వాణి లక్ష్మణరావుకు కృతజ్ఞతలు తెలిపారు.



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**చింతపల్లి, జూలై 7( నినాదం న్యూస్)** మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన శివర్ల అనిల్ యాదవ్ , స్వాతి ల కుమారుడు సాన్విక్ యాదవ్ ప్రథమ జన్మ దిన వేడుకల్లో ఆదివారం నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు అండగా ఉంటాం...



**కోదాడ,జూలై 7(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని బడ్డీ కోట్ల దుకాణదారులు (మండపం ఏరియా) ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని భారస కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్. నయీమ్ తెలిపారు.ఆదివారం బిజెపి నాయకులు బోలిశెట్టి. కృష్ణయ్య అధ్యక్షతన మండపం ఏరియా బడ్డీ కోట్ల దుకాణదారుల సంఘ సభ్యుల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా చిరు వ్యాపారులు ప్రభుత్వ స్థలంలో డబ్బి కోట్లు వేసుకొని స్వయం ఉపాధి పొందుతూ జీవనం గడుపుతున్నారని అనేకమంది గతంలో స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన డబ్బా కోట్ల యజమానులు స్థలం దురాక్రమణ జరగకుండా ఇన్ని సంవత్సరాలుగా కాపాడుకుంటూ వస్తున్నారని అన్నారు. డబ్బా కోట్ల యజమానుల హక్కులకు భంగం కలగకుండా అండగా ఉంటామన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షులుగా షేక్. నయీమ్, గౌరవ సలహాదారులుగా బోలిశెట్టి. కృష్ణయ్య, అధ్యక్షులుగా కాశీన.పాండు రంగారావు, ప్రధాన కార్యదర్శి భూసాని. మల్లారెడ్డి,కోశాధికారి ఎండి. మహమ్మద్, ఉపాధ్యక్షులు షేక్.దస్తగిరి, సహాయ కార్యదర్శి వేణుగోపాలరావు లను ఎన్నుకున్నారు.

## మాదిగల ఆత్మగౌరవానికి ప్రతీక ఎమ్మార్పీఎస్ జెండా..

**మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు సోమారపు ఐలయ్య, జిల్లా కోఆర్డినేటర్ నకిరేకంటి వెంకన్న.**



**తొర్రూరు జూలై 07 (నినాదం న్యూస్):** ఏబిసిడి వర్గీకరణ కోసమే ఆవిర్భవించిన జెండా ఎమ్మార్పీఎస్ జెండా అని... మాదిగల ఆత్మగౌరవానికి అస్తిత్వానికి గుర్తింపు తెచ్చిన ఏకైక వేదిక మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ అని మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు సోమారపు ఐలయ్య, మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ నకిరేకంటి వెంకన్న లు అన్నారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తొర్రూరు డివిజన్ కేంద్రంలో మంద యాకమల్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ జెండాను మాదిగ ఉద్యోగుల జిల్లా కోఆర్డినేటర్ నకరికంటి వెంకన్న మాదిగ ఆవిష్కరించిన అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. సోమారపు ఐలయ్య, నకిరేకంటి వెంకన్న లు మాట్లాడుతూ 30 సంవత్సరాల ఎస్సీల ఏబిసిడి ఉద్యమ పోరాటంలో మాదిగల ఆత్మగౌరవాన్ని అస్తిత్వానికి గుర్తింపును తీసుకొచ్చిన జెండా ఎమ్మార్పీఎస్ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలను చేయడమే కాకుండా.. మాదిగ ఉద్యోగులు, మాదిగలను ఐక్యం చేసి ఎన్నో పోరాటాలకు వేదికగా మారిన సంఘం ఎమ్మార్పీఎస్ అని అన్నారు. ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ ఫలించే దశ ఆసన్నమైందని ఈ సమయంలో అందరూ ఐక్యంగా ఉండి ఎస్సీల భావితరాల అభ్యున్నతి కోసం పునాదులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ యూనియన్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇమ్మడి వీరన్న మాదిగ, మహంకాళి బుచ్చయ్య మాదిగ, గూడెల్లి రామచంద్రయ్య, సైదులు, డొనుక సైదులు, రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, బీసీ నాయకులు రామ్మూర్తి, మరియు గోల్కొండ గిరి మాదిగ, మంగళపల్లి కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలో కౌన్సిలర్ జన్మదిన వేడుకలు



**కోదాడ,జూలై 7(నినాదం న్యూస్):** కోదాడ పట్టణ 35 వ వార్డు కౌన్సిలర్ మేదర లలిత పుట్టినరోజు సందర్భంగా వారి కుమారుడు వెంకటేశ్వర్లు పట్టణములోని శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో జన్మదిన వేడుకలను జరిపారు. హంగు ఆర్భాటాలకు పోకుండా సామాజిక స్పృహ కలిగిన కుటుంబం కేకులు కట్ చేయకుండా నిస్సహాయులకు అండగా ఉండాలని కోదాడలోని శనగల రాధాకృష్ణ అనాధాశ్రమం లోని మానసిక వికలాంగులకు పండ్లు, కేక్ కట్ చేశారు.

## హే చిచ్చా ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా జూలై 07 నినాదం న్యూస్):** గణపురం మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభిస్తున్న హే చిచ్చా ఫ్యామిలీ రెస్టారెంట్ ను భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదివారం ప్రారంభించారు. మండలంలోని అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన కనపర్తి వెంకన్న కుమారులు వినయ్, కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో హే చిచ్చా ఫ్యామిలీ రెస్టారెంట్ ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు కల్తీ లేని స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, విడిదినేని అశోక్ ,ఎండి చోటేమియా, మోటపోతుల శివశంకర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, పోశాల మహేష్ గౌడ్ ,సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్, నేరెళ్ల రాజు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులో మీ పిల్లల పేర్లను జతపరచుకోవాలి

### మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు



**కేసముద్రం జూలై 7 (నినాదం న్యూస్):** ప్రజలకు అత్యవసరమైన రేషన్ కార్డులో తప్పులు సరి చేయుటకు, కొత్తగా పిల్లల పేర్లు నమోదు చేయుటకు, పెళ్లి అయిన యువతులురేషన్ కార్డు లో పేరు నమోదు చేయుటకు తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తుం ది. రేషన్ కార్డులో సవరణలు చేయుటకు కుటుంబ యజమాని బ్యాంకు పాస్ పుస్తకము లేదా ఓటర్ కార్డు మరియు కుటుంబ సభ్యుల అందరి ఆధార్ కార్డులు,రేషన్ కార్డు జిరాక్స్ లు తీసుకొని అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రానికి వెళ్ళగలరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరావు తెలియజేయడం జరిగింది

## సింగరేణి బ్లాకుల వేలంపాటను వెనక్కి తీసుకోవాలి

### సీపీయం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్



**కాటారం జూలై 7 (నినాదం న్యూస్):** సింగరేణి బ్లాకుల వేలం పాటను వెనక్కి తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగినటువంటి సింగరేణినీ ఈ తెలంగాణ ప్రాంతంలో కనుమరుగు చేసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని అన్నారు.సింగరేణి జోలికి వస్తే సహించేది లేదని వెంటనే సింగరేణిలో బొగ్గును వెలికి తీసే ప్రక్రియ సింగరేణికి ఇవ్వాలని వేలం వేయవద్దని అన్నారు,సింగరేణి నీ కాపాడుకోవడం కోసం పలు దఫాలుగా ఉద్యమాలు కొనసాగిస్తామని అవసరమైతే తెలంగాణ బంద్ కు కూడా పిలుపునిస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.దానికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ వంతు బాధ్యతగా నిలబడాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ, బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్ రెడ్డి వేలంపాట నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో సింగరేణి గని కార్మికుల సమ్మె చేపట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మోడీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామ గుండంకు వచ్చినప్పుడు ప్రైవేటీకరణకు మేము వ్యతిరేకమని దొంగ హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని, కార్మికులకు అండగా ఉంటా అని నమ్మబలికి ఈరోజు సింగరేణినే లేకుండా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ మండల కమిటీ సభ్యులు మల్లేశ్వరి నాయకులు తిరుపతి సరిత మానస లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం రెవెన్యూ ప్రోటోకల్ అధికారిగా శ్యామ్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 07 నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం రెవెన్యూ ప్రోటోకాల్ అధికారిగా మహాదేవపూర్ తహసీల్దార్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పూతల శ్యామ్ ను నియమించినట్లు తహసీల్దార్ ప్రహలాద్ తెలిపారు గతంలో ఇక్కడ ప్రోటోకాల్ అధికారిగా నీటిపారుదల శాఖ నుండి డిప్యూటేషన్ పై విధులు నిర్వహించిన బండి మహేష్ డిప్యూటేషన్ రద్దు కావడం తో శ్యామ్ ని నియమించినట్లు వారు తెలిపారు.

## కాంగ్రెస్ ఇంచార్జ్ సహకారాలతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్, కొమ్మనపల్లి తండా మాజీ సర్పంచ్ రమేష్



**తొర్రూరు జులై 07 (నినాదం న్యూస్):** మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే యసస్వినీ రెడ్డి, కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జీ ఝాన్సీ రెడ్డి ల సహకారాలతో స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కమ్మనపల్లి తండా మాజీ సర్పంచ్ పాద్య రమేష్ లు అన్నారు. ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ల ఆదేశాల మేరకు ఆదివారం కొమ్మనపల్లి తండా గ్రామంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామ పెద్దలు, ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుంచు సంతోష్, పాద్య రమేష్ లు మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలు ఉంటే స్థానిక అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాడియా రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మగ్యా నాయక్, బాలాజీ, రవీందర్, బిచ్యా, రమేష్, రామ, భీకు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై శ్రీనివాస్ మృతిపై సమగ్రవిచారణ జరిపించాలి

- బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఎస్సై కుటుంబానికి న్యాయం చేయాలి
- నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్




**కేసముద్రం జూలై 7 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ గత నెల జూన్ 30న ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాను గంటి విష్ణువర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తూ సామాన్యులకు రక్షణ కల్పించే పోలీసు శాఖలో ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య తీరనిలోటు అని విచారం వ్యక్తం చేశారు. ఎస్సై శ్రీనివాస్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మెజిస్ట్రేట్‌కి ఇచ్చిన వాంగ్మూలాన్ని పరిగణలోకి తీసుకుని బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా విధి నిర్వహణలో ఉన్నతాధికారుల వేధింపుల వల్లనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని ఎస్ఐ వాంగ్మూలం ఇవ్వడం అత్యంత బాధాకరమని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి సిఐ .డిఎస్పీ. కానిస్టేబుల్ లపై తగు చర్యలు తీసుకోని ఎస్సై శ్రీనివాస్ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ బాధ్యులు కొనకటి మహేందర్ రెడ్డి. పోతుల రవీందర్ .గుండెల నరేష్ .నాగబెల్లి వేణు.చంటి. అల్లరిహరీష్. శ్రీను. చింటూ. ప్రణయ్.పవన్. తదితరులు పాల్గొన్నారు.

## అనాథను చేరదీసి సేవలు అందించిన పోలీసులకు సన్మానం



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 07 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 29 వ డివిజన్ వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జులై 4 2024 న వివిధ దినపత్రికలలో వచ్చిన అనాథను చేరదీసిన పోలీసులు వార్తకు స్పందిస్తూ ట్రస్టుచే బ్లూ కోల్ట్స్ సిబ్బంది అయిన టి కళ్యాణ్ కుమార్, పి రవి కానిస్టేబుల్స్ గుర్తించి మట్టేవాడ సిఐ గోపికి వారు తెలియజేయగా దయాకర్ ఎస్ఎఫ్ఓ కి తెలియజేసి వెనువెంటనే ఉపక్రమించి ఆ మహిళకు మున్సిపల్ కార్మికుల వారి సహకారంతో స్నానం చేయించి నూతన వస్త్రాలు ధరింపజేయించి అనారోగ్యంతో బాధపడుతున్న మహిళను 108 ఇబ్బంది సాయంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ విషయము పత్రికల ద్వారా తెలుసుకున్న డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ మానవతా దృక్పథంతో మట్టేవాడ సీఐ తుమ్మ గోపి, సిఐ నందిని రామ్ నాయక్ సహాయంతో మట్టేవాడ పి ఎస్ కానిస్టేబుల్ అయిన తుమ్మల కళ్యాణ్ కుమార్ శర్మ, డిఆర్ఎఫ్‌లో పనిచేస్తున్న ఎం డి ఖాలీద్ అలీ, కే శ్రీనివాస్, మహేందర్, దయాకర్ ఎస్ ఎఫ్, ఎన్ రాజులను ట్రస్ట్ చే నందిని రామ్ నాయక్ చేతుల మీదుగా సన్మానం గావించడం జరిగినది. ట్రస్టు డైరెక్టర్ ఏ రాజేంద్రప్రసాద్, ఏసీపి మాట్లాడుతూ సకాలంలో సిబ్బంది సమయస్ఫూర్తితో సేవ చేయడం వలన ఒక నిండు జీవితాన్ని నిలబెట్టినవారైనారని వారు కొనియాడారు.కొంత కాలం క్రితం పోలీసులు అంటే భయపడేవారు కానీ పోలీసులకు ఔదార్యం, ఔన్నత్య గుణాలు ఉన్నవని, సామాజిక సేవలో మేము మా వంతు పాత్ర పోషిస్తామని నిరూపించారని అన్నారు. వారికి కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేశారు. అలాగే మన దేశంలో ఎంతోమంది అనాథలు, అభాగ్యులు ఉన్న మన దేశంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వము రక్షణ కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## జులై 10న కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



**కేసముద్రం జూలై 7 (నినాదం న్యూస్):** కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని జులై 10న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం కేసముద్రం హరిహర గార్డెన్ లో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంనకు వచ్చిందని గత పది సంవత్సరాలుగా సాగించిన ప్రైవేటీకరణ, కార్మిక వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేయడానికి ఉవ్విళ్లూరుతోందని ఆయన తెలిపారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను లీజుకివ్వడం, అమ్మేయడం వంటి చర్యలను వేగవంతం చేయడంలో భాగంగానే శ్రావణపల్లి బొగ్గు బ్లాకుని ని వేలం వేస్తున్నదని విమర్శించారు. దుర్మార్గంగా కార్మికులను బలి కోరే లేబర్ కోడ్ ల అమలుకు పూనుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మిక వ్యతిరేక విధానాలనే అవలంబిస్తుందని వివరించారు. ఆశాలకు పరీక్షలు నిర్వహించటం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో మాట తప్పి అంగన్వాడీలను ఏకపక్షంగా ఉద్యోగంలో నుండి తీసేయడం వంటి చర్యలు చేపట్టిందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలకు అందక అవస్థలు పడుతున్న చోద్యం చూస్తున్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జులై 10న జరిగే కార్మికుల డిమాండ్స్ డేలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు మండల కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, సమ్మెట రాజమౌళి, దుండి వీరన్న, చింతా మౌనిక, జల్లే జయరాజు, దాసరి మల్లేశం, వల్లాల వెంకన్న, ఈసంపల్లి సైదులు, జమ్ముల శ్రీను, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్.




**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 07 (నినాదం న్యూస్) :**ఏఐఎస్ఎఫ్ వనపర్తి పట్టణ కమిటీ సమావేశం ఆదివారంసిపిఐకార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని మన ఊరు మనబడి పేరుతో పనులు నత్త నడకగా సాగుతున్నాయని వారు ఆరోపించారు. విద్యార్థులకు అందజేయాల్సిన రెండు జతల యూనిఫాంల కు గాను ఒక జత యూనిఫామ్ మాత్రమే అందజేశారని. ఒక జత యూనిఫామ్ తో రోజు ఉతుక్కొని రాగలరా అని ప్రశ్నించారు. తక్షణమే మరొక జత యూనిఫామ్ విద్యార్థులకు అందజేయాలని వారి డిమాండ్ చేశారు. పాఠ్యపుస్తకాలు కూడా పూర్తిస్థాయిలో అందలేదని కొంతమంది విద్యార్థులకు గత సంవత్సరం విద్యా పాఠ్యపుస్తకాలను అందజేశారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక చదువు కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 6500 కోట్లు విడుదల చేయాలని. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై చిత్తశుద్ధితో తక్షణమే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అమలు చేయడం లేదని ప్రైవేటు విద్యాసంస్థల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటే విద్య హక్కు చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని. ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను ఆర్టీవో అధికారులు తనిఖీలు చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ వనపర్తి డివిజన్ కన్వీనర్ వంశీ. టౌన్ నాయకులు అరవింద్. చరణ్. గణేష్. సురేందర్.బన్ని. జస్వంత్, వి.చరణ్,భను ప్రకష్,నాని తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ కార్యవర్గం ఎన్నిక



**మంథని జూలై 7 (నినాదం న్యూస్):** అఖిల భారత యాదవ మహాసభ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మంథని పట్టణం ఎస్ఎల్బి గార్డెన్ లో జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందేవేణ రాజేందర్, జిల్లా కార్యదర్శి ఉడత పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో అఖిలభారత యాదవ మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అధ్యక్షునిగా పర్వవేన మోహన్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పేగడ శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులుగా కనగంటి ఓదెలు యాదవ్, వేముల లచ్చన్న యాదవ్, జనరల్ సెక్రటరీగా బాస అశోక్ యాదవ్, జాయింట్ సెక్రటరీగా రాజనవేన సథయ్య యాదవ్, సెక్రటరీగా ఎలవేణి సమ్మయ్య, యూత్ అధ్యక్షులుగా పీడుగు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దొరగొర్ల రవీందర్, ఉపాధ్యక్షునిగా పంచిక హర్ష వర్ధన్, జాయింట్ సెకరెట్రిగా బురుగుల రాకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ దరవేని నరసింహ యాదవ్, సీనియర్ నాయకులు తోట్ల తిరుపతి యాదవ్, రాష్ట నాయకులు పర్షబక్కన్న యాదవ్, మాజీ సర్పంచ్ లు కనవెన శ్రీనివాస్ యాదవ్, కనవెన కొమురయ్య యాదవ్, కట్టెకొల్ల సదానందం, కవాటి సమ్మయ్య, పెరవేని లింగయ్య, అమ్మకూటి మల్లేష్, మామిడి దేవేందర్, మోతుకు రాజబాబు, సింగాణవెన కుమార్, గోపు సంతోష్, పర్శ సంతోష్ కుమార్, పరిష శ్రీనివాస్, తిప్పణ వేణి కుమార్, కావటి సందీప్, జగిరీ కుమార్, సల్ల సమ్మయ్య, పులగొర్ల బనయ్య, సాల్పల గట్టయ్య, పొతవేని మధుకర్, కాసు మహేష్, కట్టేకొల్ల సమ్మయ్య, తదితరుల యాదవులు పాల్గొన్నారు.

## సీజన్ సెవెన్ ట్రోఫీ అందజేత



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 7( నినాదం న్యూస్):** సీజన్ సెవెన్ లో విజేతగా నిలిచిన క్రీడాకారులకు ఆదివారం వ్యాపారి దుస్స నారాయణ ట్రోఫీలను అందజేశారు. క్రమశిక్షణతో కూడిన క్రీడను ఆస్వాదిస్తూ స్నేహ భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

### స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు

## ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

- గడ్డం వెంకటేష్ (డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి)
- పల్లె మధుకృష్ణ (డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు)




**చౌటుప్పల్ జులై 7(నినాదం న్యూస్ )**యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అనేక పరిశ్రమలు ఉన్నాయని వాటిలో మాత్రం స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుంచి బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, బెంగాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల వారికి ఎక్కువ అవకాశాలు ఇవ్వడం వల్ల స్థానిక యువత ఉద్యోగ అవకాశాలు లేక, ఉపాధి లేక గ్రామాలలో కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని జై కేసారం గ్రామంలో యువజన సర్వే నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా చౌటుప్పల మండల పరిధిలో అనేక పరిశ్రమలు ఉన్న స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం వల్ల స్థానిక యువత హైదరాబాద్, భువనగిరి ఇతర ప్రాంతాలకు వెళ్లి చాలీచాలని వేతనాలతో ఉదయం నుండి రాత్రి వరకు వెట్టిచాకిరి చేసి వస్తున్నారని వారు అన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, చట్టం ప్రకారం స్థానిక యువతకు స్థానిక పరిశ్రమలలో 60 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉన్న ఏ ఒక్క పరిశ్రమ కూడా వాటిని అమలు చేయకుండా యదేచ్ఛగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని పనిలో పెట్టుకుని స్థానిక యువతను మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలలో ఏదైనా ప్రమాదం జరిగినా బయటికి రాకుండా లో లోపలనే కుటుంబ సభ్యులతో కుమ్మక్కయి వ్యవహారాలు నడిపిస్తున్నారని వారు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో పొల్యూషన్ విపరీతంగా ప్రవహిస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు కనీసం స్పందించడం లేదని వారన్నారు. వీరితోపాటు మాజీ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి బోదాస్ వెంకటేశం, డివైఎఫ్ఐ నాయకులు బోదాస్ నరేష్, వనం విజయ్ కుమార్, పాలమాకుల రాకేష్, పొట్ట సుందర్, రాగీరు నవీన్,రుద్రోగోని మధు, తుపాకుల సాయి,దబ్బటి వంశీ, దొడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

## కుల దురంకార హత్యగానే భావిస్తున్నాం

**ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడుపీక కిరణ్**



**కాటారం జూలై 07 నినాదం న్యూస్:** ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై మరణించడం చాలా బాధాకరం, వారి ఆత్మహత్యకు కారణమైన జితేందర్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్,వారి సిబ్బందిని కఠినంగా శిక్షించాలని. విధుల నుండి తొలగిం చాలని, శ్రీరాముల శ్రీని వాస్ కుటుం బాన్ని ప్రభుత్వం ఆదుకొని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యో గం, కోటి రూపా యలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఉత్తర తెలంగాణ మాలమహా నాడు అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. న్యాయాన్ని కాపాడవలసిన పోలీసు వ్యవస్థలోనే ఇలాంటి కుల వివక్షత ఉండడం వారిని అనునిత్యం అవమానిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తూ, విధులలో ఆటంకాలు చేస్తూ, చివరికి వారిని ఒంటరిగా చేసి ఆత్మహత్య చేసుకోవడా నికి పురిగొలిపిన అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరినీ కఠినంగా శిక్షించాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు.

### బంజారాలు పవిత్రతతో జరుపుకునే

## మొదటి పండుగ సీత్ల పండుగ

**బిఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకులు వాంకుడొత్ తరుణ్ నాయక్..**



**కేసముద్రం జూలై 7 (నినాదం న్యూస్):** బంజారా గిరిజనులు ఎంతో పవిత్రంగా జరుపుకునే సీత్ల భవాని (దాటుడు) పండుగను వేరువేరు తేదీల్లో కాకుండా అందరం ఒకేసారి ఈ నెల 9 న మంగళవారం రోజున జరుపుకుని జాతి ఐక్యతను చాటుదామని బిఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకులు వాంకుడొత్ తరుణ్ నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించడం, ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకతని గిరిజనుల కట్టు బొట్టు, వేశధారణ ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదా యాలు అతి పవిత్రమైనవని అన్నారు. అదేవిధంగా పండుగ సందర్భంగా పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా. వస్తుందన్నారు. ఏడుగురు అమ్మవార్లు కాళీక మాత, తులజ భవాని, మేరమ్మ యాడి (జగదాంబమాత), సీతమ్మ మాత, మంత్రాల్ మాత, హింగ్లాజ్ మాత. ద్వాల్ అంగల్ యాడిలను కొలువు దీర్చే ప్రజలు, వంట పైర్లు, పశువు, సంపద ఆరోగ్యం గా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆషాడమా సం శుక్లపక్షం మొదటి లేదా రెండవ మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా సీతా పండుగను జరుపుకోవడం అన అనవాయితీగా వస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ మాసంలో వచ్చే నాలుగవ మంగళ వారం వేరేవేరుగా దాటుడు పండుగ జరుపుకుంటు న్నారన్నారు. అయితే అలాకాకుండా ఇక నుంచి బంజారా గిరిజనులాంతా శుక్లపక్షం చాందని రాత్ మొదటి మంగళవారం జరుపుకోవాలని కోరారు. లంబాడీల సం స్కృతి సాంప్రదాయాలకు ప్రతికగా నిలిచే సీత్లా భవాని పండుగను 9న మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులం తా జరుపుకుని జాతి ఐక్యతను చాటాలని ఆయన కోరారు.

### మునగాల మండల ఎమ్.ఆర్.పి.యస్ ఆధ్వర్యంలో

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మునగాల,జూలై7(నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలవద్ద ఆదివారం ఎమ్.ఆర్. పి. యస్ , మహాజనసోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో 30వ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటే శ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ లు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా మంద కృష్ణమాదిగ (60వ) పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... మాదిగల ఆరాధ్య దైవం,అభినవ్ అంబేద్కర్ గా పిలవబడే మా నాయకుడు, మా కులం మాదిగ అని చెప్పుకోవడానికి, భయపడి సిగ్గుపడి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న, మాదిగ జాతికి 1994 జులై 7వ తేదీన మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి స్థాపించి, తన పేరు చివరన మందకృష్ణమాదిగ అని గర్వంగా పెట్టుకొని,వర్గీకరణకోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రతి గ్రామానికి, ప్రతి మాదిగ వాడకు వెళ్లి ఎమ్.ఆర్.పి. యస్ పునాదులు పతిష్టంగా ఏర్పాటు చేసిన నాయకుడు కృష్ణమాదిగ.. భారత దేశంలో ఒక కుల సంఘం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాన్ని శాంతియుతంగా నడిపిన చరిత్ర ఒక్క మందకృష్ణ మాదిగ కే దక్కిందని,ఒకదేశ ప్రధాని మాదిగల మహాసభకు వచ్చి ఏ.బి.సి. డి.వర్గీకరణకు మేము కట్టుబడి ఉన్నామని,హామీ ఇచ్చినటువంటి ప్రధాని నరేంద్రమోడీ, మాదిగజాతికి జనాభా నిష్పత్తి ప్రకారం అన్యాయం జరుగుతుందని కమిషన్ చెప్పిన, కొంతమంది కుల రాజకీయ వ్యవస్థలు వాటిని అమలుచేయని పరిస్థితులు చూశాం,మందకృష్ణమాదిగ సుదీర్ఘమైన మాదిగల స్వప్నం,కల అతి త్వరలో, విజయం సాధించి విజయోత్సవ మహా సభ జరుపుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మాదిగఉద్యోగుల సమైక్యరాష్ట్రనాయకులు పిడమర్తి సైదులుమాదిగ, (ఎం.ఎస్.పి) మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, వికలాంగుల హక్కులపోరాటసమితిజిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, మొలుగూరి వెంకటేశ్వర్లుమాదిగ, పాతకోట్ల విక్రమ్ మాదిగ,బరాఖత్ గూడెం గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ, కెవిఆర్ మాదిగ, రవి మాదిగ, మొలుగూరి రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లబోరిలో వైద్య శిబిరం ..






**సిర్పూర్, జూలై 07(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల మండలం గుడ్లబోరి గ్రామంలో ఆదివారం బాబాపూర్- గంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో గత కొన్ని రోజులుగా విష జ్వరాలతో ప్రజలు బాధపడుతుండగా ఆదివారం వైద్య సిబ్బంది శిబిరం నిర్వహించారు. వ్యాధిగ్రస్తులను గుర్తించి 109 మందికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో విష జ్వరాలు ప్రభలకుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్లబోరి ఏఎన్ఎం జ్యోతి, సిబ్బంది, ఆశ వర్కర్ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాం మండల ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం





**గోదావరిఖని జూలై 07 (నినాదం న్యూస్):** అంతర్గాం మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో, మండల పరిధి జెడ్పిటిసి ఎంపీటీసీల కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జడ్పిటిసి ఆముల నారాయణ, గోలివాడ ఎంపీటీసీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ మహేందర్ రెడ్డి, పెద్దంపేట ఎంపీటీసీ శరణ్య మధుకర్ రెడ్డి, మూర్ మూర్ ఎంపీటీసీ కొక్కెర రమేష్, కో ఆప్షన్ మేంబర్ గౌస్ పాషా లకి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇండివెల్లి రవీందర్ మాట్లాడుతూ ఎంపీటీసీలు జడ్పిటిసి కోఆప్షన్లు గడిచిన ఐదు సంవత్సరాలు ఎంతో ఓపికగా, ప్రజలకు అనుసంధానంగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఎంతో కృషి చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,జిల్లా ఉపాధ్యక్షులు ఇండివెల్లి రవీందర్, పూదరి సత్తయ్య గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- కేంద్రం విభజన హామీలను నెరవేర్చాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి







**బీమదేవరపల్లి జులై 7 (నినాదం న్యూస్):** తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగులో ఉన్న అన్ని సమస్యలకు ముఖ్యమంత్రుల సమావేశం శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) హనుమకొండ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఆదివారం బీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఉట్కూరి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా పెండింగులో ఉన్న తెలుగు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ తీసుకుని సమావేశం కావడం హర్షనీయమని, ఇప్పటికైనా పూర్తి స్థాయిలో అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అలాగే రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన భాధ్యత కేంద్రప్రభుత్వం పై ఉందన్నారు. తెలంగాణకు రావాల్సిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, యువతకు ఉపాధికి భారీ పరిశ్రమలు లాంటి హామీలు అమలు చేయాలన్నారు. తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, బొగ్గు గనులను ప్రైవేటు పరం చేయబోమని ఎన్నికల ముందు చెప్పి నేడు టెండర్ లు పిలుస్తున్నారని అన్నారు. తెలంగాణాలోని సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే టెండర్ లు పిలుస్తున్నారని విమర్శించారు. నేడు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి ముకుతాడు వేసేలా గట్టి ప్రతిపక్షం ఏర్పడిందని, ఇక గతంలో మాదిరిగా మోడీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు కాలం చెల్లిందన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ ఇండియా కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలను సమన్వయం చేసుకుని దేశంలోని ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. దేశంలో మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్న బీజేపీ,ఎన్డీఏ ఆగడాలను అరికట్టేందుకు వామపక్ష లౌకిక శక్తులను కాంగ్రెస్ కలుపుకుపోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, కూడు, గూడు, గుడ్డ అందేలా కృషి చేయాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు మాసాలు కావస్తున్నదని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజాపాలన ధరఖాస్తులకు పరిష్కారం చూపాలని, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెంచిన పింఛన్లు, పెండింగులో ఉన్న రేషన్ కార్డులను అందించాలన్నారు. రైతు భరోసా పై ముఖ్యమంత్రి అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని, కౌలు రైతులకు కూడా వర్తింప చేయాలని సూచించారు. అలాగే రైతు రుణమాఫీ, విద్యార్థుల ఫీజు రీఎంబర్స్ మెంట్ ఇవ్వాలని అన్నారు. సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు కావస్తున్న సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు.

**ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోసం ఆందోళనలు**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు**

పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలపై గత ప్రభుత్వం మోసం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు,ఇండ్ల స్థలాలు అందించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు తెలిపారు. జూలై 19న తహశీల్దారు కార్యాలయాల ఎదుట, జూన్ 26న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఆగస్టు 22,23,24 తేదీలలో పార్టీ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,బీకేఎంయు జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి, నాయకులు మద్దెల ఎల్లేష్,తోట బిక్షపతి, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రామాయణ్ సర్క్యూట్ కింద

## కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాల అభివృద్ధి

- కరీంనగర్- హసన్ పర్తి రైల్వే లేన్ సర్వే పూర్తి
- అధ్యక్ష మార్పు అంశం హైకమాండ్ పరిధిలోనిది
- కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా
- మీడియాతో ఇష్టాగోష్టిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, జులై 7(నినాదం న్యూస్ )**



ఇతర పార్టీల తరపున గెలిచిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు బీజేపీలోకి రావాలంటే తప్పనిసరిగా ఆ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈడీ, సీబీఐ కేసులున్న నేతలను బీజేపీలోకి తీసుకునే అవకాశాల్లేవని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్ కింద అభివృద్ధి చేసే అవకాశాలున్నాయని చెప్పారు. కరీంనగర్ హసన్ పర్తి రైల్వే లేన్ సాధ్యాసాధ్యాలపై రూ.20 కోట్లతో చేపట్టిన సర్వే పనులు పూర్తయ్యాయన్నారు. ఈరోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు బదులిచ్చారు. 'విభజన చట్టంలోని అంశాలపై రెండు రాష్ట్రాల సీఎంల భేటీపై గత కేసీఆర్ ప్రభుత్వం విభజన చట్టంలోని పలు అంశాలకు పరిష్కారం లభించే అవకాశాలు ఉన్నా రాజకీయ లబ్ది కోసం మరింత జఠిలం చేసి సమస్యను నాన్చుతూ వచ్చారు. ఇప్పుడు ఆ అవసరం లేదు. రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులు సఖ్యతతో ఉన్నారు. చిత్తశుద్ధితో వ్యవహరిస్తే విభజన సమస్యల పరిష్కారం లభించే అవకాశముంది. ఇప్పటికే కేసీఆర్ గోతికాడ నక్కలా ఈ భేటీని అడ్డం పెట్టుకుని మళ్లీ ప్రజలను ఎట్లా రెచ్చగొట్టాలా అని ప్రయత్నిస్తున్నారు. ఆ ఈడీ కేసులున్న వాళ్లు, ఈడీ, సీబీఐ విచారణ ఎదుర్కొంటున్న నేతలు బీజేపీ లోకి వచ్చే అవకాశాలు లేవు. ఇతర పార్టీల నుండి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో మాదిరిగా రాజీనామా చేయకుండా బీజేపీలోకి వచ్చే అవకాశమే లేదు. బీజేపీలోకి రావాలంటే రాజీనామా చేసి రావాల్సిందే. ఎంపీ కేశవరావుతో రాజీనామా చేయించిన కాంగ్రెస్ నేతలు ఆ పార్టీలో చేరిన ఇతర పార్టీల ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదు స్టేట్ ప్రెసిడెంట్ మార్పు, నూతన అధ్యక్షుడి ఎంపిక అంశం పార్టీ జాతీయ నాయకత్వం చూసుకుంటుంది. కొత్త నేతలకు అధ్యక్ష పదవి ఇవ్వకూడదనే నిబంధన ఏమీ లేదు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధమైన పరిస్థితులుం టాయి. ఆ పరిస్థితులకు అనుగుణంగా ఎవరిని అధ్యక్షుడిని చేయాలనే దానిపై అన్నీ ఆలోచించి జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుంది.రామాయణ సర్క్యూట్ కింద ఇల్లంతకుంట ,కొండగట్ట అలయాలను అభివృద్ధి చేసే అవకాశం ఉంది. అందుకోసం నేను తప్పకుండా క్రుషి చేస్తా. ఎములాడ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీంలో చేర్చుతాం.ప్రతిపాదనలు పంపాలని గత ప్రభుత్వాన్ని అనేకమార్లు కోరినా కేసీఆర్ మూర?ంగా వ్యవహరించారు. కనీసం ప్రతిపాదనలు కూడా పంపలేదు.కరీంనగర్ హసన్ పర్తి రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి సర్వే జరిగింది. రైల్వే లైన్ వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. త్వరలోనే రైల్వే లేన్ నిర్మాణంపై నిర్ణయం జరుగుతుంది. సీఎం రేవంత్ రెడ్డి అడిగితే స్మార్ట్ సిటీ మిషన్ గడువు పొడిగించలేదు. రాజస్తాన్, మధ్యప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల నుండి వచ్చిన విజప్తుల మేరకే కేంద్రం గడువు పొడిగించింది. గడువు పొడిగింపుతో కరీంనగర్ కార్పొరేషన్ కు మరిన్ని నిధులు వచ్చే అవకాశముంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని' అన్నారు.


## వైద్యుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళుతా

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల,జూలై 07(నినాదం న్యూస్):** వైద్యుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళుతానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐ. ఎం. ఎ 8వ వార్షిక మెడికల్ కాన్ఫరెన్స్ కోరుట్ల లో నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జగిత్యాల ఐ ఎం ఎ అధ్యక్షునిగా, రాష్ట్ర స్థాయిలో ఐ ఎం ఎ లో చేసిన అనుభవం ఉందని అన్నారు. ఐ ఎం ఎ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అనేక కాన్ఫరెన్స్ లలో తాను పాల్గొన్నానట్లు వెల్లడించారు. నేడు రాష్ట్రంలో చాలా మంది వైద్యులు ఎమ్మెల్యే గా ఎన్నిక కావడం శుభ సూచకం అని, ఐ ఎం ఎ సభ్యుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయటంలో చొరవ చూపుతామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, సీనియర్ డాక్టర్లు, ఐ ఎమ్ ఏ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ సదయ్య



**జమ్మికుంట, జులై 7(నినాదం న్యూస్)**

టి పి సి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి సోదరుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల గుండె పడితే మరణించాడు. ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య జమ్మికుంట లోని పత్తి కృష్ణారెడ్డి స్వగృహానికి వెళ్లి పత్తి విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి, ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచపల్లి రమేష్, పొన్నగంటి రవీందర్, బుర్ర కుమార్ గౌడ్ ,తిరుపతి శ్రీనివాసు, దెయ్యాల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ నిధుల్లో మేయర్ కమిషన్‌పై బహిరంగ చర్చకు సిద్ధం

- కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ల సవాల్

**కరీంనగర్, జులై 7(నినాదం న్యూస్ )**

రూ.300 కోట్ల స్మార్ట్ సిటీ నిధుల్లో సునీల్ రావు రూ.10 కోట్లు కమిషన్ తీసుకున్నారా.. కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు మేము రూ.10 లక్షలు తీసుకున్నామా.. దీనిపై మున్సిపల్ కార్యాలయం ముందు బహిరంగ చర్చకు సిద్ధమా అని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావులు సవాల్ విసిరారు. ఆదివారం డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాష్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు నాడు ఎమ్మెస్సార్ వెంట టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గంగుల కమలాకర్ వెంట తిరిగి ఇప్పుడు బండి సంజయ్ తో అంటకాగుతున్న సునీల్ రావుకు రాజకీయ నీతి లేదని,ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉండి పోటీ చేసిన వెలిచాల రాజేందర్ రావు ని విమర్శించే స్థాయి రాజకీయ వ్యభిచారి అయినటువంటి సునీల్ రావుకు లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సరిల్ల ప్రసాద్, పిట్టల శ్రీనివాస్, ఆకుల నరసయ్య, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పేదోడి ఇంటిపై పెద్దోడి కన్ను..

- పొమ్మన లేక పొగ
- న్యాయం జరగకపోతే ఆత్మ హత్య దిక్కు
- మీడియాను ఆశ్రయించిన బాధితులు





**జమ్మికుంట, జులై 7 (నినాదం న్యూస్)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కృష్ణ కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద దంపతులు రాముల లింగయ్య రాధమ్మ తమ కుమారుడు రాకేష్‌తో కలిసి నివాసం ఉంటున్నారు. కటిక పేదరికం అనుభవిస్తున్న ఆ కుటుంబం 10 సంవత్సరాల క్రితం ఒక చిన్న ఇంటిని కొనుగోలు చేసి కాయకష్టం చేసుకుంటూ వారు జీవిస్తున్నారు. వీరి ఇంటిని అనుకోని కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి ఉంది. దీనిపై కన్ను పడ్డ ఒక వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా ఈ కుటుంబాన్ని నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ వారికి మనశ్శాంతి లేకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆ నిరుపేద దంపతులు అతని వేధింపులు భరించలేక తమకు న్యాయం చేయాలని ఆదివారం మీడియాను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళ్తే కృష్ణ కాలనీలో నివాసం ఉంటున్న చాకలి కులానికి చెందిన రాముల లింగయ్య రాధమ్మ దంపతులు 2016 వ సంవత్సరంలో చిన్న ఇంటిని కొనుగోలు చేసి అందులో నివాసం ఉంటున్నారు. నేటి నాగరిక ప్రపంచంలో క్షణం కరెంటు పోతే తట్టుకోలేని పరిస్థితుల్లో ప్రస్తుత ప్రజలు ఉన్నారు. కానీ గత పది సంవత్సరాలుగా ఆ ఇంటికి కరెంటు లేదు నల్ల నీరు లేదు రహదారి లేదు అయినప్పటికీ వారి జీవితం గడవాలని చిమ్మని చీకట్లో దీపాలు పెట్టుకొని వారి బతుకు బండిని నడిపిస్తున్నారు. వారి కష్టాలను చూస్తే ఎవరి మనసైన కరిగిపోవాల్సిందే అలాంటి ఆ కుటుంబానికి ఒక వ్యక్తి నుండి వేధింపులు మొదలయ్యాయని తన పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని ఆదుకొని ఈ స్థలం నాదే అంటూ వీరికి అడ్డుగా కంచె వేస్తూ వారిని నాన రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ కుటుంబం బోరున విలపిస్తుంది. అసలు విషయం ఏమిటంటే వీరి ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలం మొత్తం కూడా ప్రభుత్వ స్థలమని స్థానికులు తెలుపుతున్నారు.

అయినప్పటికీ ఈ స్థలం నాదే అంటూ వీరిపై దౌర్జన్యానికి దిగుతూ వారిని పొమ్మనలేక పొగ పెడుతున్నట్లు చేసి వారిని మానసికంగా సదరు వ్యక్తి హింసిస్తున్నాడని బాధితులు మీడియాతో వారి ఆవేదనను వెలిబుచ్చారు. పది సంవత్సరాల నుండి ప్రశాంతంగా ఉన్నామని గత రెండు సంవత్సరాలుగా ఈ వ్యక్తి ఈ స్థలంపై కన్ను వేసి మమ్మల్ని ఇబ్బంది గురి చేస్తున్నారని మాకు న్యాయం జరగకపోతే ముకుమ్మడిగా ఆత్మహత్యలు చేసుకుంటామని మాకు దిక్కు ఎవరూ లేరని అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

**పై విచారణ జరిపితే విస్తూ పోయే నిజాలు బయటికి వస్తాయి**

సర్వేనెంబర్ 629లో సుమారు 7 ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని ఈ భూమి ప్రస్తుతం కోర్టులో ఉందని అయినప్పటికీ ఈ భూమి తనది అంటూ ఒక వ్యక్తి దానిని సాగుచేస్తూ ఆ భూమిని దక్కించుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నట్లు స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేసి రెండు రోజుల్లో నిజానిజాలు బయట పెట్టడానికి మీడియా సిద్ధంగా ఉంది. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఎవరు అమ్మినారు ఎవరు కొన్నారు. దీని వెనుక ఎవరి హస్తం ఉంది అనే కోణంలో విచారణ జరుగుతున్నట్లు సమాచారం. ప్రభుత్వ అధికారులను సైతం తప్పుదోవ పట్టించి కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని దక్కించుకోవడానికి ప్రయత్నం చేస్తున్న వ్యక్తి ఎవరో త్వరలోనే పూర్తి వివరాలతో నినాదం కథనాన్ని అందించనున్నది.

## పేదలకు కలగానే మిగిలిన సొంతింటి కల

- డబుల్ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిన డబుల్ ఇండ్లు
- ఇండ్లను పూర్తి చేసి వెంటనే అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలి
- జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్





**జమ్మికుంట, జులై 7 (నినాదం న్యూస్)**

పేదలకు కలగానే సొంతింటి కల మిగిలిందని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇండ్లు లేని నిరుపేదలు నివసించడానికి డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి అందించాలని ఉద్దేశంతో హుజురాబాద్ నియోజకవర్గంలో భారీ ఎత్తున డబుల్ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని కానీ ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారునికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. గత పది సంవత్సరాల క్రితం తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక పేద ప్రజలకు అప్పటి సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తానని ఇచ్చిన మాట ప్రకారం జమ్మికుంట మండలంలోని ధర్మారం తో పాటు మండలంలోని పలు గ్రామాలలో కూడా వందనాలు నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. అప్పటి శాసనసభ్యులు ఈటెల రాజేందర్ డబుల్ ఇండ్ల నిర్మాణం కొరకు గట్టి ప్రయత్నం చేసి దాదాపుగా కొన్ని ఇండ్లను నిర్మాణం పూర్తి చేశారని మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని ఆయన అన్నారు. అప్పటి ప్రభుత్వం ఇండ్లను ఇవ్వడంలో విఫలమైందని ఇప్పటి ప్రభుత్వమైన పేదల బాధలను అర్థం చేసుకొని కిరాయిలు కట్టలేని స్థితిలో ఎన్నో కుటుంబాలు అవస్థలు పడుతున్నాయని వారిని దృష్టిలో పెట్టుకొని ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి వెంటనే వారికి ఇండ్లను కేటాయించి వారికి అందించాలని ఆయన కోరారు. ఇప్పటికే సగం పూర్తయిన ఇండ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని తాగుబోతులకు అడ్డాగా ఆ ఇండ్లు మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆ రోజు అయిన లబ్ధిదారులకు ఆలస్యం చేయకుండా ఇండ్లను అందించే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా దరఖాస్తుల స్వీకరించుకొని పక్కన పడేశారని ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందే విధంగా చేయాలని ఆయన కోరారు.

# సంక్షేమంలో ప్రభుత్వ నిర్లక్ష్యం లేదు

- పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్

**కరీంనగర్, జులై 7(నినాదం న్యూస్ ) :**




మేయర్ సునీల్ రావు ఏ పార్టీకి వెళ్లాలో అర్థం కాని ఒత్తిడిలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై, కాంగ్రెస్ నాయకుడు రాజేందర్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నావు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వాయిదాలు వేస్తోందని మేయర్ సునీల్ రావు కామెంట్ చేస్తున్నారని, ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రతిపాదన విషయంలో వాయిదా వేసి ఉండొచ్చు కానీ పథకాల విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయడం లేదని పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సునీల్ రావు ని ఉద్దేశించి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, మహాలక్ష్మీ పథకం అమలు చేస్తున్నది మా ప్రభుత్వమే కదా ఆర్థిక పరిస్థితి దిగజారి పోయిన నేపథ్యంలో అసలు, వడ్డీ కట్టకుంటూ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తూ పథకాల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. రుణ మాఫీ అమలును ఆగస్టు 15 న అమలు చేసి తీరుతామని చెప్పి ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించినప్పటికీ కాంగ్రెస్ పార్టీపై సునీల్ రావు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆర్థిక పరిస్థితులను దిగజార్చింది మేమేనని ఒప్పుకుని కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే మంచిదన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అవినీతితో నాణ్యత లేకుండా ప్రాజెక్టులు కట్టి మేమేదో చేశామని డంకా బజాయించుకునే సంస్కృతి నుండి బీఆర్ఎస్ పార్టీ మేయర్ బయటకు రావాలని అన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు పదవులు కట్టబెట్టే విషయంలో పార్టీ నాయకత్వం వాయిదా వేసిందా కుర్చీ కోసం దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంటే ఇప్పుడు ఆరోపణలు, చేయడానికి కారణం ఏంటీ ఆయన పార్టీలో ఉన్నప్పుడు సీనియర్లను, పార్టీకి అంకిత భావంతో పనిచేసిన వారిని పక్కనపెట్టి మరి పదవులు కట్టబెట్టినప్పుడు వాయిదా పద్ధతులు గుర్తుకు రాలేదా ఇప్పుడు పథకాల అమలు విషయంలో వాయిదాల ప్రభుత్వం అంటూ ఆరోపించడం వెనక కారణాలు ఏంటీ ఆనాడు నీకు రాజకీయ జన్మనిచ్చిన జగపతిరావు కుమారుడు రాజేందర్ రావు పై పెంచి పెద్ద చేసిన కాంగ్రెస్ పార్టీని కాదని వెళ్లి ఇప్పుడు అదే పార్టీని విమర్శిస్తున్న తీరు వెనక ఆయన పార్టీ మారాలన్న ఆలోచనకు బ్రేకులు పడడం వల్లే అసహనం వ్యక్తం చేస్తున్నట్టుగా అనిపిస్తోందన్నారు. నోటికి వచ్చినట్టుగా మాట్లాడుతున్న మేయర్ సునీల్ రావు కన్నతల్లిలాంటి పార్టీని విడిచివెళ్లి పదవి కాంక్షను ప్రదర్శించిన వారు కూడా విమర్శించడం వారి యొక్క దమన నీతికి నిదర్శనం అన్నారు.

## దుర్గభవానీ అమ్మవారికి పవనకృష్ణ శర్మపూజలు

**కరీంనగర్, జులై 7(నినాదం న్యూస్ )**

కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలోభాగంగా ఆదివారం అమ్మవారు దొండకాయల మాలల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో శ్రీవెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ బాధ్యులు మమతారెడ్డి, ట్రస్ట్ సభ్యుల కోలాట నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. ఈకార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.



## రాజేందర్ రావు ను విమర్శించే స్థాయి సునీల్ రావుకు లేదు

- సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండి రాజేశ్వర్

**కరీంనగర్, జులై 7(నినాదం న్యూస్ )**



కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రావును విమర్శించే స్థాయి మేయర్ సునీల్ రావుకు లేదని గండి రాజేశ్వర్ అన్నారు. ఆదివారం నాడు కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తస్మాత్ జాగ్రత్త నీది అంతా నీచ రాజకీయం, అవకాశవాద రాజకీయంతో పదవులు పొందే నీకు మాజీ ఎమ్మెల్యేజగపతి రావు కొడుకు రాజేందర్ రావును విమర్శించే స్థాయి,నీకెక్కడిదని ప్రశ్నించారు. నీ చరిత్ర ఎలాంటిదో అందరికీ తెలుసునని ఆయన హెద్దేవా చేశారు. వ్యక్తిగత విమర్శలు, మానుకోమని సూచించారు. వ్యక్తిగత చరిత్ర లేకున్నప్పటికీ నీకు రాజకీయ బిక్ష పెట్టింది జగపతిరావు కాదా అని ప్రశ్నించారు. నువ్వు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఆకారపు భాస్కర్ రెడ్డికి రావాల్సిన మార్కెట్ కమిటీ చేర్మెన్ పదవిని నువ్వు లాక్కొని అనుభవించలేదా అని అన్నారు.మంచి వ్యక్తి అయిన రాజేంద్ర రావును అనడం సరైంది కాదని అన్నారు టిఆర్ఎస్ పార్టీలో విశ్వా సనీయత లేక పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పనికిరాని తెలివి తక్కువ మాటలు మాట్లాడవద్దని జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లింగం పల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కరీంనగర్ - జగిత్యాల రోడ్డు, 40 శాతం పూర్తయిన భూసేకరణ

- శరవేగంగా కరీంనగర్ వరంగల్ విస్తరణ పనులు
- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని జాతీయ రహదారుల విస్తరణపై బండి సంజయ్ స్పెషల్ ఫోకస్
- పనుల పురోగతిపై అధికారులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్ష



**కరీంనగర్, జులై 7(నినాదం న్యూస్ )**

మోదీ 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో కరీంనగర్ – జగిత్యాల రోడ్డు, 40 శాతం భూసేకరణ పూర్తయ్యిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి విస్తరణ పనులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రధానంగా కరీంనగర్ జగిత్యాల, కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి విస్తరణ పనులపై ఫోకస్ పెట్టారు. ఆదివారం కరీంనగర్‌లోని తన కార్యాలయంలో ఎన్ హెచ్ ఏఐ అధికారులతో సమావేశమయ్యారు. కరీంనగర్ నుండి వరంగల్ జాతీయ రహదారి విస్తరణ పనులు ఎంత వరకు వచ్చాయి ఎదురవుతున్న ఇబ్బందులేమిటి ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారు అట్లాగే కరీంనగర్ నుండి జగిత్యాల వరకు జాతీయ రహదారుల విస్తరణ పనుల్లో ఎందుకు జాప్యం జరుగుతోంది భూసేకరణ ఎంత వరకు వచ్చింది టెండర్ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభిస్తారు? పనులెప్పుడు మొదలుపెడతారు? ఈ విషయంలో ఎదురువుతున్న ఇబ్బందులేమిటి అనే అంశాలపై అధికారులతో చర్చించారు. కరీంనగర్,జగిత్యాల జాతీయ రహదారి విస్తరణ పనులకు సంబంధించి 15 రోజుల్లోపు టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుందని బదులిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రూపొందించిన వంద రోజుల ప్రణాళికలో కరీంనగర్, జగిత్యాల రహదరి విస్తరణ పనుల అంశం ఉండటంతో సెప్టెంబర్ లోగా టెండర్ ప్రక్రియను పూర్తి చేసుకుని పనులను ప్రారంభించే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ రహదారికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ 40 శాతం మేరకు పూర్తయ్యిందని, త్వరలోనే భూసేకరణ ప్రక్రియను సైతం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రహదారి విస్తరణలో భాగంగా మూడు ప్రాంతాల్లో బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. సుమారు రూ.2,227 కోట్ల అంచనా వ్యయంతో 58 కి.మీల పొడవున చేపట్టే విస్తరణ పనుల్లో భాగంగా 6 మేజర్, 18 మైనర్ బ్రిడ్జిలతోపాటు195 కల్వర్టులను నిర్మించనున్నట్లు వివరించారు.

ఈ సందర్భంగా భూసేకరణలో ఎదురువుతున్న ఇబ్బందులను అధికారులు ప్రస్తావించగా సంబంధిత జిల్లా కలెక్టర్, ఇతర శాఖల అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని మంత్రి పేర్కొన్నారు. అంతకు ముందు కరీంనగర్ నుండి వరంగల్ వరకు జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిపై మంత్రి బండి సంజయ్ ఆరా తీయగా ఇప్పటి వరకు 37 శాతం పూర్తయ్యాయి. 2025 జులై నాటికి విస్తరణ పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయి. అని పేర్కొన్నారు. కరీంనగర్ నుండి వరంగల్ వరకు 68.015 కి.మీల మేరకు జాతీయ రహదారి విస్తరణ పనులు 37 శాతం మేరకు పూర్తయ్యాయన్నారు. వచ్చే ఏడాది జులై నాటికి విస్తరణ పనులను పూర్తి చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయన్నారు.

అందులో భాగంగా మానకొండూరు, తాడికల్, హుజూరాబాద్, ఎల్కతుర్తి, హసన్ పర్తి వద్ద బైపాస్ లను నిర్మించనున్నట్లు తెలిపారు. 29 మైనర్ జంక్షన్లను నిర్మించనున్నా మన్నారు. గట్టుదుద్దెనపల్లి, చెంజర్ల లో భూ సేకరణ విషయంలో కొంత ఇబ్బంది ఏర్పడిందని పేర్కొన్నారు. వెంటనే కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో ఫోన్ లో మాట్లాడారు. కరీంనగర్ ఆర్డీవో ను పిలిపించి భూ సేకరణ సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎన్ హెచ్ ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి, అధికారులు క్రిష్ణారెడ్డి, నిర్మాణ సంస్థ ప్రతినిధులు రమేశ్ త్రిపాఠి, కమలేశ్ తదితరులు పాల్గొన్నారు.


# అవని


## బీపీతో గుండె ఒక్కటే కాదు.. ఇవి కూడా ప్రమాదంలో పడ్డట్లే..



అధిక రక్తపోటు బారిన పడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ క్రమంగా పెరుగుతోంది. మారుతోన్న జీవన విధానం, తీసుకుంటున్న ఆహార మార్పులో కారణంగా బీపీ చాలా మందిలో సర్వ సాధారణంగా మారిపోయింది.ముఖ్యంగా ఒత్తిడితో కూడుకున్న జీవితం, రాత్రుళ్లు షిఫ్ట్స్‌లో పనిచేయడం కారణంగా యువత కూడా ఈ సమస్య బారిన పడుతున్నారు.ఒకప్పుడు 50 ఏళ్లు దాటిన వారిలో మాత్రమే కనిపించే ఈ సమస్య ఇప్పుడు 30 ఏళ్ల వారిని వేధిస్తుంది. ఓ అంచనా ప్రకారం ప్రస్తుతం భారత్‌లో ఏకంగా 3 కోట్ల మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం భారతదేశంలో ప్రతీ నలుగురిలో ఒకరు బీపీకి గురయ్యే అవకాశం ఉందని తేలింది. ఇక బీపీ ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు కారణమవుతుతుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. బీపీ పెరగ్గానే మనం గుండె సంబంధిత సమస్యలు మాత్రమే వస్తాయని భావిస్తుంటాం. అయితే అధిక రక్తపోటు శరీరంలో మరెన్నో అవయవాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ బీపీ ప్రభావం చూపే ఆ అవయవాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

శరీరంలో రక్తపోటు పెరగడం వల్ల మెదడు కణాలపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తపోటు మెదడు కణాలను దెబ్బతీస్తుందని అంటున్నారు. మెదడులో ఒక్కసారిగా రక్తం వేగం పెరగడం వల్ల కణాలు పగిలిపోయే ప్రమాదం ఉంటుంది. ఇది మరణానికి కూడా దారి తీయొచ్చని హెచ్చరిస్తున్నారు. అప్పటికే షుగర్ సమస్యతో బాధపడుతున్న వారికి బీపీ కూడా ఉంటే మరీ ప్రమాదమని నిపుణులు చెబుతున్నారు. డయాబెటిస్ రోగులకు అధిక రక్తపోటు ఉంటే కళ్ల నరాలు దెబ్బతినే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. సాధారణంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది. డయాబెటిస్ రోగుల కళ్లలోని సిరలు పగిలిపోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.





# ఇలా చేస్తే సీజనల్ వ్యాధులు అవుట్



## ఇంట్లో నుంచే సింపుల్ రెమిడీ..


వర్షాకాలం ప్రారంభమైంది. ఇదే అదనుగా సీజనల్ వ్యాధులు విజృంభిస్తాయి. వీటిని ధరిచేరనీయకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. దేశ వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.కొన్ని ప్రాంతాల్లో వరద నీరు వల్ల స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా స్లమ్ ఏరియాల్లో వారైతే అనేక అంటు వ్యాధులకు గురవుతున్నారు. ఆసుపత్రులు కూడా అనేక మంది రోగులతో కిటకిటలాడుతున్నాయి. ముఖ్యంగా డెంగ్యూ, వైరల్ ఫీవర్, టైఫాయిడ్, మలేరియా వంటివి అతి సులువుగా వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో చాలా మంది ప్రాణాలు కూడా కోల్పోయే పరిస్థితి తలెత్తుతోంది.అయితే ఇలాంటి వ్యాధులు ఆరోగ్యాన్ని ఇబ్బంది పెట్టకూడదంటే కొన్ని ఆహారపదార్థాలను నిత్యం అలవాటు చేసుకోవడం చాలా ఉత్తమం అని సూచిస్తున్నారు. ముఖ్యంగా తృణధాన్యాలు, గోధుమలు, జొన్నలు, రాగులు, పెసలు, ఇలాంటివి తీసుకోవడం ద్వారా శరీరానికి ప్రోటీన్స్, విటమిన్స్ అధిక మొత్తంలో లభిస్తాయి.తద్వారా వ్యాధినిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అలాగే మొలకెత్తిన వాటిని తీసుకోవడం వల్ల ఫైబర్ అధికంగా లభిస్తుంది. దీంతో పాటు వీలైనంత నూనె పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండాలి. అలాగే ఎక్కువ సార్లు కాచిన నూనెను ఉపయోగించడం వల్ల కూడా అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఉత్తమం.ఇలా చేయడం వల్ల ఆసుపత్రి పాలవ్వాల్సిన అవసరం ఉండదని, ఇంట్లో నుంచే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అంటున్నారు వైద్యనిపుణులు. ఇది కేవలం అవగాహన కల్పించడం కోసం మాత్రమే ఇస్తున్న సమాచారం. ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే వైద్యుని సంప్రదించి సలహాలు, సూచనలు తీసుకోవడం మంచిది.

## డయాబెటిక్ పేషెంట్లకు వరం ఈ నీరు...



మధుమేహం కేసులు భారీగా పెరుగుతున్నాయి.. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరినీ ఈ మహమ్మారి పట్టిపీడిస్తోంది.. అయితే.. డయాబెటిస్ ఉన్నవారు ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలి.ముఖ్యంగా తీపి ఆహారాలకు దూరంగా ఉండాలి. అలాగే జీవనశైలిలో కూడా చాలా మార్పులు చేసుకోవాలి. ఈ క్రమంలో మేము చెప్పే ఈ డ్రింక్‌ని ప్రతిరోజూ ఉదయం ఓ గ్లాసు ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుంది. అదేంటో కాదు.. బార్లీ వాటర్.. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయాన్నే ఖాళీ కడుపుతో బార్లీ గింజలు ఉడకబెట్టి.. ఆ నీటిని తాగితే బ్లడ్ షుగర్ పెరగదంటున్నారు.బార్లీలో 'బీటా గ్లూకాన్' అనే తేలికగా జీర్ణమయ్యే ఫైబర్ ఉంటుంది. ఈ ఫైబర్ రక్తంలో అదనపు చక్కెరను శోషించడాన్ని నిరోధిస్తుంది. తీపి తినాలనే కోరికను కూడా తగ్గిస్తుంది. బార్లీలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది డయాబెటిక్ రోగులలో మంటను తగ్గిస్తుంది. కీళ్లనొప్పులు వంటి వ్యాధులను కూడా దూరం చేస్తుంది.బార్లీ వాటర్‌లోని ఫైబర్, ఇతర పోషకాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. బార్లీ నీరు మలబద్ధకం, అపానవాయువు, ఇతర జీర్ణ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. డయాబెటిక్ రోగులలో గుండె జబ్బులు చాలా సాధారణం. బార్లీ వాటర్ తాగడం వల్ల గుండె జబ్బులు రావు. ఈ పానీయంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.బార్లీ నీరు క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా నివారిస్తుంది. బార్లీలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. క్యాన్సర్, గుండె సమస్యలు కూడా నరాల సమస్యలను దూరం చేస్తాయి. బార్లీ నీరు బరువును తగ్గిస్తుంది. ఈ పానీయంలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ముందుగా.. బార్లీ గింజలను బాగా కడి గి రాత్రంతా నీళ్లలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉద యం, కొద్దిగా నీరు పోసి స్టవ్ మీద 10 నిమిషాలు ఉడి కించాలి. ఈ బార్లీ నీళ్లలో నిమ్మరసం

## వీక్‌నెస్‌తో ఇబ్బంది పడుతున్నారా?




ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి సమయంలో ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం.. అయితే.. పోషకాల లోపం కూడా మనల్ని ఆనారోగ్యం బారిన పడేస్తుంది.అయితే.. మన శరీరంలో మెగ్నీషియం లోపం వల్ల నిద్రలేమి, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. సరైన సమయంలో పౌష్టికాహారం తీసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో మెగ్నీషియం పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం.. మన శరీరం ఫిట్‌గా ఉండాలంటే శరీరంలో మెగ్నీషియం ఎక్కువగా ఉండాలి. మెగ్నీషియం కార్బోహైడ్రేట్లు, కొవ్వు, ప్రోటీన్ నుండి శక్తిని పొందడంలో ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఇది మంచి శక్తిని, నిద్రను ఇస్తుంది. ఇంకా రక్తంలో చక్కెర, హార్మోన్లను నియంత్రిస్తుంది.తగినంత మెగ్నీషియం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. మానవ శరీరంలో మెగ్నీషియం లోపం ఉంటే, ఆకలి ఉండదు. వికారం, వాంతులు సంభవించవచ్చు. హృదయ స్పందన రేటులో హెచ్చుతగ్గులు. అస్పష్టమైన దృష్టి, కండరాల నొప్పితో పాటు, ఒత్తిడి పెరుగుతుంది. నిద్ర బాగాఉండదు.. హైబీపీ వస్తుంది.శరీరంలో మెగ్నీషియం పెరగాలంటే పచ్చి కూరగాయలు, అవకాడో, అరటిపండు, బెర్రీస్, అంజీర్ వంటి పండ్లను ఎ క్కు వ గా తినాలని పోషకాహార నిపుణులు అంటున్నారు. ఇవి కాకుండా బ్రోకలీ, క్యాబేజీ, పచ్చి బఠానీలు, మొలకలలో కూడా మెగ్నీషియం లభిస్తుంది. బ్రౌన్ రైస్, ఓట్స్‌లో కూడా మెగ్నీషియం పుష్కలంగా లభిస్తుంది.శరీరంలో మెగ్నీషియం తక్షణమే ఉత్పత్తి కావడానికి ఒక కప్పు కాఫీ తాగడం లేదా డార్క్ చాక్లెట్ తినడం ఉత్తమమైన మార్గం అని నిపుణులు అంటున్నారు. మెగ్నీషియం లోపిస్తే వెంటనే జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యానికి దారితీస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో సబ్జా గింజలు, ప్రొటీన్లు, కాల్షియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.

# మార్కెట్


## జూన్‌లో 42.4 లక్షల కొత్త డీమ్యాట్ ఖాతాలు

### స్టాక్ మార్కెట్‌లోకి కొత్తవారు!




భారత్‌లో స్టాక్ మార్కెట్ బుల్ రన్ జోరందుకోవడంతో కొత్త డీమ్యాట్ ఖాతాలు వెల్లువెత్తుతున్నాయి. సెంట్రల్ డిపాజిటరీ సర్వీస్ (సిడిఎస్ఎల్), నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ (ఎన్ఎస్‌డిఎల్) విడుదల చేసిన డేటా ప్రకారం జూన్ నెలలో 42.4 లక్షల కొత్త డీమ్యాట్ ఖాతాలు సృష్టించినట్లు డేటా ద్వారా తెలుస్తోంది.భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో నెల వ్యవధిలో 40 లక్షలకు పైగా డీమ్యాట్ ఖాతాలు తెరవడం ఇది నాలుగోసారి. ఈ మైలురాయిని డిసెంబర్ 2023, జనవరి, ఫిబ్రవరి 2024లో చేరుకుంది.మేలో 36 లక్షల కొత్త డీమ్యాట్ ఖాతాలు సృష్టించబడ్డాయి. జూన్ 2023 నెలలో 23.6 లక్షల కొత్త ఖాతాలు ఓపెన్ కాగా, గతేడాదితో పోలిస్తే జూన్‌లో 34.66% ఎక్కువ డీమ్యాట్ ఖాతాలు నమోదయ్యాయి. ఇప్పటివరకు సృష్టించిన డీమ్యాట్ ఖాతాల సంఖ్య 16.2 కోట్లు. గత ప్రభుత్వం కొనసాగించడంతోపాటు ఆర్థిక విధానాలు కొనసాగుతాయని హామీ ఇవ్వడంతో పెట్టుబడిదారులు ఆకర్షితులవుతున్నారు. కొత్త డీమ్యాట్ ఖాతాల సృష్టికి ఇది ఒక కారణమైతే, స్టాక్ మార్కెట్ జోరందుకోవడం మరో కారణం. గత రెండు మూడేళ్లుగా మార్కెట్ అనూహ్యంగా పెరుగుతోంది. దీంతో ఈక్విటీ మార్కెట్‌పై ఇన్వెస్టర్ల రద్దీ పెరిగింది.నిపుణుల అభిప్రాయం ప్రకారం, డీమ్యాట్ ఖాతాల సృష్టికి అవకాశం ఉంది. ఐపీఓలకు మంచి స్పందన వస్తోంది. చాలా షేర్లు 50 శాతం కంటే ఎక్కువ విలువ వేగంగా పెరుగుతోంది. అదేవిధంగా కొత్త ఇన్వెస్టర్లు కూడా ఈక్విటీ వైపు ఆసక్తిగా మొగ్గు చూపుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికల తర్వాత స్టాక్ మార్కెట్ 70,000 నుంచి 80,000కి పెరిగింది. మార్కెట్ రన్ చాలా గొప్పగా ఉంది. మార్కెట్ ఇలాగే కొనసాగితే డీమ్యాట్ ఖాతా సృష్టి వేగం కూడా కొనసాగే అవకాశం ఉంది

## పట్నం నుంచి పల్లె వరకు.. ఈ బిజినెస్‌కు భారీగా ఆదాయం



వ్యాపారం చేయాలని ప్రతీ ఒక్కరికీ ఉంటుంది. అయితే పెట్టుబడికి భయపడో, లాభాలు వస్తాయో రావో కారణంతో చాలా మంది ఆ ఆలోచనను విరమించుకుంటారు. గిరాకీ ఉంటుందో, ఉండదో అన్న కారణంతో కూడా అటువైపు చూడరు.అయితే కొన్ని రకాల బిజినెస్‌లకు అసలు నష్టం అనేదే ఉండదు. నిత్యం డిమాండ్ ఉంటుంది. అలాంటి ఓ బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసుకుందాం.చీరాల ఐరెన్ ప్రస్తుతం ట్రెండీ బిజినెస్‌లో ఒకటి. పల్లె, పట్నం అనే తేడా లేకుండా ప్రతీ చోటా శారీ ఐరెన్ చేయించుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీన్ని మీరు బిజినెస్ ఐడియాగా మార్చుకుంటే మీకు తిరుగే ఉండదు. సీజన్‌తో సంబంధం లేకుండా ఎప్పుడూ డిమాండ్ ఉండే బిజినెస్ ఇది. సాధారణంగా చొక్కాలు, ప్యాంట్స్‌ను చిన్న ఐరన్ మిషన్‌తో చేస్తారు. కానీ చీరలు ఐరెన్ చేయాలంటే పెద్ద మిషిన్స్ అవసరపడతాయి.శారీ ఐరన్ బిజినెస్‌ను ప్రారంభించాలంటే ఐరన్ మిషన్ ఉండాలి. ఇందులో ఫుల్ ఆటోమెటిక్, సెమీ ఆటోమెటిక్ మిషన్స్ ఉంటాయి. ఒక్క రోజులో సుమారుగా ఈ మిషన్ ద్వారా 150 నుంచి 200 వరకు ఐరన్ చేయొచ్చు. ఒక్కసారి ఐరెన్‌కు తక్కువలో తక్కు రూ. 100 చేసుకోవచ్చు. ఉదాహరణకు మీరు ఒక్క రోజులో 50 చీరలు ఐరెన్ చేసినా రోజుకు రూ. వెయ్యి సంపాదించుకోవచ్చు. ఈ లెక్కన నెలకు రూ. 30 వేల ఆదాయం పొందొచ్చు.ఇలాంటి బిజినెస్ ఐడియాలకు సంబంధించి యూట్యూబ్‌లో ఎన్నో వీడియోలు ఉన్నాయి. ఈ మిషిన్స్ ఆపరేటింగ్ కూడా చాలా సులభంగా ఉంటుంది. ఈ మిషన్స్ ధర రూ. 2 లక్షల నుంచి ప్రారంభమవుతాయి. ఇక ఈ బిజినెస్‌ను ఏర్పాటు చేసుకోవడానికి ఒక చిన్న గది ఉంటే సరిపోతుంది. అలాగే కరెంట్ ఛార్జీలు భరించాల్సి ఉంటుంది. ఇక మీ సంస్థకు సంబంధించి బ్రాండింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.

## ఆ బ్యాంకులపై ఆర్బీఐ కొరడా

దేశ ఆర్థిక వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూడడంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) చాలా కీలకంగా వ్యవహరిస్తుంది. దేశంలో డబ్బు ప్రవాహాన్ని నియంత్రించడం, ద్రవోల్బణం లేకుండా చూడడం, వివిధ బ్యాంకులకు సహాయ సహకారాలు అందజేయడం దీని ప్రధాన విధులు. తద్వారా దేశంలో ఆర్థిక స్థిరత్వం కలగడం, అభ్యున్నతి దిశగా పయనించడానికి అవకాశం కలుగుతుంది.

**నియంత్రణ..**
రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా దేశంలోని వివిధ బ్యాంకుల కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. వాటికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుంది. ఒకవేళ ఆ బ్యాంకులు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా ఇటీవల పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.1.31 కోట్ల జరిమానా విధించింది. అలాగే షింషా సహకార బ్యాంకు లైసెన్స్ ను రద్దు చేసింది. ఆయా బ్యాంకులు నిబంధనలను సక్రమంగా పాటించకపోవడంతో ఈ చర్యలు తీసుకుంది.

**తనిఖీలు..**
పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్బీ) రుణాలు, అడ్వాన్స్ లు, కేవైసీకి సంబంధించి కొన్ని నిర్దిష్ట ఆదేశాలను పాటించలేదు. ఆ బ్యాంక్ ను 2022 మార్చి 31న తనిఖీ చేసినప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఈ విషయాన్ని గమనించింది. వాటిపై సమాధానం చెప్పాలని బ్యాంకుకు నోటీసులు జారీ చేసింది. దానికి పీఎన్బీ నుంచి వచ్చిన ప్రత్యుత్తరాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత జరిమానా విధించింది.

## ప్రపంచంలోనే మొట్టమొదటి సీఎన్‌జీ బైక్




**మైలేజీ ఎంతో తెలుసా?**
బజాజ్ ఆటో ఫ్రీడమ్ 125 బైక్‌ను విడుదల చేసింది. సిఎన్‌జితో నడిచే ప్రపంచంలోనే తొలి బైక్ ఇదే. ఈ సీఎన్‌జీ బైక్ ధర 95,000 రూపాయల నుండి 1.10 లక్షల రూపాయల వరకు ఉంటుంది.ఈ బైక్ ఆవిష్కరణ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ వాహనాన్ని తయారు చేసేందుకు బజాజ్ చేసిన ప్రయత్నాన్ని ఆయన అభినందించారు.

**ఖరీదు కిలోమీటరుకు రూ.1 మాత్రమే:**
బజాజ్ సీఎన్‌జీ బైక్ ఫ్రీడమ్ 125 ఆచరణలో ఎంత డబ్బు ఆదా చేయగలదో నితిన్ గడ్కరీ ఒక ఉదాహరణ ఇచ్చారు. ప్రస్తుత ధరల ప్రకారం.. పెట్రోల్ ద్విచక్రవాహనం ధర కిలోమీటరుకు రూ.2.25గా ఉంది. అయితే, సీఎన్‌జీ బైక్ ధర కిలోమీటరుకు ఒక్క రూపాయి మాత్రమే. ద్విచక్ర వాహనాల ఎగుమతిలో మేం నంబర్‌వన్. పెట్రోల్ బైక్‌లతో పోలిస్తే సీఎన్‌జీ బైక్‌లకు ఎక్కువ మార్కెట్ లభిస్తుందని నాకు పూర్తి నమ్మకం ఉంది' అని నితిన్ గడ్కరీ అన్నారు.

**బైక్‌లో పెట్రోల్, సీఎన్‌జీ ట్యాంకులు**
బజాజ్ ఫ్రీడమ్ 125 బైక్‌లో డ్యూయల్ ట్యాంక్ ఉంది. సీటు కింద రెండు లీటర్ల పెట్రోల్ ట్యాంక్, రెండు కిలోల సీఎన్‌జీ ట్యాంక్ ఉన్నాయి. కిలో సీఎన్‌జీ ధర రూ.60. ఒక కిలో సిఎన్‌జితో ఈ బైక్ 106 కి.మీల దూరం నడపగలదని బజాజ్ కంపెనీ పేర్కొంది. పెట్రోల్ ట్యాంకుల స్థానంలో ఇథనాల్ ట్యాంకులను పెట్టాలని బజాజ్ ఆటోకు నితిన్ గడ్కరీ సూచించారు. పెట్రోల్ కంటే ఇథనాల్ పర్యావరణ అనుకూలమని వారు భావిస్తున్నారు. సిఎన్‌జి పెట్రోలియం ఉత్పత్తి అయినప్పటికీ, పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే పర్యావరణానికి తక్కువ హానికరం.

## మీ సొంతింటి కలను సాకారం చేసే స్కీమ్ ఇది



### అతి తక్కువ వడ్డీ.. సులభంగా ప్రాసెసింగ్..

సొంతిల్లు సమకూర్చుకోవడం అనేది ప్రతి ఒక్కరి కల. దాని సాకారం చేసుకోవడానికి సాధారణంగా బ్యాంకులపై ఆధారపడతారు. అవి మంజూరు చేసే రుణాలతో ఇళ్లు, ఫ్లాట్లను కొనుగోలు చేసుకుంటారు.రుణాలను తీర్చడానికి ఈఎమ్ఐ ల రూపంలో నెలవారీ సులభ వాయిదాలు చెల్లించే అవకాశం ఉంటుంది. వివిధ బ్యాంకులు తమ ఖాతాదారులకు హెూమ్ లోన్లను విరివిరిగా మంజూరు చేస్తున్నాయి. వాటి వడ్డీ రేట్లు ఆయా బ్యాంకులపై ఆధారపడి ఉంటుంది. అలాగే ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర నిబంధనలు మారుతూ ఉంటాయి. ముఖ్యంగా వడ్డీరేటు తక్కువగా ఉండడంతో పాటు నిబంధనలు సులువుగా ఉన్న బ్యాంకులను ఎంచుకోవడం వల్ల ప్రయోజనం కలుగుతుంది.

**ఎస్బీఐలో ఆకర్షణీయమైన వడ్డీరేట్లు..**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) హెూమ్ లోన్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను ప్రకటించింది. ఆ రుణాలపై రూ.8.50 శాతం వడ్డీని వసూలు చేస్తుంది. దాదాపు 30 ఏళ్ల పాటు రుణాన్ని చెల్లించే అవకాశం కల్పించింది. దీనితో పాటు ఆస్తి ఖర్చులో 90 శాతం వరకూ రుణంగా మంజూరు చేస్తుంది. రక్షణ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, జీతం లేని వ్యక్తులు, గ్రీన్ గృహాలను కొనుగోలు చేసేవారు, కొండలు, గిరిజన ప్రాంతాల నివాసించే వారికి ప్రత్యేక గృహ రుణాలను అందజేస్తుంది.

ప్రయోజనాలు..
స్టేట్ బ్యాంకులో హెూమ్ లోన్లు తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. రుణం తొందరగా మంజూరు చేయడంతో పాటు వడ్డీరేటు తక్కువగా ఉంటుంది. తద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా ఈ క్రింది ప్రయోజనాలు కలుగుతాయి.

**ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం..** వినియోగదారులు మిగులు నిధులను సమర్థవంతంగా ఉపయోగించుకునే సౌలభ్యాన్ని కల్పించింది.

**వడ్డీ రేట్లు..** గృహ రుణాలపై వడ్డీరేట్లు చాలా తక్కువగా ఉంటాయి. దీనివల్ల ఖాతాదారులకు ప్రయోజనం కలుగుతుంది.

**తక్కువ ప్రాసెసింగ్ ఫీజు..** రుణాలను మంజూరు చేసేందుకు ప్రాసెసింగ్ చాలా సులభంగా ఉంటుంది. అలాగే ఫీజు కూడా తక్కువగా వసూలు చేస్తారు. అదనపు ఖర్చులు లేవు.. ఎస్బీఐలో లావాదేవీలు చాలా పారదర్శకంగా జరుగుతాయి. ఎటువంటి అదనపు ఖర్చులు ఉండవు. ముఖ్యంగా హిడెన్ చార్జీలు వసూలు చేయరు.ముందస్తు చెల్లింపుపై పెనాల్టీ లేదు.. రుణగ్రహీతలు తమ రుణాన్ని ముందస్తుగా చెల్లించవచ్చు. దీని కోసం ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయరు. ముందస్తు చెల్లింపుల ద్వారా వడ్డీ భారం తగ్గించుకునే అవకాశం ఉంటుంది.

**24 వేల శాఖలు..** ఎస్బీఐకి దేశ వ్యాప్తంగా 24 వేల శాఖలు ఉన్నాయి. ఖాతాదారులకు 1,600 మంది కంటే ఎక్కువ సభ్యులు సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా హెూమ్ లోన్ల మంజూరులో సులభ నిబంధనలు అమలు చేస్తున్నారు.హెూమ్ లోన్ కాలిక్యులేటర్.. ఎస్బీఐ హెూమ్ లోన్ క్యాలిక్యులేటర్ ఖాతాదారులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. నెలవారీ ఈఎమ్ఐలు, లోన్ వ్యవధిలో చెల్లించాల్సిన వడ్డీ తదితర వివరాలు తెలుసుకోవచ్చు.

**గుర్తుంచుకోవాల్సిన అంశాలు..** స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా హెూమ్ లోన్లపై 8.50 నుంచి 9.85 శాతం వరకూ వడ్డీని వసూలు చేస్తుంది. ఆస్తి విలువలో దాదాపు 90 శాతం వరకూ రుణంగా మంజూరు చేస్తుంది. రుణ చెల్లింపు కాల పరిమితి 30 ఏళ్ల వరకూ ఉంటుంది. ఇక ప్రాసెసింగ్ ఛార్జీగా రుణం మొత్తంలో 0.35 శాతం (రూ. 2 వేల నుంచి రూ.పదివేలు) మాత్రమే చెల్లించాలి.

# హాస్టల్ భవనాన్ని రాజీ పడకుండా నాణ్యతతో నిర్మించాలి





- కమీషన్లకు కక్కుర్తి పడి నాసిరక నిర్మాణ పనులు చేపడితే చర్యలు తప్పవు..
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
- వసతి గృహ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**గోదావరిఖని జూలై 07 (నినాదం న్యూస్):** రామగుండం కార్పొరేషన్ 48 వ డివిజన్ లోని పాత మున్సిపల్ ఆఫీస్ పక్కన, సాంఘిక సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ వసతి భవనానికి ఎస్. టి. పి, సి ఎస్. ఆర్ నిధులు రెండు కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నామని అలాగే పేద విద్యార్థుల సాంఘిక సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనుల్లో ఎక్కడ రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ కి సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఎవరైనా కమీషన్లకు కక్కుర్తి పడి నాసిరక నిర్మాణ పనులు చేపడితే తప్పకుండా వారిపై తగు చర్యలు తీసుకుంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అవినీతికి చోటు లేదని ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారులతో పాటు బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్ విద్య లక్ష్మణ్ గౌడ్ ,కార్పొరేటర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ దూళిగడ సతీష్ , కాంగ్రెస్ పార్టీ గోదావరిఖని టౌన్ యూత్ కాంగ్రెస్ నాయకులు శివ,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మోబిన్ వివిధ విభాగాల అధ్యక్షులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న బూడిద ట్యాంకర్

### మెడికల్ షాపు నిర్వాహకుడు మృతి



**పెద్దపల్లి రూరల్ జులై 7 (నినాదంన్యూస్):** పెద్దపల్లి -మంథని రహదారిలోని ఫ్లైఓవర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పెద్దపల్లి పట్టణంలోని సాయి కృష్ణ మెడికల్ షాప్ నిర్వాహకుడు కాసనగొట్టు వేణు (49) ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై మంథని వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న బూడిద ట్యాంకర్ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన వేణును పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి బూడిద ట్యాంకర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పెద్దపల్లి ఎస్సై లక్ష్మణరావు తెలిపారు.

## సీనియర్ సిటిజన్ మృతికి సంతాపం



**కాగజ్ నగర్ జులై 7 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా దహెగాం మండలం కుంచవల్లి గ్రామస్తులు గడ్డం పోశగౌడు ( 85 ) ఆదివారం ఆకస్మికంగా మరణించడం దిగ్ భ్రాంతి కలిగించిందని వారి మరణం తీరని లోటని ,వారి ఆత్మకు శాంతి కలగాలనీకుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ హైద్రాబాద్ అధ్యక్షులు పి.నర్సింహారావు, జిల్లా నాయ ఎకులు మార్త సత్యనారాయణ ప్రగాఢ సంతాపం, సానుబూతి తెలియజేశారు,ఈ సందర్భంగా కుంచవల్లి సంఘ నాయకులు లక్ష్మణస్వామి, డా. సంపత్ కుమార్ , ,కాఘజు నగరు , కుమ్రంభీం జిల్లాల కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## 108 లోనే కాన్పు.. తల్లీబిడ్డలు క్షేమం



**మిర్యాలగూడ, జులై 08,(నినాదం న్యూస్) :** పురిటి నొప్పులతో బాధపడుతున్న... నిండు గర్భిణి బాధ చూడలేక సిబ్బంది పురుడు పోయడంతో 108 అంబులెన్స్ లోనే నిండు చూలాలు పండంటి బిడ్డకు జన్మనిచ్చిన సంఘటన దామరచర్ల మండలం కొండ్రాపోల్ వద్దచోటుచేసుకుంది.దామరచర్ల మండలంలోని నూనావత్ తండాకు చెందిన 22 సంవత్సరాల అడావత్ అంజలికి పురిటి నొప్పులు రావడంతో బంధువులు 108కు సమాచారం అందించారు. అంబులెన్స్‌లో మిర్యాలగూడ ఆస్ప త్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే పురుడునొప్పులతో అం జలి తీవ్ర ఇబ్బందులు పడటం గమనించిన ఇఎంటి స్వప్న, పైలట్ అక్షర కుమార్‌కు తెలపడంతో కొండ్రపోల్ గ్రామం వద్ద అంబులెన్స్‌ను నిలిపివేసి అంజలికి వైద్యసేవలు అందించడంతో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నారు. సకాలంలో స్పందించి పురుడు పోసిన 108సిబ్బందిని బంధువులు, గ్రామస్తులు అభినందించారు.గతంలో కూడా ఇఎంటి స్వప్న అనేకమంది పురుడునొప్పులతో అల్లాడుతున్న గర్భిణీలకు వైద్య సేవలు అందించి,తల్లిబిడ్డల ప్రాణాలు నిలపడం గమనార్హం.

## పోచమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎప్పుడూ ఉండాలి

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





- మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే దంపతులు

**గోదావరిఖని జూలై 07 (నినాదం న్యూస్ )** పోచమ్మ తల్లి ఆశీస్సులు రామగుండం నియోజకవర్గ ప్రజలపై ఎప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని పోచమ్మ తల్లికి మొక్కలు చెల్లించిన ఎమ్మెల్యే దంపతులు. మొక్కుల అనంతరం వారు మాట్లాడుతూ,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రామగుండం నియోజకవర్గ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇస్తామని, నూతన విద్యుత్ కేంద్రాలను నెలకొల్పు తామని ఎమ్మెల్యే అన్నారు. బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవకు ఘన సన్మానం



**చౌటుప్పల్ జులై 7(నినాదం న్యూస్):** సహస్ర ఫౌండేషన్ చైర్మన్ శివప్రసాద్ ఆధ్వర్యంలో పంతంగి గ్రామ ఎంపీటీసీ ప్రజా ప్రతినిధిగా పనిచేసి పదవీ విరమణ పొందిన బోయ ఇందిరా సంజీవని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంతంగి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ఐదు సంవత్సరాలు పాలుపంచుకొని తన వంతు తన వంతు కర్తవ్యం గా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసినటువంటి ఎంపీటీసీగా పదవి విరమణ పొందిన బోయ ఇందిరా సంజీవ గార్లని స్థానిక చౌటుప్పల్ మండల కేంద్రంలో వారిని ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది. మునుముందు పదవి లేకపోయినా గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకోవాలని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడాలని నిత్యం ప్రజలతోటి మమేకమై వాళ్ళ అభివృద్ధికి తోడ్పాటు అందియాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ శేఖర్ బొంగు రాజశేఖర్ పాండు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల వలలో చిక్కిన చైన్ స్నాచింగ్ బ్యాచ్



**చింతపల్లి, జూలై 7 ( నినాదం న్యూస్):** మండలంలోని కురుమేడు గ్రామ సమీపంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నిందితులను స్థానిక పోలీసులు ఆదివారం వలవేసి పట్టుకున్నారు. నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. నవీన్ కుమార్ తెలిపిన వివరాలుప్రకారం,మండలంలోని కురుమేడలో జూన్ 26వ తేదీన కంచర కాలనీ సమీపంలో ఉన్న తన వ్యవసాయ బావి నుంచి కురుమేడు గేటు వద్ద ఉన్న తన ఇంటికి గోరేటి బక్కమ్మ నడిచి వస్తుండగా, అదే సమయములో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి,'ఇది ఏ ఊరు పెద్దమ్మ"? అని అడుగుతూ ఆమె మెడలో ఉన్న సుమారు 4తులాల బంగారు పుస్తెల త్రాడును లాక్కొని బైకు పైన పారిపోయారు. అదే రోజున స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై భీమన మోని యాదయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఏ నేపథ్యంలో డిఎస్పి గిరిబాబు పర్యవేక్షణలో నాటి నుంచి నేటి వరకు సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది, నిరంతరం సి సి, ఫుటేజ్ లను పరిశీలిస్తూ వాహన తనిఖీలు చేస్తూ నిందితుల కోసం గాలింపు చేస్తున్నారు. వాహన తనిఖీలో భాగంగా ఆదివారం స్థానిక షిరిడి సాయిబాబా ఆలయ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా చైన్ స్నాచర్ల ను వలవేసి పట్టుకున్నారు. నిందితులు నల్గొండ జిల్లా, అడవిదేవుల పల్లి మండలం, బాలెంపల్లి గ్రామానికి చెందిన కుర్ర తుల్చా నాయక్ , సూర్యా పేట జిల్లా, కోదాడ మండలం, బాలాజీ నగర్ కు చెందిన ధరావత్ బాల కృష్ణ లను పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద 39 గ్రాముల (3.9 తులాల) బరువు ఉన్న బంగారు పుస్తెల త్రాడు, హెూండా షైన్ మోటార్ సైకిల్ నెం. టి ఎస్ 05 ఇ యు 0228, రెండు సెల్ ఫోన్లను స్వాధీ నం చేసుకోవడం జరిగింది.ఈ హెూండా షైన్ మోటార్ సైకిల్ నెం.టి ఎస్05 ఇ యు 0228ను నిడమానూరు గ్రామంలో రైస్ మిల్ ఎదురుగా రోడ్డు వెంట పార్కు చేసి ఉండగా జూన్ 18న దొంగతనం చేసినారు. మరొకనిందితుడు నల్గొండ జిల్లా ,అడవిదేవులపల్లి మండలం, బాలేంపల్లి గ్రామానికి చెందిన రామావత్ వంశీ నాయక్ పరారీలో ఉన్నట్లు తెలి పారు. నెల రోజులలో కేసును చేధించి, నిందితులను వల వేసి పట్టుకున్న నాంపల్లి సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ యాదయ్య, సిబ్బంది సైదులు, కిరణ్, శివకుమార్, రాంబాబు లను జిల్లా ఎస్పీ శరశ్చంద్ర పవర్ అభినందించారు.

## మున్సిపల్ చైర్మన్‌కి
# వాకర్స్ సన్మానం



**మంథని టౌన్ జూలై 07 (నినాదం న్యూస్) :** మంథని పట్టణంలో ఓపన్ జిమ్ , వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య ను శాలువాలతో సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నేటిరోజుల్లో ఆరోగ్య సంరక్షణ కోసం వ్యాయామాలు తప్పనిసరి అయినవని తెలిపారు. ఓపెన్ జిమ్ అభివృ ద్ధికి, పరిరక్షణకు ఎల్లవేళలా తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఇప్పటికే చిల్డ్రన్ పార్క్ లో టాయిలెట్స్ , వాకింగ్ ట్రాక్ కు సంబంధించి ప్రతి పాదనలు పంపామని వీటిని పూర్తిచేసి మార్నింగ్ వాకర్స్ కి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ప్రతిరోజు మున్సిపల్ సిబ్బందితో జిమ్ చుట్టుపక్కల పారిశుద్ధ్యానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇంకేమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని రాష్ట్ర ఐటీ ,పరిశ్రమల శాఖమంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, వికే రవి , ఓపెన్ జిమ్ అసోసియేషన్ అధ్యక్షుడుకూరకోటేష్ ,ప్రధాన కార్యదర్శి జనగామ రమణారావు ,ఉష, కొమరోజు శ్రీనివాస్, వొల్లాల శంకర్ లింగం, ఎక్కేటి మల్లారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 07 (నినాదం న్యూస్:** గణపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మండల ఇంచార్జ్ బోల్లి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్ల పంపిణీ చేశార. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు ఆరుమూల ఎల్లస్వామి, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తిక్క సంపత్,ఆలూరి మొగిలి,తిక్క రాధాకృష్ణ, చిలువేరు దయాకర్, ఆరుముళ్ళ ప్రభాకర్, కొంపెల్లి సాంబయ్య, యూత్ నాయకులు మేకల బబ్లు ,సామర్ల సంపత్ , ఇంజపెల్లి షోలేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న
## అయిదుగురిపై కేసు నమోదు...



**మంథని జూలై7 (నినాదం న్యూస్):** రామగిరి మండలం లద్నాపూర్ ఓసిపి -2 వద్ద గంజాయి అమ్ముతున్న అయిదుగురు వ్యక్తులను పట్టుకున్నట్టు మంథని సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహా ముత్తారం మండలం కు చెందిన కొండపాక రవికిరణ్, జాడి రాకేష్ , కాటారం మండలం కు చెందిన సుతారి శ్రీకాంత్ లు గంజాయి తీసుకోని వచ్చి మంథని మండలం ఎరుకల భాస్కర్, రామగిరి మండలం కొండ వేన అనిల్ తో కలసి కలిసి ఓసిపి -2 వద్ద గంజాయి అమ్ముతుండగా పట్టుకు న్నట్టు తెలిపారు. వీరి వద్ద మూడు కిలోల గంజాయి పట్టుకున్నామని దీని విలువ రూ. 75 వేలు ఉంటుందని తెలిపారు. పట్టుకున్న వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు. ఎవరైనా గ్రామాల లో గంజాయి అమ్మడం కానీ త్రాగడం కానీ చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట రామగిరి ఎస్సై సందీప్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మంథని జూలై 7 (నినాదం న్యూస్):** మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 1989- 90 బ్యాచ్ పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులంతా ఒకే చోట చేరి తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. దాదాపు 35 ఏళ్ల తర్వాత ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుని ఆత్మీయతను చాటుకున్నారు. చిన్ననాటి గురువులు కేదారీ అయిలయ్య రాజయ్య రవిందర్ లక్ష్మినారయణ లను శాలువా పూలమాలలతో సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ సంపత్ రావు రవిందర్ రావు రాజేశం దర్మలత సుజాత రమా శ్రీనివాస్ లతో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రద్దుయినా రైళ్లు నుంచి ప్రారంభం

**కాగజ్ నగర్ జులై 7 (నినాదం న్యూస్):** సిర్పూర్ (టి) నుంచి హైదరాబాద్ వరకు పలు రైళ్లు గత కొన్ని రోజులుగా రాద్దుయినాయి. తెలిసిన విషయమే తిరిగి ఆదివారం రోజు నుండి తిరిగి పునరురిస్తునట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు ఇంటరసిటీ భాగ్యనగర్, లోకల్ ప్యాసింజర్లు రామగిరి సింగరేణి తదితర రైలు పునః ప్రారంభం అయ్యాయి.

# ఎండబ్ల్యూసి ఇంటీరియర్ వెబ్స్ షోరూమ్‌ను ప్రారంభం



**నల్గొండ బ్యూరో,జూలై 7 (నినాదం న్యూస్ ):** ఇంటి యజమానులు ఎంతో కష్టపడి నిర్మించుకుంటున్న గృహాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు నల్గొండ పట్టణంలోని ఎండబ్ల్యూసి ఇంటీరియర్ వెబ్స్ కృషి చేస్తుందని హైదరాబాద్ పౌర సంబంధాల శాఖ సూపరిండెంట్ ఎండి ఖాజా మొయినుద్దీన్ అన్నారు. నల్గొండ పట్టణంలో ఎం డబ్ల్యూ సి ఇంటీరియర్ వెబ్స్ షో రూమ్ ను ప్రారంభించిన అనంతరం ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ వినియోగదారులు కోరిన విధంగా ఇంటీరియల్ వస్తువులను అన్ని రకాలు, వివిధ రంగులలో కోరిన విధంగా డిజైనింగ్, క్రియేటివ్ నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు ముందుంటామన్నారు. శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన సిబ్బందిచే ఇంటీరియల్ పనులు గృహాన్ని అందంగా తీర్చిదిద్దుతారని ఆయన పేర్కొన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు ఎండి ఖాజా ఫయాజుద్దీన్ ఎండి ఖాజా పసియుద్దీన్‌లు మాట్లాడుతూ సంస్థ ద్వారా పివిసి సీలింగ్ లు, డబ్ల్యూ పిసి పానెల్స్, పోలి గ్రినేట్, సోఫీ ప్యానల్స్, 3డి వాల్ పేపర్స్, ఆర్కిల్ షీట్స్, స్టోన్ విన్నర్స్, ఎస్ పి సి ఫ్లోరింగ్, తదితర సేవలను వినియోగదారులకు అందుబాటు ధరలకు అందిస్తామని పేర్కొన్నారు. నల్గొండ పట్టణ పరిసర ప్రాంతాల గృహాల యజమానులు తమ సేవలను వినియోగించుకొని తమ గృహాలను అందంగా తీర్చుదిద్దుకునేందుకు సదావకాశాన్ని కల్పిస్తున్నామని వారు తెలిపారు.

# గ్రామ పంచాయతీల బరువు తీర్చేదెవరు

- పారిశుద్ధ్య పనుల సిబ్బందికి జీతాలు రాక పూటగడవని పరిస్థితి
- పనులు చేయకపోతే కార్యదర్శులను నిలదీస్తున్న ప్రజలు
- కొన్ని పంచాయతీల ట్రాక్టర్ల పరిస్థితి దారుణం
- మూడు నెలల నుండి ట్రాక్టర్ ల ఈఎంఐ కట్టని పంచాయతీలు
- కొన్ని గ్రామపంచాయితీలో బయటికి తీయని ట్రాక్టర్లు



**పాలేరు జూలై 7(నినాదం న్యూస్):** పాలేరు డివిజన్ లో ఉన్న గ్రామ పంచాయతీలకు నిధుల కొరత వేధిస్తోంది. కొన్ని నెలల కాలంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన గ్రాంట్లు గ్రామ పంచాయితీలకు చేరకపోవడంతో నేడు పంచాయితీల పరిస్థితి సమస్యల వలయంగా మారింది. గత ప్రభుత్వం అభివృద్ధి పనుల పేరుతో సర్పంచులను ఒత్తిడిలకు గురిచేసి పూర్తి చేసిన పనులకు రూ. లక్షల్లో బిల్లులు చెల్లించకపోవడంతో తాజా మాజీ సర్పంచుల పరిస్థితి దుర్భరంగా మారింది. ప్రభుత్వం నుంచి రావలసిన బిల్లులు రాకపోవడంతో పారిశుధ్య పనులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని నెలలుగా పంచాయితీలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోతుండడంతో గ్రామాల్లో రోజు వారి పనులు చేయాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మంజూరైన అరకొర నిధులు కూడా రాక గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నది. గత ఐదు ఆరు నెలల నుండి పంచాయతీ నిధులు రాక, సిబ్బందికి జీతాలు ఇవ్వక వారికి పూట గడవని పరిస్థితి కూడా ఉ న్నది. లక్షల రూపాయలు ఖర్చు చేసి ఎన్నికైన తాజా మాజీ సర్పంచులు, గ్రామ పంచాయితీల్లో లక్షల రూపాయల పెండింగ్ బిల్లుల మంజూరులో తీవ్ర నిరాశ గా ఉన్నారు. ఈ పరిస్థితి గ్రామాల అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పంచాయతీల్లో పనులు చేయకపోతే గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శులను నిలదీస్తుంటేఏమి సమాధానం చెప్పాలో అర్థం కాక కార్యదర్శుల పరిస్థితి అయోమయంగా మారింది. దీనితో కార్యదర్శులు అనేక తంటాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీలకు ట్రాక్టర్ ఉన్న డీజిల్ పోయడానికి డబ్బులు లేక కార్యదర్శులు సొంతంగా డబ్బులు లక్షలలో పెట్టుబడి పెట్టారు మరోపక్క కార్యదర్శుల ట్రాన్స్ఫర్లు అంటుంటే కార్యదర్శులలో భయం పుట్టుకొస్తుంది, కొన్ని పంచాయతీలో ట్రాక్టర్లను బయట కూడా తీయడం లేదు చిన్న పంచాయతీలు మరీ దారుణంగా తయారైనాయి. గ్రామ పంచాయతీ పరిధిలో పన్నులు వసూలు కాక, పంచాయతీకి చెందిన ప్రత్యేక నిధులు లేక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతుంది. పంచాయతీలలో వంద శాతం బిల్లులు వసూలు చేసినా కూడా ఆ డబ్బులు కేవలం రెండు లేదా, మూడు నెలలు మాత్రమే సిబ్బంది జీతాలకు సరిపోతుంది. అక్కడక్కడ పంచాయతీలలో సిబ్బందికి జీతాలు సమయానికి అందక విధుల నుంచి తప్పుకుంటున్నారు. పంచాయితీల్లో ఆదాయం తక్కువ ఉండడంతో సిబ్బంది జీతాల చెల్లింపు కూడా కష్టమవుతోంది. ఆరు నెలల నుండి పంచాయతీలకు నిధులు రాక, సిబ్బందికి జీతాలు ఇవ్వక పంచాయతీల పరిస్థితి మహా దారుణంగా కనిపిస్తుంది.

**పంచాయతీ సిబ్బంది జీతాలకు ఇబ్బందులు....**

మండలంలో ప్రతి గ్రామ పంచాయతీలో నిధులు కొరత ఏర్పడడంతో సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే నెలల తరబడి సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు కొత్త సర్పంచులు వచ్చేవరకు గ్రామ పంచాయతీల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో వేచి చూడాల్సిందే

# 30 ఏళ్ల హక్కుల ఉద్యమం



**భీమదేవరపల్లి జూలై 07 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, సీట్లు పంపిణీ చేశారు. మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ ఆత్మగౌరవ హక్కుల పోరాటానికి, 59 ఉపకులాల ప్రజల హక్కులకై ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటితో 30 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం రోజే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు రావడం హర్షనీయమన్నారు. వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు పెంచడంలో మందకృష్ణ మాదిగ కృషి మరువలేనిది అన్నారు. మందకృష్ణ మాదిగ కృషితోటే ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందని అన్నారు. అనంతరం స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో రోగులకు పనులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ద్యాగల సారయ్య, ఎదులాపురం మొగిలి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణికుంట్ల బిక్షపతి, తాళ్లపల్లి మధుకర్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, నక్క సునీల్, పార్నందుల సురేష్, పార్నందుల మహేందర్, వర్కిల్ల కిషోర్ కుమార్, మాట్ల వెంకట్, సాతురి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.


### అణగారిన వర్గాలను ఐక్యం చేసినప్పుడే

# అంబేద్కర్ ఆశయం నెరవేరుతుంది



**అల్వాల్, జులై 7 (నినాదం న్యూస్):** అణగారిన వర్గాలను అంబేద్కర్ ఆశయం నెరవేరుతుందని పిఎం అనంతరాజ్ తెలిపారు ఆదివారం లోతుకుంట అంబేద్కర్ విగ్రహం 70 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడారు సమసమాజ నిర్మాణంలో అణగారిన వర్గాలందరినీ బోధించి సమీకరించి పోరాటం చేసి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని అందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా పనిచేయాలని బోధించారని ఆయన చెప్పారు. 70 వ వారం సందర్భంగా జ్ఞానమాల కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు శాలువాతో సన్మానించి గౌరవించారు . కార్యక్రమంలో కమిటీ సభ్యులు సిఎల్ యాదగిరి , కేడి రమేష్, పురం కన్నయ్య , ఢిల్లీ సురేష్, అస శ్రావణ్ కుమార్, ఆశిష్ రాజ్ , రంగస్వామి, మహేందర్ లు పాల్గొన్నారు .













# అందంగా ఉన్నానా.. అద్దంలో నేనేనా..

పెద్దపల్లి జిల్లా మంథనిలో ఆదివారం బైక్ పైకి ఎక్కిన ఓ వానరం అద్దంలో చూస్తూ నేనేనా? అనే హావభావాలను ప్రదర్శించింది. ఆ దృశ్యాలను నినాదం 'ప్రతినిధి' క్లిక్ మనిపించారు. అవే ఈ దృశ్యాలు.

-కొట్టె రవీందర్
పెద్దపల్లి ప్రతినిధి
నినాదం న్యూస్


### లంగా ఓణీలో

# 'బలగం' బ్యూటీ



గంగోత్రి' తో బాలనటిగా ఇండస్ట్రీకి పరిచయమైంది కొత్త గూడెంకు చెందిన కావ్య కళ్యాణ్ రామ్. ఆ లో 'వల్లంగి పిట్ట' అంటూ తెలుగు ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకుంది. ఆ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని బలగం తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. బలగంలో కావ్య నటనకు అం దరూ ఫిదా అయ్యారు. ఆ తర్వాత ఉస్తాద్, మసూద ల్లోనూ నటించిందీ అందాల తారలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది కావ్య. తన లేటెస్ట్ ఫొటోలు, వీడియోలను అందులో షేర చేస్తూ ఫాలోవర్లను మాయ చేస్తోంది. ఎక్కువగా మోడ్రన్ డ్రెస్ లో కనిపించే ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు ట్రెడిషనల్ లుక్‌లో దర్శనమిచ్చింది. లంగా ఓణి కట్టుకొని ఫొటోలకు పోజులిచ్చింది. అలా కావ్య కల్యాణ్ రామ్ షేర్ చేసిన ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. వీటిని చూసిన ఫ్యాన్స్, నెటిజన్లు క్రేజీ కామెంట్లు చేస్తున్నారు.

# నెట్టింట శ్రీలీల జోరు



యంగ్ బ్యూటీ శ్రీలీల ఇప్పుడు సూపర్ ఫామ్‌లో ఉన్నారు. వరుస అవకాశాలతో టాలీవుడ్‌లో దూసుకుపోతున్నారు. త్వరలో అదర్ లాంగ్వేజెస్‌లోనూ తన మార్క్ చూపించేందుకు రెడీ అవుతున్నారు. సిల్వర్ స్క్రీన్ మీద ఇంత బిజీగా ఉంటూనే సోషల్ మీడియాలోనూ స్పీడు పెంచారు ఈ బ్యూటీ. సౌత్ నార్త్ ఇండస్ట్రీల్లో రష్మిక మందన్న, అలియా భట్ మధ్య చాలా సిమిలారిటీస్ కనిపిస్తాయి. యంగ్ బ్యూటీ శ్రీలీల ఇప్పుడు సూపర్ ఫామ్‌లో ఉన్నారు. వరుస అవకాశాలతో టాలీవుడ్‌లో దూసుకుపోతున్నారు. త్వరలో అదర్ లాంగ్వేజెస్‌లోనూ తన మార్క్ చూపించేందుకు రెడీ అవుతున్నారు. సిల్వర్ స్క్రీన్ మీద ఇంత బిజీగా ఉంటూనే సోషల్ మీడియాలోనూ స్పీడు పెంచారు ఈ బ్యూటీ. సౌత్ నార్త్ ఇండస్ట్రీల్లో రష్మిక మందన్న, అలియా భట్ మధ్య చాలా సిమిలారిటీస్ కనిపిస్తాయి. సెలక్షన్‌లో పర్టిక్యులర్‌గా ఉండే ఈ బ్యూటీస్ సోషల్ మీడియాలోనూ అంతే యాక్టివ్‌గా ఉంటారు. అప్‌డేట్స్ లేకపోయినా ఫొటోషూట్స్‌ను షేర్ చేస్తూ ఫ్యాన్స్‌ను ఎంగేజ్ చేస్తుంటారు. ఇప్పుడు ఇదే స్టైల్ ఫాలో అవుతున్నారు శ్రీలీల. ప్రజెంట్ తెలుగులో మూడు లు చేస్తున్నారు శ్రీలీల. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ ప్రాజెక్ట్ విషయంలోనూ శ్రీలీల పేరు వినిపిస్తోంది. అయితే ఈ లేవీ ఇప్పట్లో ఆడియన్స్ ముందుకు వచ్చే ఛాన్స్ లేదు. అందుకే లు లేకపోయినా... సోషల్ మీడియాలో హవా చూపిస్తున్నారు ఈ క్రేజీ బ్యూటీ. ఆన్‌లైన్‌లో వరుస ఫొటోషూట్స్‌తో హల్ చల్ చేస్తున్నారు శ్రీలీల. ట్రెడిషనల్, మోడ్రన్, గ్లామరస్ ఇలా అన్ని వేరియేషన్స్ చూపిస్తూ ఫొటోషూట్స్ చేస్తున్నారు. ప్రజెంట్ ఈ ఫొటోలు వైరల్ చేస్తూ పండగ చేసుకుంటున్నారు శ్రీలీల ఫ్యాన్స్.

# అందం ఈ వయ్యారికి దాసోహం




పూజిత పొన్నాడ ప్రధానంగా తెలుగు లో పనిచేసే భారతీయ నటి. ఆమె ప్రధానంగా రంగస్థలం (2018) మరియు కల్కి (2019) చిత్రాలలో తన పాత్రలకు ప్రసిద్ధి చెందింది. తాజాగా సోషల్ మీడియా వేదికగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. పూజిత పొన్నాడ ప్రధానంగా తెలుగు లో పనిచేసే భారతీయ నటి. ఆమె ప్రధానంగా రంగస్థలం (2018) మరియు కల్కి (2019) చిత్రాలలో తన పాత్రలకు ప్రసిద్ధి చెందింది. తాజాగా సోషల్ మీడియా వేదికగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. 05 అక్టోబర్ 1989న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డెస్టినీ సిటీ విశాఖపట్నంలో జన్మించింది వయ్యారి భామ పూజిత పొన్నాడ. తమిళనాడులోని చెన్నైలోనిఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పట్టా పొందింది. పూజిత పొన్నాడ షార్ట్ ఫిల్మ్‌లతో నటన ప్రారంభించే ముందు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసింది. 2016లో నాగార్జున, కార్తీ మల్టీస్టారర్ చిత్రం ఊపిరిలో గేలరీ మేనేజర్ గా సినీరంగ ప్రవేశం చేసింది ఈ బ్యూటీ. 2018లో రామ్ చరణ్, సమంత జంటగా నటించిన రంగస్థలం చిత్రంలో పద్మ అనే పాత్రలో ఆకట్టుకుంది అందాల తార పూజిత. తర్వాత రాజు గాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, 7, కల్కి, రన్, మిస్ ఇండియా, మనీషే,కథ కంచికి మనం ఇంటికి వంటి చిత్రాల్లో నటించింది. 2022లో తెలుగు క్రైమ్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్ చిత్రంలో కీలక పాత్రలో మెప్పించింది ఈ వయ్యారి భామ. 2023లో రావణాసుర, జోరుగా హుషారుగా చిత్రాల్లో కనిపించింది. ప్రస్తుతం హరి హర వీర మల్లు లో నటిస్తుంది.

నినాదం సినిమా

# స్పై యూనివర్స్‌లో కొత్త ట్విస్ట్!

**-బీ టౌన్ బడా హీరోస్‌తో పాటు అలియా..**



వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో కొత్త ట్విస్ట్ ఇవ్వబోతున్నారు మేకర్స్. ప్రస్తుతానికి ఈ యూనివర్స్‌లో సల్మాన్, షారూఖ్, హృతిక్ మాత్రమే మెయిన్ లీడ్స్‌గా కనిపించారు. తాజాగా ఈ యూనివర్స్‌లోకి ఇద్దరు లేడీ స్పైలను వెల్ కం చేస్తూ ఓ టీజర్ వదిలారు మేకర్స్. బ్లాక్ బస్టర్ పఠాన్ తరువాత స్పై యూనివర్స్‌కు తెర లేపారు యష్‌రాజ్ ఫిలింస్ మేకర్స్. గతంలో ఏక్తా టైగర్, టైగర్ జిందాహై, వార్ లు స్పై కాన్సెప్ట్‌తోనే వచ్చినా.. అన్ని ఒకే యూనివర్స్‌గా ప్రాజెక్ట్ అవ్వలేదు. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో కొత్త ట్విస్ట్ ఇవ్వబోతున్నారు మేకర్స్. ప్రస్తుతానికి ఈ యూనివర్స్‌లో సల్మాన్, షారూఖ్, హృతిక్ మాత్రమే మెయిన్ లీడ్స్‌గా కనిపించారు. తాజాగా ఈ యూనివర్స్‌లోకి ఇద్దరు లేడీ స్పైలను వెల్ కం చేస్తూ ఓ టీజర్ వదిలారు మేకర్స్. బ్లాక్ బస్టర్ పఠాన్ తరువాత స్పై యూనివర్స్‌కు తెర లేపారు యష్‌రాజ్ ఫిలింస్ మేకర్స్. గతంలో ఏక్తా టైగర్, టైగర్ జిందాహై, వార్ లు స్పై కాన్సెప్ట్‌తోనే వచ్చినా.. అన్ని ఒకే యూనివర్స్‌గా ప్రాజెక్ట్ అవ్వలేదు. కానీ పఠాన్ రిలీజ్ తరువాత సీన్ మారిపోయింది. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ పేరుతో హాలీవుడ్ స్టైల్ ఆఫ్ ఫ్రాంచైజీలను ఇండియన్ కు పరిచయం చేశారు. అయితే ఇప్పటి వరకు టైగర్ క్యారెక్టర్‌లో సల్మాన్ ఖాన్, పఠాన్‌గా షారూఖ్ ఖాన్, కబీర్ క్యారెక్టర్‌లో హృతిక్ లీడ్ రోల్స్ ప్లే చేశారు. ఈ ల్లో దీపికా, కత్రినా కూడా స్పైలుగానే కనిపించినా.. లీడ్ క్యారెక్టర్ అన్న ట్యాగ్ అయితే రాలేదు. తొలిసారి స్పై యూనివర్స్‌లో ఆల్ఫా పేరుతో లేడీ ఓరియంటెడ్ ను ప్లాన్ చేస్తోంది యష్ రాజ్ ఫిలింస్. ఈ లో లేడీ స్పైలుగా అలియా భట్, శార్వరీ వాఘ్ లీడ్ రోల్స్‌లో కనిపించబోతున్నారు. 2018లో రిలీజ్ అయిన రాజీ లో గూఢచారిగా కనిపించిన అలియా, మళ్లీ ఏడేళ్ల తరువాత అలాంటి పాత్రకు రెడీ అవుతున్నారు. హాలీవుడ్ మూవీ హార్ట్ ఆఫ్ స్టోన్ కోసం భారీ యాక్షన్ సీన్స్ చేశారు అలియా భట్. ఆ తరువాతే అలియా భట్ లీడ్ రోల్‌లో స్పై మూవీ చేస్తే బాగుంటుందన్న ఆలోచన చేసింది వైఆర్ఎఫ్ టీమ్. అనుకున్నట్టుగా ఆల్ఫా మూవీతో ఓ లేడీ స్పైని ఇండియన్ స్క్రీన్ మీదకు తీసుకురాబోతోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741